అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 26-7-2023

www.navatelangana.com

సంపుటి : 9 | సంచిక : 206 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50



మణిపూర్ హింస వెనుక కేంద్ర ప్రభుత్వ పెద్దలున్నారు. వారి ఆశీర్వాదంతోనే సీఎం బీరెన్‌సింగ్ అల్లర్లను ప్రోత్సహిస్తున్నారు.
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



మణిపూర్‌లో సంపదను అదానీకి కట్టబెట్టే కుట్ర జరుగుతున్నది. వేల ఎకరాల భూమిని, భూగర్భ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే కుట్ర.
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

రాజకీయ లబ్ది కోసమే మణిపూర్ మంటలు

మత ఘర్షణలతో ఓట్లు పొందేందుకే యూసీసీ బిల్లు

- బీజేపీ కుట్రలను ఐక్యంగా తిప్పికొట్టాలి
- మోడీ సర్కార్‌ను గద్దెదించేందుకు అన్ని శక్తులూ ఏకంకావాలి
- సీఎం బీరెన్‌సింగ్ రాజీనామా చేయాల్సిందే...
- అల్లర్లను అరికట్టాలి- ప్రజల ప్రాణాలను కాపాడాలి
- శాంతిని నెలకొల్పేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి
- వామపక్షాల భారీ ప్రదర్శన, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



హైదరాబాద్‌లో...

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజకీయ స్వార్థం, లబ్ది పొందడం కోసమే మణిపూర్‌లో మంటలు చెలరేగుతున్నాయని సీపీఐ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం విమర్శించారు. పైకి రెండు తెగల మధ్య ఘర్షణగా కనిపిస్తున్నా దానివెనుక బీజేపీ కుట్ర దాగి ఉందన్నారు. దాన్ని ప్రజలంతా ఐక్యంగా తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. మణిపూర్ సీఎం బీరెన్‌సింగ్ రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అక్కడ అల్లర్లను అరికట్టాలనీ, ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. శాంతిని నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చెప్పారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు లౌకిక, ప్రజాస్వామ్య వామపక్ష శక్తులన్నీ ఏకం కావాలని ...11లో

కేంద్రంపై అవిశ్వాసం..!

ప్రధాని మోడీని సభకు రప్పించటమే లక్ష్యం

- నాలుగోరోజూ కొనసాగిన ప్రతిపక్షాల ఆందోళనలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మోడీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టే దిశగా ప్రతిపక్ష పార్టీలు యోచిస్తున్నాయి. ప్రధాని మోడీని పార్లమెంట్‌కు రప్పించి, మణిపూర్ గురించి మాట్లాడించేందుకే ఈ ప్రయత్నమని పేర్కొంటున్నాయి. ఈ అంశంపై గత రెండు రోజులుగా ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య చర్చ జరుగుతోంది. మంగళవారం రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే కార్యాలయంలో ప్రతిపక్ష పార్టీల ఫ్లోర్ లీడర్ల సమావేశమై అవిశ్వాస తీర్మాన నోటీసు సమర్పించడంపై తుది నిర్ణయానికి ప్రయత్నిస్తున్నారు. లోక్‌సభలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకు సంఖ్యా బలం ఉందని తమకు తెలుసునని, అయితే ప్రధాని మోడీ మణిపూర్ ఘాతుకాలకు సమాధానం చెప్పాలని పట్టుబడుతున్న ప్రతిపక్షాలు... ఆ మేరకు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకే ఈ అవిశ్వాసానికి పూనుకుంటున్నాయని ఆయా వర్గాలు తెలిపాయి. మరింత చర్చలు, సంప్రదింపుల తరువాతే తుది నిర్ణయం తీసుకుంటామని ఒక సీనియర్ నేత అన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న



మారణహోమంపై ప్రతిపక్షాల తీవ్ర నిరసనకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాక్షిగా నిలుస్తున్నాయి. సమావేశాల నాలుగో రోజైన మంగళవారం కూడా ఉభయసభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మణిపూర్ హింసపై ప్రధాని మోడీ నోరువిప్పాలనే డిమాండ్ నుంచి ప్రతిపక్షాలు తగ్గేదేలేదంటున్నాయి. ప్రభుత్వం చర్చకు సిద్ధమని చెబుతూనే..మణిపూర్ అంశాన్ని పక్కదారిపట్టించటానికి ప్రయత్నిస్తోందని ఆరోపిస్తున్నాయి. అయితే ఒకే రోజు ఇటు బీజేపీ పార్లమెంటరీ సమావేశం..అటు ప్రతిపక్షాల కూటమి(ఇండియా) భేటీఅయి తమ వ్యూహాలకు పదును పెడుతుండటం గమనార్హం.

వీగిపోతుందని తెలిసినా...?

మణిపూర్ అగ్నిగుండంలా మండుతున్నా.. ప్రధాని మోడీ నోరు విప్పకపోవటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మణిపూర్ సర్కార్ బీజేపీదే కావటం,పైగా అక్కడి సీఎం పై ఎలాంటి చర్య తీసుకోకపోవటం,అల్లర్ల నివారణకు కేంద్రం చేసిందేమీ లేకపోవటంతో.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై నాలుగురోజులు గడిచినా సభలో మాట్లాడటానికి ప్రధాని ఇష్టపడటంలేదు. కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్‌షాలను తెరపైకి తెచ్చి మణిపూర్‌పై మాట్లాడించేలా చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. ప్రతిపక్షాలు కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి సిద్ధం కాగానే..కేంద్ర హౌంమంత్రి రంగంలోకి దిగి ప్రతిపక్షాలకు లేఖ రాశారు. రండి..మణిపూర్‌పై చర్చిద్దామంటూ కబురుపంపారు. అయినా ప్రతిపక్ష (ఇండియా) కూటమి వెనక్కి తగ్గటంలేదు. పార్లమెంట్‌లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మెజారిటీ ఉన్నా, తమ తీర్మానం వీగిపోతుందని తెలిసినా అవిశ్వాసానికి సిద్ధమవుతోంది. ఎందుకంటే స్పీకర్ అవిశ్వాసానికి అనుమతిస్తే..దీనిపై అనివార్యంగా విస్తృతమైన చర్చకు, ఓటింగ్‌కు అవకాశం లభిస్తుంది. ఇదే ప్రతిపక్ష కూటమి వ్యూహంగా కనిపిస్తున్నది. ఏం జరుగుతుందో వేచి చూడాలి.


(ఫైల్)

ఇండియా కూటమిపై మోడీ విసుర్లు


- ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్ వంటి వాటి పేర్లలో కూడా ఇండియా ఉందంటూ వ్యాఖ్య

న్యూఢిల్లీ: పార్లమెంటు లైబ్రరీ భవనంలో ప్రారంభమైన బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మోడీ ప్రతిపక్షాల కూటమిపై చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా హల్‌చల్ చేస్తున్నాయి. ముందుగా సమావేశానికి ...5లో

దేశ రక్షణే మా లక్ష్యం

- ప్రధాని విమర్శలను తిప్పి కొట్టిన రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : ప్రతిపక్షాలపై ప్రధాని విమర్శలను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తిప్పికొట్టారు. మణిపూర్ గాయాన్ని నయం చేయడానికే తమ ప్రతిపక్ష కూటమి ఉందని అన్నారు. మణిపూర్‌లో భారతదేశ సిద్ధాంతమైన భిన్నత్వంలో ఏకత్వాన్ని పునర్నిర్మిస్తామని స్పష్టం చేశారు. "ప్రధాని గారూ.. మీరు ఎలా కావాలంటే అలా పిలుచుకోండి. మేము ఇండియా. మణిపూర్ ...5లో


(ఫైల్)

దేశం అప్పు రూ.220.5 లక్షల కోట్లు

కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి

- అందులో కేంద్ర ప్రభుత్వం అప్పు రూ.155.6 లక్షల కోట్లు
- అన్ని రాష్ట్ర ప్రభుత్వాల అప్పు రూ.76.1 లక్షల కోట్లు



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

దేశం అప్పు రూ.220.5 లక్షల కోట్ల (జీడీపీలో 80.9 శాతం)ని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. మంగళవారం రాజ్యసభలో సీపీఐ(ఎం) ఎంపీ వి.శివదాసన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అందులో కేంద్ర ప్రభుత్వ అప్పు రూ.155.6 లక్షల కోట్లు (జీడీపీలో 71 శాతం), అన్ని రాష్ట్ర ప్రభుత్వాల అప్పు రూ.76.1 లక్షల కోట్లు (జీడీపీలో 35 శాతం) అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసే అప్పుల్లో రూ.51 లక్షల కోట్లు (624.65 బిలియన్ యుఎస్ డాలర్లు) విదేశీ అప్పు ఉందని మరో ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. దీనికి 19.66 బిలియన్ యూఎస్ డాలర్ల వడ్డీ చెల్లిస్తున్నామని పేర్కొన్నారు.

రైతు రుణమాఫీ పథకం అమలు చేయటం లేదు

కేంద్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకం అమలు చేయటం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. గత మూడేండ్లు, ప్రస్తుత సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి రైతుల రుణమాఫీ పథకం అమలు చేయలేదని, ఈ కాలంలో దీనికి సంబంధించి ఎటువంటి నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు.

36 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ

36 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణకు నిర్ణయం తీసుకున్నామని, అందులో పది సంస్థల ప్రయివేటీకరణ ప్రక్రియ పూర్తి అయిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. రాజ్యసభలో ...5లో

నేడు, రేపు విద్యాసంస్థలకు సెలవు

- ముఖ్యమంత్రి కేసీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ, అతిభారీ వర్షాల నేపథ్యంలో ...11లో

ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్ష...

- ఆత్మహత్యలకు పాల్పడుతున్న దళిత విద్యార్థులు
- హార్వర్డ్, జాన్స్ హాప్‌కిన్స్ వర్సిటీలు దీనికి భిన్నం



వివరాలు 5లో..

ముందుగానే హామీ తీసుకోండి

- వెనక్కి ఇవ్వబోమని స్పష్టంగా చెప్పమనండి



- 'అవార్డ్ వాపసీ'పై పార్లమెంటరీ కమిటీ సూచన

వివరాలు 5లో..



గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వే ఉద్రిక్తం

రెండు గ్రామాల నిర్వాసితుల దిగ్బంధం

- ఇండ్ల నుంచి రాకుండా పోలీసుల మోహరింపు
- రైతుసంఘం నేతలు ఎక్కడికక్కడ అరెస్టు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ చింతకాని

గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో మంగళవారం నిర్వహించిన భూ సేకరణ సర్వే ఉద్రిక్తతకు దారితీసింది. ఈనెల 28వ తేదీలోగా సర్వే పూర్తి చేయకపోతే నోటిఫికేషన్ రద్దవుతుందనే పేరుతో అధికారులపై ప్రభుత్వం వైపు నుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో ...11లో

వనమా ఎన్నిక చెల్లదు

హైకోర్టు సంచలన తీర్పు

నవతెలంగాణ-హైదరాబాద్

కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదని సంచలన తీర్పు ఇచ్చింది. కొత్తగూడెం ఎమ్మెల్యేగా జలగం వెంకట్రావును ప్రకటించింది. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారంటూ ప్రత్యర్థి జలగం వెంకట్రావు దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు వెలువరించింది. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చిన వనమా వెంకటేశ్వరరావుకు. ఐదు లక్షల రూపాయల జరిమానా విధించింది. పిటిషనర్ జలగం వెంకట్రావుకు కోర్టు ఖర్చులు చెల్లించాలని ఆదేశించింది. 2018 ఎన్నికల్లో వనమా కాంగ్రెస్ పార్టీ తరఫున కొత్తగూడెంలో గెలుపొందారు. తర్వాత ఆయన టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీలో చేశారు. అప్పుడు టీఆర్ఎస్ తరఫున జలగం వెంటకట్రావు పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం ఇద్దరూ బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారు. వనమా ఎన్నికను జలగం సవాల్ చేస్తూ 2019లో హైకోర్టులో ఎలక్షన్ పిటిషన్ దాఖలు ...5లో



మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై ఎలక్షన్ పిటిషన్ విచారణ

వివరాలు 5లో..

ఫీవర్ ఫియర్..!

ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులకు రోగులు క్యూ

- ఓపీలో సగం జ్వర పీడితులే..
- జిల్లా, ఏరియా, యూపీహెచ్‌సీలదీ అదే పరిస్థితి



నవతెలంగాణ-సిటీబ్యూరో/ధూల్‌పేట్

వాతావరణం మారడం, వరుసగా వర్షాలు కురవడం, పారిశుధ్య నిర్వహణ పడకేయడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఫలితంగా గల్లీ, కాలనీ, మున్సిపాల్టీ, కార్పొరేషన్ అనే తేడా లేకుండా జ్వరాలతో బాధపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. హైదరాబాద్ నగరంలోని ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులకు రోగులు క్యూ కడుతున్నారు. నగరంలోని ప్రధాన ఆస్పత్రులైన గాంధీ, ఉస్మానియాతోపాటు కింగ్‌కోఠి జిల్లా ఆస్పత్రి, ఏరియా హాస్పిటల్స్, యూపీహెచ్‌సీలకు వచ్చే రోగుల సంఖ్య పెరిగింది. ఈ ఆస్పత్రుల్లోని ఓపీలో సగం మంది సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న వారే ఉన్నారు.

దగ్గు, జ్వరం, జలుబు..

సీజనల్ వ్యాధులతో హైదరాబాద్ జనం అల్లాడుతున్నారు. ఎడతెరిపివ్వని వర్షాలు, దోమల పెరుగుదల, పారిశుధ్యం మూలంగా వ్యాధుల తీవ్రత పెరుగుతోంది. జ్వరం, దగ్గు, జలుబు, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలతో జనం రెండు, మూడ్రోజులుగా ఆస్పత్రులకు ఎక్కువగా క్యూ కట్టారు. గాంధీ ఆస్పత్రిలో సాధారణ ఓపీతో పోలిస్తే 10 రోజుల నుంచి రోగుల సంఖ్య పెరిగింది. ఇక్కడికి ప్రస్తుతం రోజూ దాదాపు 3,500 వరకు రోగులు వస్తున్నారు. ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి సాధారణ రోజుల్లో వెయ్యి నుంచి 1500 వరకు ఓపీ ఉండగా.. ప్రస్తుతం 1700 నుంచి 2వేల మంది వరకు వస్తున్నారు. కింగ్‌కోఠి హైదరాబాద్ జిల్లా హాస్పిటల్‌కు సైతం రోగుల తాకిడి ఎక్కువగానే ఉంది. ప్రతి రోజూ వెయ్యి మందికి తగ్గకుండా రోగులు వస్తున్నారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో ఉన్న ...5లో

భారీ వర్షం.. పొంగుతున్న వాగులు

ఉమ్మడి వరంగల్‌లో స్తంభించిన రాకపోకలు

- పిడుగుపాటుకు 25 గొర్రెలు మృతి
- జలపాతాల సందర్శనకు అనుమతి రద్దు
- బ్యారేజీల బ్యాక్ వాటర్‌తో భారీగా నష్టం

వివరాలు 11లో


ములుగులో...

సెల్ఫీ విత్ 'కాంగ్రెస్ డెవలప్‌మెంట్'

త్వరలో షెడ్యూల్ విడుదల

- కాంగ్రెస్ ఏం చేసిందో ప్రజలకు చూపిస్తాం
- బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని తిప్పికొడతాం : సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

60 ఏండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు చూపించేందుకు 'సెల్ఫీ విత్ కాంగ్రెస్ డెవలప్‌మెంట్' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ఎలాంటి అభివృద్ధి చేయలేదంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడతామని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ అసెంబ్లీలోని కాంగ్రెస్ శాసనసభా పక్షం (సీఎల్పీ) కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, ప్రచార కమిటీ చైర్మెన్ మధు యాష్కీగౌడ్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు సంబంధించిన ఫోటో అల్బమ్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఉచిత విద్యుత్ పథకంపై తొలి సంతకం చేసిన ఫోటోతో విక్రమార్క 'సెల్ఫీ విత్ ఫ్రీ పవర్ సిగ్నేచర్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉచిత విద్యుత్తు కాంగ్రెస్ పార్టీకి పేటెంట్ అని పునరుద్ఘాటించారు. ఉచిత కరెంటు తమ పాలసీ అంటూ సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ప్రతి సందర్భంలో పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తద్వారా తెలంగాణ సమాజాన్ని పక్కదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలు, ఆగడాలను అరికట్టేందుకు కాంగ్రెస్ పార్టీగా 60 ఏండ్లుగా తెలంగాణలో ఏం అభివృద్ధి చేశామో... తెలంగాణ ప్రజలకు చెప్పేందుకు సెల్ఫీ విత్ కాంగ్రెస్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు తెలిపారు.

కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పనుల ముందు సెల్ఫీ దిగి తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తామన్నారు. ఉచిత విద్యుత్తు బీఆర్ఎస్సే తెచ్చిందంటూ అంతకు ముందు లేదన్నట్టుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌లా తాము మాయమాటలు, అభూతకల్పనలు చేయడం లేదన్నారు. వైఎస్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రోజునే ఉచిత కరెంటు పథకంపై సంతకం చేశారని గుర్తు చేశారు. అది చారిత్రాత్మకమైన రోజని తెలిపారు. ఉచిత కరెంటు ఫైల్ పై సంతకం చేసిన ఫోటోను మీడియా సమావేశంలో విడుదల చేశారు. జాతీయ, ప్రాంతీయ పార్టీలు ఆలోచన చేయని రోజుల్లోనే పీసీసీ అధ్యక్షుడిగా వైఎస్ఆర్, కాంగ్రెస్ మ్యానిఫెస్టో చైర్మెన్‌గా చక్రపాణి...పార్టీ అధ్యక్షులు సోనియాగాంధీ అనుమతితో 1999 ఎన్నికల్లో ఉచిత విద్యుత్‌ను ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చినట్టు తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్తు, విద్యుత్ బకాయిల మాఫీ, విద్యుత్ కనెక్షన్ల కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నిటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 100 రోజుల్లో పరిష్కరించిందని గుర్తు చేశారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను యంత్రాలను ప్రవేశపెట్టడం, వాటి నిర్వహణలో రైతుకు తగిన శిక్షణ ఇవ్వడం, పనిముట్లను మెరుగుపరచడం, భూసార పరీక్షలు, పంట మార్పులపై ఎప్పటికప్పుడు సరైన సలహాలు ఇవ్వడం, మేలు రకం విత్తనాలు, పురుగు మందులు సమకూర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం, కల్తీదారులను కఠినంగా శిక్షించడం తదితర అంశాలను అప్పటి మ్యానిఫెస్టోలో పొందుపరిచామన్నారు. ఇలాంటి వాస్తవాలను పట్టించుకోని బీఆర్ఎస్ సోషల్ మీడియాలో కాంగ్రెస్‌పై తప్పుడు కథనాలను ప్రసారం చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావుకు బుద్ధి చెప్పాలని కోరారు. మెట్రో ఎక్కి సెల్ఫీ తీసి ఈ మెట్రో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని చూపెడతామని గుర్తు చేశారు. తమ ప్రభుత్వ హయాంలో ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ ఎయిర్ పోర్టు, ఈసీఐఎల్, బీహెచ్ఇఎల్, బీడీఎల్, తాగునీటి సౌకర్యం తదితరాంశాలను ఈ సందర్భంగా భట్టి ప్రస్తావించారు. ప్రతి అభివృద్ధిని సెల్ఫీ విత్ కాంగ్రెస్‌తో ప్రజల ముందుకు తీసుకు వెళతామని వివరించారు. 'సెల్ఫీ విత్ కాంగ్రెస్ డెవలంప్‌మెంట్' వాట్సాప్ డీపీలో పెట్టుకుని విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

సీఆర్‌టీ పోస్టులు గిరిజన అభ్యర్థులతోనే భర్తీచేయాలి

- తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్‌టీ పోస్టులు గిరిజన అభ్యర్థులతోనే భర్తీచేయాలని తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ (సీఆర్‌టీ) పోస్టులను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న నేపథ్యంలో ఆయా పోస్టుల్లో స్థానిక గిరిజన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ విషయమై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ గతంలో ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ.. నాగర్ కర్నూల్ జిల్లాతో పాటు పలు జిల్లాల్లో అందుకు విరుద్ధంగా స్థానిక అధికారులు భర్తీ చేస్తున్నారని తెలిపారు.

ఉప్పొంగిన కన్నీటి కష్టం..!

నదీ పరివాహక ప్రాంతాలు అల్లకల్లోలం

- తీవ్ర నష్టాన్ని మిగిల్చిన వరద
- నీటిలోనే మురిగిన పత్తి, సోయా, కంది మొక్కలు
- మూడు సార్లు విత్తనం వేసినా.. చేతికొచ్చే పరిస్థితి లేదు
- పైరు ఎదుగుదల దశలోనే అన్నదాతలకు తీరని నష్టం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయంపైనే ఆశలు



ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం ఆనందపూర్ గ్రామానికి చెందిన ఈ రైతు పేరు నోముల రాజురెడ్డి. పెన్‌గంగా నదీ తీరంలో సొంతంగా 10 ఎకరాలు ఉంది. మరో 12 ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. తొలుత వర్షాభావ పరిస్థితులతో వేసిన విత్తనాలు మొలకెత్తలేదు. రెండుసార్లు విత్తనాలు విత్తాల్సి వచ్చింది. పత్తి పైరు పెరిగిన తర్వాత అధిక వర్షాలతో పెన్‌గంగా నది ఉగ్రరూపం దాల్చి తీర ప్రాంతాలను ముంచెత్తింది. దీంతో పత్తి పైరు బురదలో కూరుకపోయి మురిగిపోయింది. చాలా వరకు కొట్టుకుపోయింది. 10 ఎకరాల వరకు పంట నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి సుమారు రూ.30వేల వరకు నష్టం జరిగినట్టు చెబుతున్నారు. ఇలా అనేక మంది రైతులకు వరద తీవ్ర నష్టం చేకూర్చింది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, జైనథ్

ఎడతెరిపి లేని వర్షాలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగానికి తీరని నష్టాన్ని మిగిల్చాయి. నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో తీర ప్రాంతాలు అల్లకల్లోలంగా మారాయి. రెండుసార్లు వేసిన విత్తనం భూమిలోనే ఉండిపోతే.. మూడోసారికి విత్తనం మొలకెత్తితే.. ఆ పైరునూ వరద ముంచింది. ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న పచ్చని పైర్లను వరద ముంచెత్తడంతో అన్నదాతల ఆవేదన అంతా ఇంతా కాదు. కోలుకోలేని నష్టం సంభవించింది. పత్తి, సోయా, కంది పంట పొలాల్లో బురద, ఇసుక మేటలు వేయడంతో మొక్కలు నీటిలోనే మురిగిపోయాయి. ఖరీఫ్ ప్రారంభంలోనే నష్టాలను చవి చూసిన తమకు రానున్న కాలం ఏ మేరకు సహకరిస్తుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం అందించే సాయంపైనే ఆశలు పెట్టుకున్నారు.

ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలో 80శాతం మంది రైతులు వర్షా ధారం మీదనే ఆధార పడి సాగు చేస్తుంటారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఉమ్మడి జిల్లాలో 16.80లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగు చేస్తుండగా.. ఇందులో అధికభాగం 11లక్షల ఎకరాల్లో పత్తి పంట వేశారు. 5లక్షల ఎకరాల్లో సోయా, కంది పంటలు వేశారు. ఖరీఫ్ ఆలస్యమైనా పంట ఎదుగుతుందని సంబర పడిన అన్నదాతలు తాజాగా కురిసిన వర్షాలతో కన్నీరు మున్నీరవుతున్నారు. మహారాష్ట్ర ప్రాంతంలోనూ ఇదే మాదిరి వర్ష ప్రభావం ఉండటంతో గోదావరి, ప్రాణహిత, పెన్‌గంగా, వార్ధా నదులు ఉప్పొంగి ప్రవహించాయి. వాగులు, వంకలు సైతం ఉగ్రరూపం దాల్చడంతో వాటి పరివాహక ప్రాంతాల్లోని పైర్లు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయాయి. అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టిన రైతులకు చివరకు కన్నీరే మిగిలింది.

మూడు సార్లు విత్తనాలు

మృగశిరకార్తె ప్రారంభంలో రైతులు విత్తనాలు వేసినా.. వర్షాలు రాకపోవడంతో విత్తనాలు భూమిలోనే పోయాయి. తర్వాత వర్షం కురవడంతో మళ్లీ విత్తారు.

ఆ తర్వాత మళ్లీ వర్షాల జాడ లేక వేసిన విత్తనాలు మొలకెత్తలేదు. తీరా వర్షాలు ఊపందుకున్నాక విత్తనాలు వేయగా.. పత్తి, సోయా, కంది పైర్లు కొంత ఎత్తు వరకు పెరిగాయి. దీంతో రైతులు కలుపు తీయించడం, ఎరువులు వేయడం వంటి చర్యలు చేపట్టారు. పైరు ఎదిగే క్రమంలో వర్షాలు పడటంతో వరద తాకిడికి పైర్లు తట్టుకోలేక కొట్టుకుపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో పంటలను పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారులు సుమారు 25వేల ఎకరాల్లో నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోనూ వేలాది ఎకరాల్లో నష్టం జరిగింది. మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో స్వల్పంగా పంటలు దెబ్బతిన్నట్టు తెలిసింది. క్షేత్రస్థాయిలో మాత్రం నష్టం మరింత ఎక్కువగా ఉందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం రైతులకు ఇన్సూరెన్సు సౌకర్యం లేకపోవడంతో వాతావరణ ఆధారిత బీమా వర్తించే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఈ విపత్తును పరిగణనలోకి తీసుకొని రైతులను ఆదుకోవాల్సి ఉంటుంది.

వరదతో పైరంతా పోయింది



నాకు పెన్‌గంగా నదీ తీరంలో 2.50ఎకరాల పొలం ఉంది. పత్తి, కంది పంట వేశాను. రెండు సార్లు విత్తనాలు మొలవకపోవడంతో మూడోసారి కూడా వేశాను. పైరు ఎదిగేందుకు ఎరువులు వేసి కలుపు తీయించాను. ఇప్పుడు వర్షాలు అధికం కావడం.. నది ఉప్పొంగడంతో పైరు వరదపాలైంది. ఎకరానికి పెట్టుబడి రూపంలో సుమారు రూ.30వేల వరకు ఖర్చు చేశాను. ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకుంటుందనే ఆశతో ఉన్నాం.

– పి.రమేష్, డొలార, జైనథ్ మండలం

పాఠశాలల పనివేళల మార్పు తల్లిదండ్రులకు కష్టం

- ప్రయివేటు బడులకు ఊతం
- నిర్ణయాన్ని ఉపసంహరించాలి : టీపీఎస్వీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళలు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేయడాన్ని తెలంగాణ పౌర స్పందన వేదిక (టీపీఎస్వీ) తీవ్రంగా విభేదించింది. ఎలాంటి సంప్రదింపుల్లేకుండా ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు టీపీఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం రాధేశ్యాం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాఠశాలల పనివేళల మార్పు తల్లిదండ్రులకు కష్టమని తెలిపారు. ఇది ప్రయివేటు బడులకు ఊతం కలిగిస్తుందని పేర్కొన్నారు. నిపుణుల సూచనలు, సలహాల మేరకే పాఠశాలల వేళలు ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్ణయించారని తెలిపారు. కానీ ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు మారుస్తూ ఉత్తర్వులు విడుదల చేశారని పేర్కొన్నారు. కూలీలు, కార్మికులు, చిరుద్యోగులు, వివిధ రకాల పనుకెళ్లే వారు ఉదయం వారితోపాటు పిల్లలను కూడా తయారు చేసి బడులకు పంపి వెళ్తారని వివరించారు. కనీస పరిజ్ఞానం లేకుండా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి పనులకు, బడుల సమయానికి ఉన్న వ్యత్యాసం వల్ల పొంతన కుదరదని తెలిపారు. ప్రయివేటు పాఠశాలలు ఉదయం ఒక గంట ముందే ప్రారంభమై సాయంత్రం 4.30 గంటల నుంచి ఐదు గంటల వరకు నడుస్తున్నాయని వివరించారు. అవి ప్రజలకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల సమయం కలిసిరాకపోవడం వంటి సమస్యలతో ఎక్కువ మంది ప్రజలు వారి పిల్లలను ప్రయివేటు బడులకు పంపేందుకు ఇష్టపడతారని తెలిపారు. కరోనా కాలం నుంచి ప్రయివేటు స్కూళ్లలో అధిక ఫీజులు చెల్లించలేక ఇప్పుడిప్పుడే ప్రభుత్వ బడుల్లోకి పంపుతున్నారని పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల విద్యార్థులు ప్రయివేటు బడులకు తిరిగి వెళ్లేందుకు దోహదపడుతుందని తెలిపారు.

30 శాతం ఇంక్రిమెంట్ అమలు చేయాలి

- నిలోఫర్‌లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మొదటి పీఆర్సీ ప్రకారం 30 శాతం ఇంక్రిమెంట్‌ను తమకు అమలు చేయించాలని హైదరాబాద్ నిలోఫర్ ఆస్పత్రి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆస్పత్రి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాస్ నాయకత్వంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిలోఫర్‌లో 15 లక్షల పథకం పరిధిలో 2017లో అత్యవసర సేవల కోసం 74 మందిని పొరుగు సేవల ప్రాతిపదికన విధులు నిర్వహించేందుకు తీసుకున్నారని తెలిపారు. వివిధ క్యాడర్లలో పని చేస్తున్న ఉద్యోగులకు థర్డ్ పార్టీ కింద తొలి పీఆర్సీ తర్వాత 10 నెలలు 30 శాతం ఇంక్రిమెంట్ అమలు చేశారని తెలిపారు. అప్పట్నుంచి థర్డ్ పార్టీ బాధ్యులను, ఆస్పత్రి పెద్దలను పదే పదే కోరుతున్నప్పటికీ ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో కుటుంబం గడవడమే కష్టంగా మారిన పరిస్థితుల్లో ప్రభుత్వం నిర్ణయించిన ఇంక్రిమెంట్ కూడా అమలు చేయకపోవడంతో మరింత ఇబ్బందిని ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

ఇంటింటికి తాగునీరు అందించడం గొప్ప విషయం

- రాష్ట్ర ప్రభుత్వానికి కితాబిచ్చిన మహారాష్ట్ర సర్పంచ్‌ల బృందం



నవతెలంగాణ-గజ్వేల్

ఇంటింటికి తాగునీరు అందించడం గొప్ప విషయమని మహారాష్ట్ర సర్పంచ్‌ల బృందం తెలంగాణ ప్రభుత్వానికి కితాబిచ్చారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ మండలం కోమటి బండ గ్రామంలో మిషన్ భగీరథ నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని మహారాష్ట్రకు చెందిన 100 మంది సర్పంచ్‌లు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ నీటి శుద్ధి, మల్లన్నసాగర్ నీటి శుద్ధీకరణపై సంబంధిత అధికారి నాగార్జున పలు విషయాలను వివరించారు. నాణ్యతతో కూడిన నీటిని ప్రతి ఇంటికి రోజూ మూడు గంటలపాటు అందిస్తున్నట్టు తెలిపారు. నీటిని వృథా చేయకుండా ప్రత్యేక అవగాహన కల్పించినట్టు సర్పంచ్‌లకు వివరించారు. గజ్వేల్ ప్రాంత అభివృద్ధిని పరిశీలించిన తర్వాత ఎంతో సంతోషం కలిగినట్టు సర్పంచుల బృందం తెలిపారు. అందుకే కేసీఆర్ నాయకత్వాన్ని మహారాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

గెస్ట్ లెక్చరర్లు కొనసాగింపు

- హైకోర్టు ఆదేశాల ప్రకారం ఇంటర్ విద్యాశాఖ నిర్ణయం
- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 1,654 మంది గెస్ట్ లెక్చరర్లను 2023-24 విద్యాసంవత్సరంలో కొనసాగిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నామని ఇంటర్ విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ మంగళవారం తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులను విడుదల చేశారు. గత విద్యాసంవత్సరంలో పనిచేసిన వారిని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఎక్కడైతే ఖాళీ పోస్టులుంటాయో అక్కడ నిబంధనల ప్రకారం డీఐఈవోలు కొత్త వారిని గెస్ట్ లెక్చరర్లుగా ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను విడుదల చేయడం పట్ల గెస్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామెర ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి దార్ల భాస్కర్ హర్షం ప్రకటించారు. టిప్స్ రాష్ట్ర కన్వీనర్ మాచర్ల రామకృష్ణగౌడ్ నేతృత్వంలో ఇంటర్ విద్యాశాఖ ఆర్జేడీ జయప్రదబాయిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రులు టి హరీశ్‌రావు, పి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డికి ధన్యవాదాలు ప్రకటించారు. గెస్ట్ లెక్చరర్లను కొనసాగించడం పట్ల టిప్స్ రాష్ట్ర కన్వీనర్ మాచర్ల రామకృష్ణగౌడ్, సమన్వయకర్త మైలారం జంగయ్య, కన్వీనర్ కొప్పిశెట్టి సురేష్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



ఇంటర్ స్పాట్ డీఏ వెంటనే ఇవ్వాలి

- విద్యాశాఖ కార్యదర్శికి టీపీటీఎల్‌ఎఫ్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్‌లో పాల్గొన్న అధ్యాపకులకు డీఏ, రెమ్యూనరేషన్‌ను వెంటనే ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ లెక్చరర్ల ఫెడరేషన్ (టీపీటీఎల్‌ఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణను మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో టీపీటీఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఎ విజయ్‌కుమార్, నాయకులు కొమ్ము విజయ్, పుట్టపాగ విజయ్, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేశ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. మార్చ్, ఏప్రిల్‌లో జరిగిన ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్‌లో పాల్గొన్న లెక్చరర్లకు ఇప్పటివరకు డీఏ ఇవ్వకుండా ఆపారని తెలిపారు. రెండు నెలలు గడిచినా ఇవ్వకపోవడం అన్యాయమని విమర్శించారు. డీఐఈవోలను అడిగితే విద్యాశాఖ నుంచి ఆలస్యమవుతున్నట్టు సమాధానమిస్తున్నారని పేర్కొన్నారు. డీఏ ఇంకా తాత్సారం చేయకుండా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్పాట్ రెమ్యూనరేషన్ కూడా ఇంకా ఇవ్వలేదని తెలిపారు. ఆన్‌లైన్ పేరుతో ఆలస్యం చేయడం సరైంది కాదనీ, వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు.

సర్కారు నిర్ణయంతో తెలంగాణ విద్యార్థులకు నష్టం : టీజూడా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెడికల్ కాలేజీల్లో 2014 తర్వాత పెరిగిన సీట్లతో పాటు కొత్త కాలేజీల్లో తెలంగాణ విద్యార్థులకు కేటాయించిన 15 శాతం రిజర్వేషన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలగించిందని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజూడా) తెలిపింది. ఈ మేరకు మంగళవారం అసోసియేషన్ టీజూడా అధ్యక్షులు డాక్టర్ కౌశిక్ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో మాత్రం కొత్త కాలేజీల్లో మాత్రమే రిజర్వేషన్‌ను తొలగించారనీ, పాత కాలేజీల్లో పెరిగిన సీట్లకు రిజర్వేషన్ ను యధావిధిగా వర్తింపజేస్తున్నారని తెలిపారు. దీంతో తెలంగాణ విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని వివరించారు.

కార్పొరేట్ల కోసమే మణిపూర్ హింస

సహజ వనరులను దోచిపెట్టే కుట్ర

- రిజర్వేషన్ల పేరుతో కుకీ, మైతీ తెగల మధ్య విద్వేషాల సృష్టి
- ఎస్వీకే వద్ద ధర్నాలో సీఐటీయూ, వ్యకాస, రైతు సంఘాల నేతలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సహజ వనరులను కార్పొరేట్లకు దోచిపెట్టే కుట్రలో భాగంగానే మణిపూర్‌లో రిజర్వేషన్ల పేరుతో కుకీ, మైతీ తెగల మధ్య హింసను మోడీ సర్కారు సృష్టించిందని సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నేతలు విమర్శించారు. బీజేపీ విధానాలను నిరసిస్తూ ప్రజాతంత్ర వాదులంతా పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ఆ మూడు సంఘాల ఆధ్వర్యంలో మణిపూర్‌లో హింసను అరికట్టాలనీ, సాధారణ పరిస్థితులను తీసుకురావాలని కోరుతూ ప్రదర్శన చేపట్టారు. అనంతరం సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆ యూనియన్ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు మాట్లాడారు. 30 లక్షల జనాభా ఉన్న అంతర్జాతీయ సరిహద్దు గల రాష్ట్రంలో హింసను నివారించలేని డబుల్ ఇంజిన్ సర్కారు ఎందుకని ప్రశ్నించారు. కార్పొరేట్, ఆర్‌ఎస్‌ఎస్ శక్తులు మణిపూర్ రాష్ట్రంలో ఆధిపత్యభావజాల శక్తులకు కొమ్ముకాస్తూ హింసను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. విలువైన సహజ వనరుల మీద కన్నేసి కుకీలు, నాగాల హక్కుల మీద దాడి చేస్తున్న తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రాష్ట్రంలో జరుగుతున్న ఘోరాలు బయటి ప్రపంచానికి తెలియకుండా అక్కడ అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపివేసిందని విమర్శించారు. ఓవైపు ప్రపంచ దేశాల వేదికపై భారతదేశం ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు అని చెబుతున్న మోడీ...మణిపూర్ ఘటనపై పార్లమెంట్‌లో చర్చించాలంటే ఎందుకు జంకుతున్నారని నిలదీశారు. అక్కడ ఉన్న బీరేన్‌సింగ్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ..కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసీలకు, గిరిజనులకు ప్రత్యేకంగా ఉన్న హక్కులన్నింటినీ తొలగిస్తూ పోతున్నదని విమర్శించారు. బతుకుదెరువు దెబ్బతినటంతో కుకీలు, నాగాలు పెద్దఎత్తున పోరాటాల్లోకి వస్తున్నారని తెలిపారు. అందులో పాల్గొంటున్న మహిళలపై సామూహిక లైంగికదాడులు చేస్తూ, యువకుల తలలు నరికి వేలాడదీస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు మాట్లాడుతూ..బీజేపీ తన రాజకీయ ప్రయోజనం, కార్పొరేట్లకు లబ్ది చేకూర్చడంలో భాగంగానే మణిపూర్ హింసాకాండను ప్రేరేపిస్తోందని విమర్శించారు. బీజేపీ మతతత్వ, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కారు దిగొచ్చి మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు మాట్లాడుతూ.. ఓ సైనికుడి భార్యకే పోలీసులు రక్షణ కల్పించలేని పరిస్థితి నెలకొనడం సిగ్గుచేటన్నారు. బీజేపీ చెబుతున్న దేశభక్తి, భారత్‌మాతాకి జై నినాదాలన్నీ బూటకమేనని ప్రస్తుత ఘటనలను చూస్తే ఇట్టే అర్థమవుతున్నదన్నారు.

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జయలక్ష్మి, ఎస్వీ రమ, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బి.పద్మ మాట్లాడుతూ.. మహిళలను వివస్త్ర చేయడం ఈ ఒక్క ఘటనే కాదు..ఇలాంటివి వందల సంఖ్యలో జరిగాయని చెబుతూ మణిపూర్ సీఎం బీరేన్‌సింగ్ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఆ రాష్ట్రంలో మహిళలకు, కుకీలకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. బేటీ పడావో..బేటీ బచావో అని నినదిస్తూ మహిళలపై ఈ దాడులేంటని నిలదీశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు జంగారెడ్డి, సహాయ కార్యదర్శి ఎం.శోభన్, సీఐటీయూ సీనియర్ నాయకులు రాజారావు, ఆఫీస్ బేరర్లు ఎస్.వీరయ్య, జె.మల్లిఖార్జున్, జె.వెంకటేశ్, మధు, రమేశ్, వీరారెడ్డి, చంద్రశేఖర్, ఈశ్వర్‌రావు , ఎం.వెంకటేశ్, బీరం మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఒకే దేశం...ఒకే పెన్షన్ ఎందుకు అమలు చేయరు?

- కనీస పెన్షన్ రూ.9వేలుగా నిర్ణయించాలి
- 'నో ఇన్‌క్రీజ్ ఇన్ పెన్షన్-నో ఓట్' స్టిక్కర్ ఆవిష్కరణలో టాప్రా అధ్యక్షప్రధాన కార్యదర్శులు నారాయణరెడ్డి, కృష్ణమూర్తి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ఒకే దేశం..ఒకే టాక్స్' అంటూ గొప్పలు చెబుతున్న కేంద్ర ప్రభుత్వం 'ఒకే దేశం...ఒకే పెన్షన్'ను ఎందుకు చేయడంలేదని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్(టాప్రా) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.నారాయణరెడ్డి, పి.కృష్ణమూర్తి ప్రశ్నించారు. కనీసం పెన్షన్ రూ.9వేలు ఉండాలని, దీన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనీ, ఈపీఎస్ పెన్షన్ లేని బీపీఎల్ ఉద్యోగులకు ఆసరా ఫించన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో 'నో ఇన్‌క్రీజ్ ఇన్ పెన్షన్-నో ఓటు' స్టిక్కర్ ఆవిష్కరించారు.

అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమ సమస్యలను ఏ పార్టీ పరిష్కరిస్తుందో, వాటిని మ్యానిఫెస్టోలో చేరుస్తుందో, పెన్షన్ పెంచుతామని ప్రస్తావిస్తుందో ఆ పార్టీకే ఓటేస్తామని ప్రకటించారు. పెన్షన్ పెంపు, ఇతర సమస్యలను పరిష్కరించాలని దశాబ్ద కాలంగా పోరాడుతున్నా కేంద్రప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నదని అన్నారు. భగత్‌సింగ్ కోషియారి కమిటీ రిపోర్టు ప్రకారం డీఏ మూడువేలకుపైగా చెల్లించాలని, పెరుగుతున్న ధరలకనుగుణంగా డీఏ పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీపీఎల్ పెన్షనర్లకు ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం కోశాధికారి కె.నాగేశ్వర్‌రావు, ఉపప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, ఉపాధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, నాయకులు అరుణ, సమ్మయ్య, బి. రామారావు, ఎన్.సోమయ్య పాల్గొన్నారు.

జీపీ వర్కర్ల సమ్మెకు సీఐటీయూ మద్దతు

నేడు మండల కేంద్రాల్లో సంఘీభావ ప్రదర్శనలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. వారికి సంఘీభావంగా మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా సంఘీభావ ప్రదర్శనలు చేయాలని కార్మికులకు పిలుపునిచ్చింది. సోమవారం ఈ మేరకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్రంలోని 12,769 పంచాయతీల్లో 50 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. వారిలో అత్యధికులు దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలేననీ, 20-30 ఏండ్ల నుంచి పనులు చేస్తున్నప్పటికీ వారి పనికి గుర్తింపు, పని భద్రత, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలేవీ అమలు కావడం లేదని పేర్కొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై ఆరో తేదీ నుంచి జీపీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. వారి పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని తెలిపారు. మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్టుగానే జీవో నెం.60 ప్రకారం రూ.15,600 వేతనాన్ని అమలు చేయాలనీ, జీఓ నెం.51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించి సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న జీతాలను విడుదల చేయాలనీ, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై వేధింపులను ఆపాలని కోరారు.

మల్టీపర్పస్ విధానంతో నైపుణ్యం లేని పనులు చేస్తూ కార్మికులు తమ ప్రాణాలను కోల్పోతున్న తీరును వివరించారు. ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం, నష్టపరిహారం లాంటివి కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రతి ఉద్యోగి, కార్మికునికి రూ.399 కేంద్ర ప్రభుత్వ తపాల బీమా ప్రీమియంతో ప్రభుత్వమే రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ,కార్మిక సంఘాల జేఏసీతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలని విజ్ఞప్తి చేశారు.

మిషన్ భగీరథ కార్మికుల సమ్మె

- పంపు ఆపరేటర్లను కొనసాగించాలని డిమాండ్

నవతెలంగాణ - నల్లగొండ కలెక్టరేట్

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మిషన్ భగీరథ కార్మికులు నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద చేస్తున్న సమ్మె మంగళవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మిషన్ భగీరథ కార్మిక సంఘాల జేఏసీ చైర్మెన్ జంజిరాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. వీఆర్‌ఏలను పంపు ఆపరేటర్లుగా రిక్రూట్ చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత సర్టిఫికెట్‌ను కలిగి 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్లను కొనసాగించాలని కోరారు. మిషన్ భగీరథ ఎస్ఈ సురేష్ కుమార్, డిఈలు రామకృష్ణ, గిరిధర్, సీయాన్ కాంట్రాక్టర్ శేఖర్ కార్మికుల వద్దకు వచ్చి సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పినట్టు తెలిపారు. ఈ సమ్మెలో ఆ సంఘం కో చైర్మెన్లు టి.కృష్ణ, బి.వెంకటేశం, కార్యదర్శులు ఎండి.జానీ, ఎన్.శ్రీను, కె.సైదులు, లక్ష్మమ్మ, యాదమ్మ సైదులు, శంకర్, రఫీ, వెంకటమ్మ, నరేందర్, మల్లేష్, నరేందర్, కృష్ణ, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.



ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మెన్-1గా వెంకటరమణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్-1గా వి వెంకట రమణ, వైస్ చైర్మెన్-2గా ఎస్కే మహమూద్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ మంగళవారం ఉత్తర్వులు విడుదల చేశారు. డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) కన్వీనర్‌గా వైస్ చైర్మెన్-1 వెంకటరమణ కొనసాగుతారని ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి తనను కలిసిన విలేకర్లతో చెప్పారు.

వైస్ చైర్మెన్‌గా ఎస్కే మహమూద్‌ను గతనెల 26న ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. అయితే వైస్ చైర్మెన్-2గా వెంకట రమణ గతం నుంచి కొనసాగుతున్నారు. కానీ వైస్ చైర్మెన్-1గా ఎవరినీ నియమించలేదు. దీంతో అస్పష్టత నెలకొంది. ప్రభుత్వం వైస్‌చైర్మెన్-1గా వెంకటరమణను తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు, వైస్ చైర్మెన్-2గా మహమూద్‌ను మూడేండ్ల కాలపరిమితి వరకు నియమించింది.

సంపాదకీయం

బేటీ 'బచావో'...

అమ్మాయిలు లేకపోతే అమ్మలు ఉండరు. అమ్మలు లేకపోతే మనిషి జన్మ ఉండదు. అసలు ఈ సృష్టే ఉండదు. ఆ అమ్మ ఇప్పుడు ప్రమాదంలో ఉంది. ఆడపిల్ల గడప దాటితేనే కాదు, కడుపులో ఉన్నా రక్షణ లేదు. దేశ లింగ నిష్పత్తిలో పెరిగిపోతున్న అసమానతలు చెబుతున్న సత్యమిది. మహిళా, శిశు సంక్షేమశాఖ ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం కర్నాటక,

> దేశంలో అమ్మాయిల నిష్పత్తి తగ్గిపోవడానికి తరతరాలుగా కొనసాగుతున్న లింగ వివక్ష ఓ ప్రధాన కారణం. ఈ వివక్ష ఇటీవల కాలంలో మరింత పెరిగిపోతున్నది. మహిళలపై లైంగిక దాడులకు పాల్పడుతున్న బీజేపీ నాయకుల గురించి రోజూ వింటూనే ఉన్నాం. కాపాడాల్సిన వారే అకృత్యాలకు పాల్పడుతున్నారు. మహిళల పట్ల చులకన భావం పెరిగిపోయింది. ఈ భావన మత ఛాందసం నుండి పుట్టిందే. మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తెచ్చి మహిళల పరిస్థితిని మరింత దిగజార్చుతున్నారు.

ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, పశ్చిమబెంగాల్, బీహార్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, చండీఘర్‌తో పాటు మొత్తం 12రాష్ట్రాలలో గత రెండేండ్ల కాలంలో లింగ నిష్పత్తి తగ్గిపోయింది. అయితే నిటి అయోగ్ నివేదికలో మాత్రం బేటీ బచావ్... బేటీ పఢావో పథకం అద్భుతంగా పని చేస్తున్నదని చెబుతున్నారు. గతంతో పోలిస్తే లింగ నిష్పత్తి మెరుగ్గా ఉందని నివేదించారు. మరి ఈ పథకం అంత గొప్పగా పనిచేస్తుంటే దేశంలోని ఇన్ని రాష్ట్రాలలో అమ్మాయిల నిష్పత్తి ఎందుకు తగ్గిపోయిన్నట్టో ఏలినవారే సమాధానం చెప్పాలి.

తిమ్మిని బమ్మిని చేయడం, మాటల గారడితో ప్రజలను మాయ చేయడంలో మన దేశ పాలకులకు మించిన వారులేరు. ఈ విషయం మరోసారి స్పష్టమయింది. కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి(డబ్ల్యూసీడీ) మంత్రిత్వశాఖ ఇటీవల అందించిన సమాచారమే దీనికి చక్కటి ఉదాహరణ. ఈ లెక్కలు ఆందోళన కలిగిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం దేశంలోని పలు రాష్ట్రాల్లో లింగ నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతున్నది. ఆయా రాష్ట్రాలలో బాలుర సంఖ్యతో పోలిస్తే బాలికల సంఖ్య తక్కువగా ఉంది. కండ్ల ముందు లెక్కలు ఇంత స్పష్టంగా కనిపిస్తుంటే బేటీ బచావో... బేటీ పఢావో పథకం గొప్ప ఫలితాలను ఇస్తుందని మన ప్రధాని ఊదరగొడుతున్నారు. అవకాశం దొరికిన ప్రతిచోట ఈ పథకం గురించి గొప్పలు చెప్పుకుంటున్నారు.

వాస్తవానికి దేశంలో లింగ నిష్పత్తిలో సమతుల్యత ఉన్న రాష్ట్రం కేరళ. ఆ తర్వాత పుదుచ్చేరి, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. కానీ నిటి అయోగ్ నివేదిక ప్రకారం ఒక్క లఢక్‌లో మాత్రమే బాలుర కంటే బాలిక సంఖ్య అధికంగా ఉంది. అలాగే పథకం కింద కేటాయించిన నిధులు ఎక్కడా పూర్తి స్థాయిలో ఉపయోగించడం లేదు. ఉదాహరణకు లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న హర్యానాలో చూస్తే రూ.249.84లక్షలు కేటాయిస్తే రూ. 142.26 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. అంటే నిధుల ఉపయోగం ఏ మేరకు ఉందో దీన్ని బట్టి తేలిపోయింది.



గుజరాత్ మోడల్ అంటూ ప్రధాని గొప్పగా చెప్పుకుంటున్న తన రాష్ట్రంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. 2012-14లో ఆ రాష్ట్రంలో 1000 బాలురకు గాను 907మంది బాలికలు ఉంటే 2015 నాటికి ఆ సంఖ్య 854కు పడిపోయింది. లింగ వ్యత్యాసంలో గుజరాత్ దేశంలోనే మూడవ స్థానంలో ఉందని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అంటే ప్రధాని సొంత రాష్ట్రంలోనే అమ్మాయిల పుట్టుక పట్ల ఇంతటి వివక్ష ఉంటే ఇక దేశం పరిస్థితి ఎలా ఉందో ప్రత్యేకంగా చెప్పనవరసం లేదు. ఈ లెక్కలన్నింటినీ మరుగునపెట్టి బేటీ బచావో... బేడీ పఢావో అద్భుత ఫలితాల నిస్తుందంటూ పచ్చి అబద్ధాలు చెప్పడం మన పాలకులకే చెల్లింది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏండ్లు నిండినా ఆడపిల్ల పుడితే భారంగా, అరిష్టంగా భావిస్తున్న దేశం మనది. పేదరికం కూడా దీనికి తోడవుతున్నది. అందుకే కడుపులో ఉన్నది అమ్మాయి అని తెలిస్తే పిండాన్ని విచ్ఛిన్నం చేసే దుర్మార్గం మన దగ్గర యథేచ్ఛగా సాగుతూనే ఉంది. డబ్బుకు ఆశపడి స్కానింగ్‌లు చేస్తున్న డయగ్నొస్టిక్ సెంటర్లకు, అబార్షన్లు చేస్తున్న వైద్యులకైతే కొదవే లేదు. వీటిని కట్టడి చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నాయన్నది తాజా లెక్కలు చెబుతున్నాయి.

దేశంలో అమ్మాయిల నిష్పత్తి తగ్గిపోవడానికి తరతరాలుగా కొనసాగుతున్న లింగ వివక్ష ఓ ప్రధాన కారణం. ఈ వివక్ష ఇటీవల కాలంలో మరింత పెరిగిపోతున్నది. మహిళలపై లైంగిక దాడులకు పాల్పడుతున్న బీజేపీ నాయకుల గురించి రోజూ వింటూనే ఉన్నాం. కాపాడాల్సిన వారే అకృత్యాలకు పాల్పడు తున్నారు. మహిళల పట్ల చులకన భావం పెరిగిపోయింది. ఈ భావన మత ఛాందసం నుండి పుట్టిందే. మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తెచ్చి మహిళల పరిస్థితిని మరింత దిగజార్చు తున్నారు. ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో మహిళలు అభద్రతా భావంలో జీవిస్తున్నారన్నది పచ్చి నిజం. ప్రభుత్వ లెక్కలే ఈ విషయాన్ని నొక్కివక్కాణిస్తున్నాయి.

రోజురోజుకూ మహిళలపై దాడులు పెరిగిపోతున్నా రక్షణ విషయంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నోరు విప్పి మాట్లాడటం లేదు. మనుధర్మం పాలిస్తున్న చోట, మత ఛాందసం రాజ్యమేలుతున్న చోట అమ్మాయిల రక్షణ కోరుకోవడం మన అత్యాశే అవుతుంది. అయితే ఈ మత ఛాందసం ఇలాగే పెచ్చరిల్లితే భవిష్యత్‌లో లింగ నిష్పత్తి మరింత పడిపోవడం ఖాయం. అందుకే ఈ మత ఛాందసుల భారి నుండి మన ఆడ బిడ్డలను కాపాడుకుందాం. తద్వారా మన దేశాన్ని, ఈ సృష్టిని నిలబెట్టుకుందాం.

అమెరికాకు పోటీగా చైనా జెట్ ఇంజన్ రూపకల్పన, ఉత్పత్తి!

అమెరికా, దాని మిత్ర దేశాలు ప్రపంచాన్ని ప్రశాంతంగా ఉండనివ్వటం లేదు. అందువలన ప్రతి దేశం తన భద్రత గురించి జాగ్రత్తపడటం సాధారణ అంశమే. ఇటీవలి కాలంలో కొన్ని దేశాలను బూచిగా చూపి ఆ పేరుతో మిలిటరీ ఖర్చు పెంచేట్లు అమెరికా కుట్రలు చేస్తోంది, తప్పుడు సమాచారం అందిస్తోంది. ఎందుకంటే ఆయుధాలను అమ్ముకొని లాభాలు సంపాదించటమే పనిగా అమెరికన్ కార్పొరేట్లు పెట్టుకున్నాయి. ఉదాహరణకు మనకు చైనాతో విరోధాన్ని పెంచేందుకు అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దులు మన ప్రాంతంలో చైనా కొత్త గ్రామాలను నిర్మిస్తున్నట్లు కొన్ని ఫొటోలను అమెరికా విడుదల చేసింది. అది వాస్తవం కాదని, తమ ప్రాంతంలోనే పాతబడిన ఇండ్ల స్థానంలో కొత్తవాటిని నిర్మిస్తున్నట్లు మన మిలిటరీ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అమెరికా మాటలను నమ్మి అవసరం కంటే అధికంగా మిలిటరీ ఖర్చు చేసిన దేశమేదీ బాగుపడిన దాఖలాల్లేవు. సాధారణ పరిస్థితుల్లో కూడా ప్రతిదేశం తన మిలిటరీ పరికరాలను నవీకరించుకోవటం అవసరం, దానికి మన దేశం మినహాయింపు కాదు. దానిలో భాగంగానే ఫ్రాన్సు నుంచి మన దేశ రాఫెల్ యుద్ధ విమానాలను మన ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇటీవలనే ప్రధాని నరేంద్రమోడీ అక్కడికి వెళ్లి కొత్తగా కొన్ని ఒప్పందాలు కుదుర్చుకొని వచ్చారు. ఫ్రెంచి కంపెనీతో కలసి జెట్ ఇంజన్ల అభివృద్ధికి ఒప్పందం చేసుకున్నట్లు కూడా ప్రకటించారు.



ఎం. కోటేశ్వరరావు
8331013288

> ఈ ఏడాది ప్రారంభంలో ఒక చైనా పత్రికలో రాసిన విశ్లేషణలో తమ జె -20 ఐదవ తరం బాంబరు అమెరికా తయారీ ఎఫ్ - 35, ఎఫ్ -22 కంటే ఉన్నతమైనదని పేర్కొన్నారు. ఒక ఉదంతంలో తూర్పు చైనా సముద్రంలో చైనా-అమెరికా విమానాలు చాలా దగ్గరగా వచ్చాయి. ఆ సందర్భంగా అమెరికన్ పైలట్లు చైనా విమానాన్ని చూసి ప్రభావితులైనట్లు అమెరికా పసిఫిక్ ఎయిర్‌ఫోర్సు కమాండర్ జనరల్ కెనెత్ విల్స్‌బాచ్ చెప్పిన మాటలను ఆ పత్రిక ఉటంకించింది.

పారిస్‌లో ఇటీవలనే విమాన ఎగ్జిబిషన్ జరిగింది. ఈ సందర్భంగా నాటో కూటమి గూఢచార సంస్థలో పని చేసి రిటైరైన ఒక అధికారి బ్రేకింగ్ డిఫెన్స్ అనే మీడియాతో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యకు ప్రాధాన్యత ఉంది." చైనా స్వంతంగా జెట్ ఇంజన్ల రూపకల్పన, ఉత్పత్తి చేసేదిగా మారాలని ఎవ్వరూ కోరుకోవటం లేదని " అన్నాడు. అది ఒక్క చైనాకే వర్తిస్తుందని ఎవరైనా అనుకుంటే పొరపాటు. ఇప్పటికే ఆ రంగంలో ఉన్న దేశాలు ఎవరికైనా షరతులతో అమ్ముతాయి తప్ప ఎవరినీ స్వంతంగా ఎదగనివ్వవు. పశ్చిమ దేశాలు ఎంతగా అడ్డుకుంటున్నప్పటికీ సవాలుగా తీసుకొని చైనా ముందుకు పోవటం వాటికి ఆందోళన కలిగిస్తోంది. పశ్చిమ దేశాలు ప్రత్యేకించి అమెరికా ఇతర దేశాలను భయపెట్టేందుకు ముందుగానే హడావుడి ప్రకటనలు చేస్తాయి. ఎగ్జిబిషన్లలో ప్రదర్శిస్తాయి. చైనా అంశానికి వస్తే అది చేసి చూపించిన తరువాతే చెబుతుంది. పారిస్ విమాన ప్రదర్శన జూన్ 24న ముగిసింది. అక్కడ చైనా స్టాల్ ఉన్నప్పటికీ ఎవరూ ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. తరువాత నాలుగు రోజులకు ఎలాంటి ఆర్భాటాలు లేకుండా రాడార్లకు దొరకని, గురిచూసి దాడిచేసే చైనా ఐదవ తరం చెంగుడు జె-20 బాంబరు వీడియోను విడుదల చేసింది. దాని సత్తా గురించి పశ్చిమ దేశాలు ఇప్పుడు జుట్టుపీక్కుంటున్నాయి. అంతకు ముందు పరీక్షించినప్పటికీ తొలిసారిగా జె-20ని రెండు డబ్ల్యుఎస్-15 కొత్త ఇంజన్లతో విడుదల చేశారు. దీంతో అమెరికా, దాని మిత్ర దేశాలు ఆందోళన చెందుతున్నాయి.

గతంలో చైనా తమ విమానాలకు అవసరమైన జెట్ ఇంజన్లను రష్యా నుంచి కొనుగోలు చేసింది. అవి ఎంతో ఖర్చుతో కూడుకున్నవి. ఎంతకాలం ఇతర దేశాల నుంచి కొనుగోలు చేస్తాం, మనమే ఎందుకు రూపకల్పన చేసి ఉత్పత్తికి పూనుకోకూడదని 2016 ఆగస్టులో జెట్ ఇంజన్ల విడిభాగాలు తయారు చేసే యూనిట్లను ఒక దగ్గరకు చేర్చి 750 కోట్ల డాలర్ల పెట్టుబడి, 96వేల మంది సిబ్బందితో ఏరో ఇంజిన్ కార్పొరేషన్ ఆఫ్ చైనా(ఎఇసిసి)ను ఏర్పాటు చేశారు. అది చేపట్టిన అనేక ప్రాజెక్టులలో డబ్ల్యుఎస్-15 ఇంజిన్ ఒకటి. రెండు సార్లు విఫల పరీక్షల తరువాత ఇటీవలే దాన్ని జయప్రదంగా ఎగురవేశారు. అంతకు ముందే అదే సీరీస్‌లో తక్కువ సామర్ధ్యం కలిగిన ఇంజన్లు తయారు చేసి జె-20 విమానాలకు అమర్చారు. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న జెట్ ఇంజన్లను కూడా వాటికి అమర్చుతున్నారు, జె-20 బాంబరును 2011 నుంచీ నిర్వహిస్తున్నారు. సమర్ధవంతమైన స్వంత ఇంజన్లతో నడపటమే తాజా ప్రత్యేకత. ఎక్కడి నుంచైనా యుద్ధ విమానాలను కొనుగోలు చేసినపుడు రెండు నుంచి ఎనిమిది వరకు ఇంజన్లను అదనంగా కొనుగోలు చేస్తారు. ఖర్చు రీత్యా అన్ని దేశాలు ఇలా చేయలేవు. ఇంజన్లు విడిగా కావాలంటే తమ సుఖోయి-35 ఫైటర్ జెట్‌లను ఎక్కువగా కొనుగోలు చేయాలని రష్యా షరతు పెట్టింది. అందువలన దాని మీద ఆధారపడటం సాధ్యం కాదని చైనా భావించింది. కొన్ని అంశాల్లో ఆ విమానాల కంటే తమ జె-16 ఫైటర్లు మెరుగైనవని చైనా నిపుణులు పేర్కొన్నారు. జూన్ 28న ఎగిరిన జె-20 బాంబరుకు ఒక కొత్త ఇంజను, మరొక పాత ఇంజను అమర్చారు. ఒకటి విఫలమైతే రెండవది పని చేస్తుంది. పరీక్షలో నిగ్గుతేలినప్పటికీ ఇంకా అనేక పరీక్షలు, మెరుగుపరచిన తరువాతే ఆ ఇంజన్లను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తారని చైనా మాజీ సైనికాధికారి సాంగ్ ఝోంగ్‌పింగ్ చెప్పాడు.

ఈ ఏడాది ప్రారంభంలో ఒక చైనా పత్రికలో రాసిన విశ్లేషణలో తమ జె -20 ఐదవ తరం బాంబరు అమెరికా తయారీ ఎఫ్ - 35, ఎఫ్ -22 కంటే ఉన్నతమైనదని పేర్కొన్నారు. ఒక ఉదంతంలో తూర్పు చైనా సముద్రంలో చైనా-అమెరికా విమానాలు చాలా దగ్గరగా వచ్చాయి. ఆ సందర్భంగా అమెరికన్ పైలట్లు చైనా విమానాన్ని చూసి ప్రభావితులైనట్లు అమెరికా పసిఫిక్ ఎయిర్‌ఫోర్సు కమాండర్ జనరల్ కెనెత్ విల్స్‌బాచ్ చెప్పిన మాటలను ఆ పత్రిక ఉటంకించింది. అమెరికా నవీకరణ అవసరాన్ని గురించి చెప్పేటపుడు చైనా ఆయుధ వ్యవస్థల గురించి అటువంటి వ్యాఖ్యలు చేస్తుంటారని వాటిని పట్టించుకోనవసరం లేదని కొందరు కొట్టిపారవేశారు. కానీ విమానం ఎగిరిన తీరు చూస్తే దాని కంట్రోలు వ్యవస్థలు సక్రమంగానే ఉన్నట్లు కనిపిస్తోందని, గతంలో ఈ మాత్రం కూడా తెలియలేదనే వ్యాఖ్యలు వెలువడ్డాయి. తమ ఎఫ్-35 మాదిరిగా జె-20 ఉందని దాని గురించి అడగ్గా విల్స్‌బాచ్ ఏమీ మాట్లాడలేదు. అయినప్పటికీ చైనా విమానం గురించి సమాచారం పెద్దగా తెలియదంటూనే అమెరికా పత్రికల్లో రెండింటి గురించి విశ్లేషణలు చేస్తున్నారు. తమ ఎఫ్35, ఎఫ్22ను కాపీ కొట్టినట్లు ఆరోపిస్తున్నారు. తమ విమానాలతో వేగం, సాంకేతిక అంశాలను పోల్చి చూపుతున్నారు. చైనా గురించి ఇలాంటి ఆరోపణలు, ఎద్దేవాలు ఎప్పటి నుంచో చేస్తున్న సంగతి తెలిసిందే.

ప్రస్తుతం అమెరికా విమానాల సామర్థ్యం తమకంటే మెరుగైనదే అని చైనా నిపుణులు చెబుతున్నారు. తమ వాటిని మెరుగుపరచుకొనే క్రమంలో బీజింగ్ ఉంది. జె-20 విమాన సామర్ధ్యం గురించి పశ్చిమ దేశాలు నిర్ధారణకు రాలేకపోతున్నాయి. ఒక వేళ చైనా వాటిని వినియోగంలోకి తెస్తే ఎఫ్ 22తో చైనాను ఢీకొట్టగలమా, తగినన్ని అందుబాటులో ఉన్నాయా అని తర్జనభర్జన పడుతున్నాయి. చైనా డబ్ల్యుఎస్-15 జెట్ ఇంజన్ ఉత్పత్తి ఆలస్యం అవుతున్నదని గతంలో వార్తలు వచ్చాయి. 2019 చివరి నాటికే 50 జె-20 విమానాలను చైనా తయారు చేయనుందని పశ్చిమ దేశాలు అంచనా వేశాయి. ఒక వేళ 50 లేదా వంద తయారు చేసినా అమెరికా వద్ద ప్రస్తుతం ఉన్నవాటి కంటే చాలా తక్కువ అని, లాక్‌హీడ్ మార్టిన్ కంపెనీ నివేదిక ప్రకారం 195 ఎఫ్-22 విమానాలను ఇప్పటికే అంద చేయగా వాటిలో 186పోరుకు సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. మరోవైపున వికీపీడియా సమాచారం ప్రకారం చైనా వద్ద జె-20 విమానాలు మూడు రకాలు 210కి పైగా ఉన్నాయి. ఇలాంటి బాంబర్లను అమెరికా తరువాత చైనా మాత్రమే రూపొందించింది. తాజా సమాచారం ప్రకారం 2023లో లాక్‌హీడ్ మార్టిన్ కంపెనీ 147 నుంచి 153 ఎఫ్-35 ఫైటర్ జెట్లను తన ఖాతాదార్లకు అందించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది, అయితే వాటిలో 50 వరకు ఈ ఏడాది తయారుకాకపోవచ్చునని బల్గేరియన్ మిలిటరీ డాట్ కామ్ జులై 22న పేర్కొన్నది. ఇదే సమయంలో చైనా జె-20 ఉత్పత్తి ఏడాదికి 120 మించనున్నదని కూడా తెలిపింది. ఎఫ్-35ఏ, సి రకాల బాంబర్లు నాలుగు నుంచి ఆరు క్షిపణులను, అదే జె-20 ఎనిమిది క్షిపణుల వరకు మోసుకుపోగలదని కూడా ఆ వార్తలో పేర్కొన్నారు.



స్టాక్‌హోమ్ అంతర్జాతీయ శాంతి పరిశోధనా సంస్థ(సిప్రి) 2022 వార్షిక నివేదికలో ప్రపంచంలో మిలిటరీ ఖర్చు కొత్త రికార్డు నెలకొల్పినట్లు పేర్కొన్నది. అంతరిక్షం, సైబర్ రంగాలలో అమెరికా ముందున్నందున మిగిలిన దేశాలతో పాటు చైనా కూడా తన సామర్థ్యాన్ని మెరుగుపరచుకుంటున్నది. సైబర్ నిఘాలో అమెరికా ప్రపంచ ఛాంపియన్ అని చైనా వర్ణిస్తున్నది. చైనా రూపొందిస్తున్న సైబర్ ఆయుధాలతో ఉపగ్రహాలను కూడా అదుపులోకి తెచ్చుకోవచ్చని సిఐఏ తన నివేదికలలో పేర్కొన్నది.

> స్టాక్‌హోమ్ అంతర్జాతీయ శాంతి పరిశోధనా సంస్థ(సిప్రి) 2022 వార్షిక నివేదికలో ప్రపంచంలో మిలిటరీ ఖర్చు కొత్త రికార్డు నెలకొల్పినట్లు పేర్కొన్నది. అంతరిక్షం, సైబర్ రంగాలలో అమెరికా ముందున్నందున మిగిలిన దేశాలతో పాటు చైనా కూడా తన సామర్థ్యాన్ని మెరుగుపరచుకుంటున్నది. సైబర్ నిఘాలో అమెరికా ప్రపంచ ఛాంపియన్ అని చైనా వర్ణిస్తున్నది. చైనా రూపొందిస్తున్న సైబర్ ఆయుధాలతో ఉపగ్రహాలను కూడా అదుపులోకి తెచ్చుకోవచ్చని సిఐఏ తన నివేదికలలో పేర్కొన్నది.

అమెరికాకు చెందిన స్టార్‌లింక్ ఉపగ్రహ సమాచార వ్యవస్థ ద్వారా రష్యా సేనల గురించి ఎప్పటికప్పుడు ఉక్రెయిన్‌కు అందచేస్తున్న సంగతి తెలిసిందే. ప్రపంచ మిలిటరీ ఖర్చు 2021తో పోల్చితే 2022లో 3.7శాతం పెరిగింది. డాలర్లలో 2022 ఖర్చు 2,240బిలియన్లు, ఇది ప్రపంచ జిడిపిలో 2.2శాతం. మొత్తం ఖర్చులో మొదటి ఐదు స్థానాల్లో ఉన్న దేశాల వాటా 63శాతం. అమెరికా 39, చైనా 13, రష్యా 3.9,భారత్ 3.6, సౌదీ 3.3శాతం చొప్పున కలిగి ఉన్నాయి. ఇక రష్యా ఖర్చు దాని జిడిపిలో ఒక ఏడాది కాలంలో 3.7 నుంచి 4.1శాతానికి పెరిగింది. ఇదే కాలంలో ఉక్రెయిన్ ఖర్చు 640శాతం పెరిగి జిడిపిలో 3.2 నుంచి 34శాతానికి పెరిగింది. దక్షిణ చైనా సముద్రం గురించి అమెరికా లేవనెత్తుతున్న వివాదం, తైవాన్‌పై చైనాను రెచ్చగొడుతున్న కారణంగా ఈ ప్రాంతంలోని అనేక దేశాలు ఆయుధాల కొనుగోలుకు పూనుకున్నాయి.

అమెరికా రక్షణ ఖర్చు 877 బి.డాలర్లతో పోలిస్తే చైనా 292 బి.డాలర్లు తక్కువే. ఆత్మరక్షణ సిబ్బంది తప్ప మిలిటరీ ఖర్చు లేదని చెప్పుకొనే జపాన్ ఖర్చు 46బి.డాలర్లకు చేరింది.దక్షిణ కొరియా 46.4బి.డాలర్లకు పెంచింది.ఈ రెండు దేశాలూ అమెరికా రక్షణలో ఉన్నాయి. మన దేశం 2021తో పోలిస్తే మరుసటి ఏడాది ఖర్చు(81.4బి.డాలర్లు) ఆరుశాతం పెంచినట్లు సిప్రి పేర్కొన్నది. స్టాక్‌హోం సంస్థ పరిగణనలోకి తీసుకున్న అంశాల ప్రకారం ప్రపంచంలో 40దేశాలు గణనీయంగా ఖర్చు చేస్తున్నాయి. వాటిలో మన దేశం మూడవ స్థానంలో ఉండగా మన పొరుగునే ఉన్న పాకిస్తాన్ 10.3 బి.డాలర్లతో 24వదిగా ఉంది. తలసరి మిలిటరీ ఖర్చును డాలర్లలో చూస్తే అమెరికా 2,240,చైనా 163, శ్రీలంక 116, పాకిస్తాన్ 50, మయన్మార్ 48, భారత్ 43,బంగ్లాదేశ్ 27, నేపాల్ 7 చొప్పున ఖర్చు చేస్తున్నది. అమెరికా, ఇతర ధనిక దేశాల కూటమి ప్రపంచాన్ని ఉద్రిక్తతల వైపు నడిపిస్తూ వినాశనం వైపు నడిపిస్తున్నది.

మణిపూర్ మంటల్లో 'వెలుగుతున్న' భారత్

భారతదేశంలో అభివృద్ధి వెలిగిపోతోందని చెప్పేవారి సంఖ్య పెరిగింది. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిదేండ్ల స్వదేశీ నినాదంతో శివతాండవం చేస్తున్నవారు భారత్ వెలుగుతోందని గొంతు చించుకుని అరుస్తున్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీని విమర్శించిన వారిని సోషల్ మీడియా ద్వారా బండబూతులు తిడుతూ మెసేజ్‌లు పంపుతున్నారు. ఈ మూకలన్నీ మణిపూర్ మారణహోమాన్ని, మహిళలపై జరిగిన నీచ నికృష్టదాడిని ఏవిధంగా సమర్థించుకుంటాయో? సిగ్గుశరం వదిలేస్తే రాజభోగం పొందవచ్చనే సామెత ఉంది. ఆ రెండూ వదిలేసిన ఆరెస్సెస్-బీజేపీ మూర్ఖులు ఏమైనా చెప్పగలరు. కానీ ఈ దేశంలో, ప్రపంచంలో మానవత్వమున్న మనుషులుగా జీవిస్తున్న కోట్లమంది ప్రజలు మణిపూర్‌ను, భారత్‌ను చూసి ముక్కున వేలేసుకుని ఆశ్చర్యపోతున్నారు. ఆవేదన చెందుతున్నారు. భారత సంస్కృతీ సాంప్రదాయాల్ని గొప్పగా చెప్పుకునే ప్రపంచ దేశాల పత్రికలు ఎటువంటి హెడ్డింగులు పెట్టాయో చూడండి.

ప్రపంచ మీడియాలో మణిపూర్ ఘోరకలిని చూసాకగానీ మోడీ మెదడులో చలనం కలిగిందా? అంత వరకు మన మీడియా, మన పాలకులు మొద్దు నిద్రపోతున్నారా? అంతేకాదు మనం దేవుళ్లుగా కొలిచే ఈ దేశంలో పుట్టిన బాబాల రాసలీలలు, బాబా గుర్మీత్‌సింగ్ (డేరాబాబా) వందలమంది ఆడపిల్లల మానప్రాణాలు బలిగొన్న విషయం అన్ని దేశాల ప్రజలు చూసారు. మీడియా ద్వారా గుజరాత్‌లో జరిగిన మారణహోమం, ఆరోజు బిల్కిస్ బానో కుటుంబంపై జరిగిన దాడి, 14మందిని ఊచకోత కోయడం వల్లనే భారత్



వెలిగిందేమో? గత తొమ్మిదేండ్లుగా యూపీలో కతువా, ఉన్నావో ఘటనలవంటి అనేక మరణమృదంగాలు మన చెవుల్లో మారుమోగాయి. ఈ అల్లర్లలో లైంగిక దాడులకు పాల్పడినవారు, సాక్షుల్ని బెదిరించడం, చంపించడం జగమెరిగిన సత్యం. ఇటీవల 3నెలల నుండి జరుగుతున్న రెజ్లర్ల పోరాటం. అంతర్జాతీయ రెజ్లింగ్ బాడీ (డబ్ల్యుఎఫ్ఐ) మందలించేవరకు మన ప్రధానినోరు విప్పని స్థితి. ఒక స్త్రీ తనపై లైంగిక దాడి జరిగిందని ఫిర్యాదు చేస్తే వెంటనే సదరు వ్యక్తిపై కేసు నమోదు చేయాలని చట్టాలు చెపుతున్నాయి. కానీ పదిమంది యువతులు ఒకసారి కాదు, ఎన్నో రోజులుగా, మరెన్నోసార్లు మాపై అసభ్యంగా ప్రవర్తించాడని ఫిర్యాదు చేసినా రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్‌పై ఎలాంటి కేసు నమోదు చేయలేదు. నెలల తరబడి ఆడవాళ్లు ఢిల్లీ నగరం రోడ్లపై కూర్చుని ఎలుగెత్తి అరిచినా మన ప్రధాని, హోంమంత్రి చెవులకు వినిపించలేదు. దేశప్రజలతో పాటు ప్రపంచ మీడియా కూడా ముఖాలపై ఉమ్మివేస్తే కానీ వీళ్ల చలించరన్నమాట. పోలీసులు ఎట్టకేలకు స్పందించారు. దీన్నిబట్టి ఏమర్థమవుతుంది?



బి. హైమావతి
9391360886

మణిపూర్ కొండప్రాంతాలలో నివసించేది గిరిజన ప్రజలు. వాళ్ళెంత కొట్టుకు చచ్చినా ఎవరు చూస్తార్లే అని పాలకుల భావం. వీళ్ళ సమస్యలు గాలికొదిలేసి దేశ ప్రధాని విదేశాల్లో చక్కర్లు కొడుతూ, ఖరీదైన విందులారగిస్తూ, ఈ దేశంలో వెలగబెడుతున్న రాచకార్యాల్ని గొప్పగా చర్చించి వచ్చారు. పాపం పండింది. మణిపూర్ మంటల వెలుగు ప్రపంచమంతా చూసారు. మర్డర్లు, మానభంగాలే కాదు, మన దేశంలో ఇంకా చాలా వింతలున్నాయి. ఆడవాళ్ళను నగ్నంగా ఊరేగించగల సాంప్రదాయం కూడా మా గొప్పే చూడండన్నారు. ఏ పోరాటాల్లోనైనా ముందుగా బలయ్యేది మహిళలే. రెండు తెగల మధ్య భూమి సమస్యలపై సాగుతున్న పోరాటం 200మంది ప్రాణాలు బలిగొన్నది. ఇందులో మహిళలున్నారు. భర్తల్ని, కొడుకుల్ని, సోదరుల్ని పోగొట్టుకుని ఏడుస్తున్న వారు కూడా మహిళలే. ఇండ్లతో పాటు పెంచుకున్న గొడ్డుగోదా పోగొట్టుకుని, తిండిగింజలకు దూరమై, తిండీ, నిద్రా లేక ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని కాలం గడుపుతున్న మణిపూర్ ప్రజల్ని, మహిళల్ని చూసైనా భారతదేశంలో మహిళలు కండ్లు తెరవాలి. ఇంత రాక్షస మనస్తత్వం, భావజాలాన్ని ప్రజలపై రుద్దుతున్న బీజేపీని ఓడించకపోతే, అది చెప్పే నీతులు విని ఇదే మన నిజమైన హిందూ సంస్కృతి అని నమ్మితే, మనల్ని కాపాడటానికి ఏ దేవుడూ దిగిరాడు. ఎందుకంటే మనం కొలిచే రాముడు నిండునెలలతో ఉన్న భార్యను అడవుల్లో వదిలేశాడు. రావణాసురుడు బలవంతంగా ఎత్తుకుపోయినపుడు అగ్నిప్రవేశం చేయించాడు. మరొక శృంగార పురుషుడు కృష్ణుడు. ఆయనకీ చీరలెత్తుకెళ్ళిన అలవాటు ఉందికదా! దాన్ని మన గొప్ప చర్యగా పూజిస్తున్నామాయే. మరి సతీ అనసూయను బట్టలిప్పి ఇనుముతో గుగ్గిళ్ల వండితేనే నువ్వు పతివ్రతవన్న వాళ్లు మనకు దేవుళ్లాయే. అందుకే ఈ దేశంలో స్త్రీల బట్టలూడదీయడమే సంస్కృతిగా భావించే మూర్ఖులు పెరుగుతున్నారేమో ఆలోచించండి.

దేశంలో 'డీ రిజర్వేషన్' మొదలైన చారిత్రక దినం... జులై 26!

రాజర్షి ఛత్రపతి సాహు మహరాజ్ 2 జులై 1894న కొల్హాపూర్ రాజసింహాసనాన్ని అధిష్టించాడు. రాజులైన.. వారెవరైనా... పరిపాలనలో, సమాజంలోనూ బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని అంగీకరించడమూ, తదనుగుణంగా నడుచుకోవడమూ... వేలాది సంవత్సరాలుగా మన దేశంలో నడుస్తూ వస్తున్నది. బ్రాహ్మణాధిపత్యాన్ని రాజులు అంగీకరించాలి, దానికి బదులుగా... రాజు దైవాంశ సంభూతుడని ప్రచారం చేసి, రాజుల నిరంకుశ పాలనకు ధర్మబద్ధత కలిగించే పని బ్రహ్మణులు నిర్వర్తించాలి. మన దేశంలో అనాదిగా కొనసాగుతున్న 'సనాతన ధర్మం' ఇది.కొల్హాపూర్ రాజైన సాహూ మహారాజ్ మాత్రం... దీన్ని ధిక్కరించి మానవతా ధర్మం వైపు నిలబడ్డాడు. నేటికి సరిగ్గా 121యేళ్ల క్రితం... 26 జులై 1902న అతను ఎవ్వరూ ఊహించని విధంగా ఒక అద్భుతమైన అడుగు వేశాడు. బ్రాహ్మణుల నుండి తీవ్ర వ్యతిరేకతల మధ్య... తన రాజ్యంలోని విద్యా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాలలో దళితులు, వెనుకబడిన వారికి 50శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ రాజశాసనం జారీ చేశాడు. ఆధునిక భారతదేశంలో రిజర్వేషన్లకు అలా అంకురార్పణ జరిగింది. అందుకే సాహూ మహారాజ్ ఆధునిక రిజర్వేషన్ల పితామహుడిగా పేరొందాడు. ఆ తర్వాత మరో 50ఏండ్లకు... అంబేద్కర్ మహనీయుడు రాజ్యాంగ రచన చేసినప్పుడు... నిమ్న వర్గాలకు రిజర్వేషన్ ఇవ్వాలనే సాహు సదాశయాన్ని రాజ్యాంగబద్ధం చేశాడు.




ఆర్. రాజేశమ్
9440443183

1874 జూన్ 26న కుంబీ అనే శూద్ర కులంలో జన్మించిన సాహు మహరాజ్... మరాఠా సామ్రాజ్యాన్ని ఏలిన వీర శివాజీ మనుమడు. సాహు మూడేండ్ల వయసులో తన తల్లిని కోల్పోయాడు. కొల్హాపూర్ రాణి ఆనందీబాయి 1884 మార్చి 17న అతన్ని దత్తత తీసుకున్నది. 20సంవత్సరాల చిన్న వయసులో కొల్హాపూర్‌కు రాజయ్యాడు. 1922 మే6న చనిపోయేంతవరకు... 28సంవత్సరాల పాటు కొల్హాపూర్ రాజ్యాన్ని పాలించాడు. సాహు తాతగారైన ఛత్రపతి శివాజీ సైతం స్వయంగా కులవ్యవస్థ బాధితుడిగా చరిత్రకెక్కాడు. తన పరాక్రమంతో ఎన్నో రాజ్యాలను జయించిన శివాజీ... చక్రవర్తిగా పట్టాభిషిక్తుడు కావాలని ప్రయత్నాలు ప్రారంభించిన వేళ... "నువ్వు శూద్ర కులానికి చెందిన వాడివి కాబట్టి నీకు పట్టాభిషేకం చేయం" అంటూ పూణేలోని బ్రాహ్మణులు తీర్మానించారు. తప్పనిసరి పరిస్థితు లలో శివాజీ కాశీ పట్టణం నుండి గంగాభట్టు అనే ఒక బ్రాహ్మణుడిని ఆ పని కోసం తీసుకొచ్చాడు. నిలువెత్తు బంగారం సంభావనగా సమర్పించా లనే షరతుపై ఆ బ్రాహ్మణుడు పనికి ఒప్పుకున్నాడు. ఇంతా చేసి... తన కాలి వేలుతో శివాజీ నుదుటికి బొట్టుపెట్టి పట్టాభిషేక తతంగం కానిచ్చి... "శూద్రుడివైన నీకు ఇదే గొప్ప!" అంటూ అవమానించాడు.

1894లో సాహు మహరాజ్ పాలకుడిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు... బ్రాహ్మణులు కొల్హాపూర్ పరిపాలనా వ్యవస్థలో చాలా స్థానాల్లో గుత్తాధిపత్యం చేజిక్కించుకున్నారు. 500మంది రాజాస్థాన ఉద్యోగులు ఉంటే... అందులో కేవలం పదిమంది బ్రాహ్మణేతరులు మాత్రమే ఉన్నారు. మూడుశాతం జనాభా ఉన్న వర్గం చేతిలో 97శాతం ఉద్యోగాలు కబ్జాకు గురయ్యాయి. ఇది తీవ్ర అన్యాయమని గుర్తించిన సాహు మహారాజ్ ఆ తప్పును సరిదిద్దడానికే ఆ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాడు. నిజానికి మనుస్మృతి సాకుతో కొనసాగిన అన్యాయపు తతంగానికే రిజర్వేషన్లు అని పేరు పెట్టడం సమంజసం. సాహు మహారాజు తీసుకొచ్చిన న్యాయప్రక్రియ... ఆ అక్రమ రిజర్వేషన్ల రద్దు కాబట్టి... దాన్ని "డీ రిజర్వేషన్" అనడమే సమంజసం! సాహు రిజర్వేషన్ విధానాన్ని అమలు చేసిన తర్వాత... 1912 నాటికి సుమారు 200మంది బ్రాహ్మణేతర వర్గాల ప్రజలు కొలువు సంపాదించగలిగారు. దేశంలో గతంలో ఎవ్వరూ ఊహించని పరిణామమిది.

రిజర్వేషన్లతో పాటు...ఉచిత, నిర్బంధ విద్యను ప్రవేశపెట్టి తన రాజ్యంలో సమసమాజ నిర్మాణం కోసం ఉద్యమించాడు ఆ ప్రజల రాజు. మతంపై



బ్రాహ్మణ ఆధిపత్యమే అన్ని అనర్థాలకు మూల కారణ మని గుర్తించి దాన్ని కూల్చివేయాలని నిర్ణయించు కున్నాడు. రాజ్యంలోని మతపరమైన సంస్థల ఆదాయం, ఆస్తులు ప్రభుత్వా నికి చెందుతాయని 9 జులై 1917న శాసనం జారీ చేశాడు. దేవాలయాల్లో వెనుకబడిన కులాల వారిని పూజారులుగా నియమించా లని కూడా ఆయన ఆదేశించారు. 1920లో మతపరమైన ఆచారాలను నిర్వహించడంలో వెనుకబడిన వర్గాలకు శిక్షణ ఇవ్వడానికి ఒక వేద పాఠశాలను స్థాపించాడు. బ్రాహ్మణులకు అగ్ర హారాలను కేటాయించే సంప్రదాయానికి కూడా సాహు మహరాజ్ తెరదించాడు. తన రాజ్యంలో బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు... వారి ఉన్నత విద్య కోసం ఉపకారవేతనాలు, ప్రోత్సాహక బహుమతులు అందించాడు. 1919 బాల్య వివాహాల రద్దు చట్టంతో పాటు... 1919 జులై 12న కులాంతర, వర్ణాంతర వివాహాలను చట్టబద్ధం చేస్తూ స్పెషల్ మ్యారేజీ యాక్ట్ తీసుకొచ్చాడు. 1920 జనవరి 17న జోగిని, దేవదాసీ వ్యవస్థ రద్దు చట్టం వచ్చింది. వ్యభిచార వృత్తిలో ఉన్న స్త్రీలకు పునరావాస పథకాన్ని అమలు పరిచాడు.

వేల సంవత్సరాలుగా మనువాద రిజర్వేషన్ల వ్యవస్థ మన దేశంలో పకడ్బందీగా అమలు జరిగింది. కులదురహంకార శక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మత గ్రంథాలను, దేవుడి పేరును సైతం దుర్వినియోగపరిచారు. ఆ కారణంగా దేశం ఎన్నో విధాలుగా నష్టపోయింది. సాహు, అంబేద్కర్, వీపీ సింగ్‌లు తీసుకొచ్చిన సామ్యవాద రిజర్వేషన్లు ఆ నష్టాన్ని పూడ్చడానికి ప్రయత్నించాయి. అయితే... అవి అంతంత ఫలితాలనే ఇచ్చాయని గణాంకాలు నిరూపిస్తున్నాయి. 73ఏండ్ల ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు, 30ఏండ్ల ఓబీసీ రిజర్వేషన్ల తర్వాత... వివిధ తరగతులు ప్రభుత్వ ఉద్యోగాల్లో దక్కించుకున్న శాతమెంతో తెలిపే ప్రభుత్వ గణాంకాలు పరిశీలిస్తే... విస్తుగొలిపే వాస్తవాలు బయటపడతాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనెల్ అండ్ ట్రయినింగ్ (డీఓపీటీ) పార్లమెంటుకు సమర్పించిన తాజా నివేదిక ప్రకారం... వివిధ ప్రభుత్వశాఖల్లోని మొత్తం గ్రూప్-ఏ పోస్టులు 83,000 పైచిలుకు కాగా, అందులో ఎస్సీలకు 11,004(13శాతం), ఎస్టీలకు 4,400(5శాతం), ఓబీసీలకు 10,500 (13శాతం), ఓసీలకు 57,343(69శాతం) ఉద్యోగాలు దక్కాయి. అదేవిధంగా గ్రూప్-బికి చెందిన మొత్తం పోస్టులు 2,90,941లో... ఎస్సీలకు 46,625 (16శాతం), ఎస్టీలకు 20,915 (7శాతం) ఓబీసీలకు 42,995(15శాతం) ఉద్యోగాలు మాత్రమే దక్కగా రిజర్వేషన్ సౌకర్యం లేని ఇతర తరగతుల వారు 1,80,406 (62శాతం) ఉద్యోగాలు దక్కించు కున్నారు. న్యాయస్థానాలలో, వ్యాపారరంగంలో... 90శాతం అగ్రవర్ణాల ఆధిపత్యమే కొనసాగుతున్నది. మరోవైపు ఈడబ్ల్యూఎస్ పేరుతో... కులవ్యవస్థ బాధితులకు దక్కాల్సిన రిజర్వేషన్లను, కులవ్యవస్థ వల్ల లాభపడ్డ వర్గాలకు అందిస్తున్నారు. సాహు మహరాజ్ ఎంతో దూరదృష్టితో సమాజాభివృద్ధిని కాంక్షించి తీసుకొచ్చిన సంస్కరణలను... నేటి పాలకులు నిర్వీర్యపరుస్తున్నారన్నది సుస్పష్టం.

సాహూ మహరాజ్ అందించిన ఉద్యమ స్ఫూర్తిని నేటి కాలంలో ముందుకు కొనసాగించాల్సిన అవసరం ఉన్నది. ఆధునిక రాజ్యంగా ముందుకు సాగాలని కోరుకునే ఏ సమాజమైనా గతంలో జరిగిన చారిత్రక తప్పిదాలను దిద్దుకోవడం... సమ్మిళిత అభివృద్ధిని సాధించడం అత్యంత అవసరం. చరిత్రలో కొందరు స్వార్థపర, కుల దురహంకార శక్తులు... మతనమ్మకాల అండతో కొనసాగించిన సామాజిక వివక్షను సమూలంగా నిర్మూలించి... అన్ని పార్శ్వాలలో సామాజిక న్యాయాన్ని విస్తరించాల్సిన అవసరం ఉన్నది. ఆయా వర్గాలకు అందజేయపడుతున్న రిజర్వేషన్లు, ఇతర సానుకూల చర్యలేవి కూడా వారిపట్ల దయతో... భిక్షగా ఇస్తున్నవి కావు. భరతమాత బిడ్డలందరికీ సమన్యాయం, సమాన అవకాశాలు అందించడ మనేది నవ భారత నిర్మాణ ప్రక్రియలో ఒక భాగంగా సాగాలి. సాహు, పూలే. అంబేద్కర్లు చూపిన మార్గంలో... మనువాద నిర్మూలనకు, సమసమాజ స్థాపనకు, సామాజిక న్యాయ శక్తులు ఐక్యంగా ఉద్యమించడమే... 'రిజర్వేషన్స్ డే' నేడు మనకందిస్తున్న విలువైన సందేశం!

(నేడు 'రిజర్వేషన్స్ డే')

సుభాషిణీ అలీపై ఎఫ్ఐఆర్

- మణిపూర్ డీజీపీకి ఎన్‌సీపీసీఆర్ ఆదేశం

న్యూఢిల్లీ : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు సుభాషిణీ అలీ, మేఘాలయకు చెందిన తరుణ్ భారతీయ, తమిళనాడుకు చెందిన ఎం.కమాలుద్దీన్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని బాలల హక్కుల రక్షణ జాతీయ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్) మణిపూర్ డీజీపీని ఆదేశించింది. ఈ మేరకు ఓ లేఖ రాసింది. మణిపూర్‌లో మే 4న ఇద్దరు యువతులను నగ్నంగా ఊరేగించిన ఘటనలో పాల్గొన్న ఓ మైనర్ ఫొటోను సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేశారన్న ఆరోపణపై వీరిపై కేసు నమోదు చేయాలని ఆ లేఖలో డీజీపీ రాజీవ్ సింగ్‌ను ఆదేశించింది. పద్నాలుగు సంవత్సరాల బాలుడి గుర్తింపును బయటపెట్టారంటూ ఈ ముగ్గురిపై తనకు ఫిర్యాదు అందిందని ఆ లేఖలో వివరించింది. మైనర్ బాలుడి ఫొటోను బహిర్గతం చేయడం మానసిక క్షోభకు కారణమైందని కూడా ఆ ఫిర్యాదులో పేర్కొన్నారని ఎన్‌సీపీసీఆర్ తెలిపింది. 'ఈ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. సుభాషిణీ అలీ పెట్టిన పోస్ట్ బాలుడి భద్రతకు ముప్పు కలిగిస్తోంది. తాను ఒక మైనర్ ఫొటోను పెడుతున్నానన్న విషయాన్ని మాజీ ఎంపీ అయిన సుభాషిణీ అలీ గుర్తించి ఉండాల్సింది. అదీకాక బాలుడు ఈ దారుణానికి పాల్పడలేదు. సంఘటన జరిగిన సమయంలో అతను ఆ జిల్లాలోనే లేడు' అని ఆ లేఖలో ఎన్‌సీపీసీఆర్ ఛైర్‌పర్సన్ ప్రియాంక్ కానూంగో వివరించారు. వీరు ముగ్గురూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, బాల న్యాయ చట్టంలోని సెక్షన్ 75, సమాచార సాంకేతిక చట్టంలోని సెక్షన్ 66-ఈతో పాటు చట్టంలోని ఇతర నిబంధనలను ఉల్లంఘించారని ప్రాథమిక ఆధారాలు లభించినందున ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆమె ఆదేశించారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 60,000	▲ 160
22 క్యారెట్లు	- 55,000	▲ 150
కిలో వెండి	- 80,000	▲ 500

బీజేపీకి జిట్టా రాజీనామా?

- ప్రియాంక గాంధీ సభలో కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీకి జిట్టా బాలకృష్ణారెడ్డి రాజీనామా చేసినట్టు తెలుస్తున్నది. ప్రియాంక గాంధీ సభలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఇప్పటిదాకా యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న కుంభం అనిల్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు జిట్టాకు లైన్ క్లియర్ అయినట్టు ప్రచారం జరుగుతున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న బండి సంజయ్‌ని పదవి నుంచి తప్పించడంపై జిట్టా బాలకృష్ణారెడ్డి తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. జిట్టా బాలకృష్ణారెడ్డి తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పనిచేశారు. భువనగిరి నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఇండిపెండెంట్‌గా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయారు.

వనమా ఎన్నిక చెల్లదు

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఈ పిటిషన్‌ను ఆమోదిస్తూ హైకోర్టు మంగళవారం కీలక తీర్పు చెప్పింది. ఎన్నికల అఫిడవిట్‌లో వాస్తవాలు దాచిపెట్టారని తేల్చింది. 2018 డిసెంబర్ 18 నుంచి ఎమ్మెల్యేగా జలగం వెంకట్రావు కొనసాగుతారని వెల్లడించింది. కొత్తగూడెం పీఎస్‌లో ఒక కేసు గురించి వనమా కావాలని వెల్లడించలేదు. పాల్వంచలోని 300 గజాల జాగాలోని ఇల్లు గురించి 2004 నుంచి వరసగా మూడు ఎన్నికల్లో చూపించారు. 2018 ఎన్నికల్లో చూపించలేదు. అందులో సగం స్థలం భార్య అంజలికి అమ్మినట్టు చెబుతున్నారు. మిగిలిన స్థలం నుంచి కూడా వనమా అఫిడవిట్‌లో పేర్కొనలేదు. అంజలి తన భార్య కాదని వనమా వాదించినప్పటికీ సేల్‌డీడ్‌లో 151 గజాల అమ్మకానికి సంబంధించిన సేల్‌డీడ్‌లో వనమా భార్యగా పేర్కొంటున్న అంజలి విక్రయించినట్టుగా రికార్డుల్లో ఉందని పిటిషన్ పేర్కొన్నారు. ఈ వివాదంలోకి వెళ్లడం లేదని, అయితే గత అఫిడవిట్లల్లోని స్థలం ఏమైందో తేల్చలేదని తప్పుపట్టింది. ఎన్నికల కేసులో సాక్ష్యం చెప్పడానికి కూడా వనమా రాలేదని తప్పుపట్టిది. 'ఎన్నికల అఫిడవిట్‌లో వాస్తవాలు దాచడం, ఆదాయ లెక్కలు చెప్పకపోవడం అవినీతి కిందకే వస్తుంది..' అని తీర్పు చెప్పింది

పీఎన్‌బీ 'అగ్రికల్చర్ కస్టమర్ మీట్'



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) నగరంలోని ఎన్ఐఎంఎస్ఎంఈలో అగ్రికల్చర్ కస్టమర్ మీట్‌ను ఏర్పాటుచేసింది. మంగళవారం జరిగిన ఈ సమావేశానికి సర్కిల్ హెడ్ ఎన్‌వీఎస్ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 100 మంది పైగా అధిక విలువ కలిగిన వ్యవసాయ రంగ ఔత్సాహికవేత్తలు, ఎస్‌హెచ్‌జీలు పాల్గొనగా.. రూ.7.50 కోట్ల విలువ చేసే రుణాలను మంజూరు చేశారు.

బీసీ విద్యార్థులకు కూడా ఫీజులు.. :గంగుల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రతిష్టాత్మక విద్యాలయాల్లో ప్రవేశం పొందిన బీసీ విద్యార్థులకు సంపూర్ణంగా పీజులు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని ఆయన ఆదేశించారు. వెనుకబడిన వర్గాలు అన్నిరంగాల్లో అభ్యున్నతి సాధించాలనే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన తెలిపారు. బీసీ విద్యార్థులు దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాలయాలైన ఐఐటీ, ఐఐఎం, సెంట్రల్ వర్సీటీలు సహా 200 కు పైగా సంస్థల్లో ప్రవేశం పొందారనీ, అలాంటి వారికి సంపూర్ణంగా ఫీజులను (ఆర్టీఎఫ్) చెల్లించేందుకు ప్రభుత్వం గతంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం ఉండేదనీ, ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి బీసీలకు అందజేయాలనే సీఎం ఆదేశం మేరకు అమలు చేస్తున్నామని తెలిపారు.

ఈ నిర్ణ యంతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10వేల మంది బీసీ విద్యార్థులకు లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. ఇందుకు అదనంగా ఏటా రూ. 150 కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తుందన్నారు. ఇప్పటికే యూఎస్, యూకే, ఆస్ట్రే లియా తది తర దేశాల్లో చదువుకునే విద్యార్థులకు అందిస్తున్న ఓవర్సీస్ స్కాలర్‌షిప్పుల తో పాటు ఫీజు రీయంబర్స్‌మెంట్ కూడా చెల్లిస్తున్నామని తెలిపారు.

నిజామాబాద్ అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కల్వకుంట్ల కవిత భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిజామాబాద్‌లోని ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్సీ కవిత పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ప్రజా ప్రతినిధులతో సమావేశమయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ మధుసూదనా చారి నేతృత్వంలో విశ్వ బ్రాహ్మణ సామాజికవర్గ పెద్దలలో మర్యాద పూర్వక భేటీ అయ్యారు. బోధన్ అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో సమావేశమయ్యారు. అనంతరం సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలతో మర్యాద పూర్వకంగా సమావేశమైన కవిత, మంత్రి కేటీఆర్ నిజామాబాద్ పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యేలు షకీల్, గణేష్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధు కవితను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

నిజామాబాద్ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

నిజామాబాద్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రభుత్వం నుంచి సాయం కోరుతూ తెలంగాణ ఆటో డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ప్రతినిధులు ఆమెను కలిసి వినతి పత్రం అందజేశారు. వారి వినతి పట్ల కవిత సానుకూలంగా స్పందించారు.

బ్యాంకుల ప్రయివేటీకరణ ఆపండి

బ్యాంక్ బచావో దేశ్ బచావో మంచ్ డిమాండ్

- ప్రభుత్వ బ్యాంకులను శత్రువులుగా చూస్తున్నారు
- లాభాలు ఆర్జిస్తున్నా ప్రయివేటుకా..?

కేంద్రంపై బ్యాంక్ నేతల ఆగ్రహం



కొల్‌కతా: దేశంలోని సామాన్య ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు బ్యాంకుల ప్రయివేటీకరణకు స్వస్తి చెప్పాలని బ్యాంక్ బచావో దేశ్ బచావో మంచ్ డిమాండ్ చేసింది. కొల్‌కతా యూనివర్సిటీ ఇన్‌స్టిట్యూట్ హాలులో సోమవారం జరిగిన సదస్సులో వక్తలు ప్రసంగిస్తూ ఎట్టి పరిస్థితుల లోనూ బ్యాంకుల ప్రయివేటీకరణను అనుమతించబోమని స్పష్టం చేశారు. ఆర్థికంగా విఫలమైన సంస్థలకు చేయూత అందించాలని, ప్రభుత్వ రంగంలోని పారిశ్రామిక యూనిట్లను మరింత అభివృద్ధి చేయాలని వారు కోరారు. బ్యాంకుల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజల మద్దతు కోరతామని చెప్పారు. 'ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేసి పారిశ్రామికవేత్తల ప్రయోజనాలు కాపాడాలని చూడకూడదు. రుణ బకాయిలన్నింటినీ కేంద్రమే వసూలు చేయాలి. రుణాల ఎగవేతదారులు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాలి' అని వారు తెలిపారు.

సదస్సు అనంతరం బ్యాంక్ బచావో దేశ్ బచావో కమిటీ జాయింట్ కన్వీనర్ సౌమ్యా దత్తా విలేకరులతో మాట్లాడుతూ బ్యాంకుల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తాము ఏకమయ్యామని చెప్పారు. మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడడమే తమ లక్ష్యమని అన్నారు. 'బ్యాంకులలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య క్రమేపీ తగ్గిపోయింది. పదవీవిరమణ చేసిన కొంతమంది ఉద్యోగులనే మళ్లీ తాత్కాలికంగా విధులలోకి తీసుకుంటున్నారు. దేశవ్యాప్తంగా బ్యాంకులలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. కాంట్రాక్ట్ కార్మికులు ఊడవడం, తుడవడం, ఇతర విధులు నిర్వర్తిస్తున్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందాలంటే కేంద్ర ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా ఖాళీలను భర్తీ చేయాలి' అని కోరారు.

అంతకుముందు సదస్సులో ఆమె ప్రసంగిస్తూ ప్రభుత్వ రంగంలోని బ్యాంకులు, సంస్థలను ప్రయివేటు వ్యక్తుల చేతిలో పెట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని విమర్శించారు. దీనివల్ల దేశ ఆర్థిక పునాది దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ బ్యాంకుల వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు.

మంచ్ జాయింట్ కన్వీనర్ బిశ్వరంజన్ రాయ్ మాట్లాడుతూ వ్యవసాయం నుండి మైనింగ్ వరకూ, చిన్న తరహా పరిశ్రమలు, విద్యార్థుల నుంచి పేదల వరకూ అందరికీ సులభ పద్ధతిలో ప్రభుత్వ రంగ బ్యాంకులు రుణాలు అందిస్తున్నాయని చెప్పారు. దీనిని ప్రయివేటు బ్యాంకుల నుంచి ఆశించలేమని అన్నారు. సామాజిక భద్రత, ప్రభుత్వ పథకాలను సర్కారు బ్యాంకులే అమలు చేస్తాయని వివరించారు. అలాంటి ప్రభుత్వ రంగ బ్యాంకులను కేంద్రం శత్రువుల మాదిరిగా చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంకులను కూడా ప్రయివేటు వ్యక్తుల చేతిలో పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. తమ ఆందోళనకు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని కోరారు.

పీఎస్‌యూల కారణంగానే దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నదని ప్రధాని చెబుతుంటారని, అయితే అలాంటి వాటిని ప్రయివేటీకరించి నాశనం చేస్తున్నారని సంచార్ నిగమ్ పెన్షనర్ల సంక్షేమ సంఘం సంయుక్త ప్రధాన కార్యదర్శి దిలీప్ సాహా విమర్శించారు. ప్రజలు కష్టపడి దాచుకున్న సొమ్ముకు భద్రత లేకుండా పోతుందని అంటూ ఈ పరిస్థితి మారాలని అన్నారు.

ఈ సదస్సుకు వివిధ బ్యాంక్ సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, తాత్కాలిక కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాల నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. బెఫీ ప్రధాన కార్యదర్శి దెబాశిష్ బసు చౌదరి, అఖిలభారత బ్యాంక్ అధికారుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సంజయ్ దాస్, డీవైఎఫ్ఐ నాయకుడు వాజిద్ హుస్సేన్, ఎస్ఎఫ్ఐ నాయకుడు దెబానిల్ పాల్, కాంగ్రెస్ నాయకుడు అశుతోష్ ఛటర్జీ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్ష...

న్యూఢిల్లీ : 2005లో బాంబే ఐఐటీలో విజయ్ నూకల అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఉదంతం నేపథ్యంలో 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రిక ఓ నివేదికను ప్రచురించింది. ఉన్నత విద్యా సంస్థలలో కుల వివక్ష ఎలా జడలు విప్పుతోందో ఆ నివేదిక బట్టబయలు చేసింది. విజయ్ ఆత్మహత్య ఉదంతం తర్వాత ఆధునిక భారతావని వదనంపై ఏర్పడిన గాయాలు పెద్దవై పోతూనే ఉన్నాయి. ఐఐటీ బాంబేలోనే దర్శన్ సోలంకి అనే దళిత విద్యార్థి జీవితం విషాదాంతం కావడం వ్యవస్థ వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది. ఐఐటీలు, ఐఐఎంలు వంటి ఉన్నత విద్యా సంస్థలు ఒకప్పుడు విద్యార్థులకు స్వర్గధామంలా కన్పించేవి. వాటిలో సీటు దొరికితే చాలు... చిరకాల స్వప్నాలను సాకారం చేసుకోవచ్చునని వారు ఆశించేవారు. కానీ ఇప్పుడో? ఆ సంస్థలలో అంతా అనిశ్చితి...భయానక వాతావరణం. ముఖ్యంగా దళిత విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ చదువులు కొనసాగించాల్సి వస్తోంది.

2014-2021 మధ్యకాలంలో ఐఐటీలు, ఐఐఎంలు, ఐఐఎస్సీలు, ఇతర కేంద్ర యూనివర్సిటీలు వంటి ఉన్నత విద్యా సంస్థలలో చదువుతున్న 122 మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడ్డారని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2021లో లోక్‌సభకు తెలిపింది. వీరిలో సగం మంది దళిత బిడ్డలే. విద్యాలయాలలో ప్రవేశించిన కుల రక్కసి కోరలలో చిక్కి వీరంతా బలయ్యారు. కుల పక్షపాతం అనేది క్యాన్సర్‌లా వ్యాపించి సరస్వతీ మందిరాలను దహించివేస్తోంది.

అనికెత్ అంభోర్ నుండి దర్శన్ సోలంకీ వరకూ అందరూ ఈ వివక్షకు గురై ప్రాణా లు విడిచిన వారే. విద్యా సంస్థల నుండి కుల భూతా న్ని తరిమేయడంలో వ్యవస్థ వైఫల్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. ఫలితంగా ఎందరో విద్యార్థుల మేథస్సు ఎవరికీ పనికిరాకుండా పోతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచంలో ప్రతి 40 సెకన్లకు ఒకరు చొప్పున ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఈ బలవన్మరణాల వెనుక అన్నీ కన్నీటి కథలే...వ్యథలే. వీరిని కాపాడుకోవడంలో సమాజం దారుణంగా విఫలమవుతోంది.

ఆ వర్సిటీల తీరే వేరు

ఐఐటీలతో పోలిస్తే హార్వర్డ్ యూనివర్సిటీ, జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్సిటీలు విద్యార్థుల ఆత్మహత్యలను నివారించడంలో ఎంతో ముందడుగు వేశాయి. ఈ రెండు విశ్వవిద్యాలయాలు విద్యార్థుల మానసిక ఆరోగ్య అంశాలకు పెద్ద పీట వేశాయి. తమ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా నిరోధించాయి. విద్యార్థుల బాగోగులు చూసే విషయంలో వీటికి మంచి పేరుంది. ఐఐటీలలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంటోంది. అక్కడ విద్యార్థుల బాగోగులను పట్టించుకునే వారే ఉండరు. అసలు అధ్యాపకులకే ఆ సోయి ఉండదు. హార్వర్డ్, జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్సిటీలలో విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం వర్క్‌షాపులు, పలు కార్యక్ర మాలు నిర్వహిస్తారు. స్వేచ్ఛగా చర్చించుకునేందుకు అవకాశం ఇస్తారు. అవసరమైన విద్యార్థులకు మద్దతు ఇస్తూ ప్రోత్సహిస్తారు. కౌన్సిలింగ్ ఇవ్వడం, మానసిక నిపుణులతో మాట్లాడించడం వంటి సమగ్ర ఆరోగ్య సేవలు అందిస్తారు.

ఐఐటీలలో ఇలాంటివి మచ్చుకైనా కానరావు. సవాళ్లు ఎదురైనప్పుడు వాటిని ఎదుర్కొనేందుకు విద్యార్థులకు అవసరమైన మద్దతు ఆ సంస్థలతో లభించదు. హార్వర్డ్, జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్సిటీలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుంటే ఐఐటీలు కూడా విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించే అవకాశం ఉంటుంది. తద్వారా వారిలో మనోధైర్యాన్ని నింపి ఆత్మహత్య ప్రయత్నాల నుండి వారిని దూరం చేయవచ్చు.

మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై ఎలక్షన్ పిటిషన్ విచారణ

నవతెలంగాణ-హైదరాబాద్

తన ఎన్నికపై సవాల్ చేసిన పిటిషన్‌ను కొట్టేయాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వేసిన మధ్యంతర అభ్యర్థన పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టు తిరస్కరించింది. విచారణ జరుపుతామని స్పష్టం చేసింది. 2018లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచాక ఆయన మంత్రి అయ్యారు. ఆ ఎన్నికల అఫిడవిట్ సమర్పించాక దానిని తిరిగి తీసుకుని మార్పులు చేర్పులు చేశారనీ, ఇది చట్ట వ్యతిరేకమని పేర్కొంటూ రాఘవేంద్రరాజు ఎన్నికల పిటిషన్‌ను దాఖలు చేశారు. దీనిని జస్టిస్ లక్ష్మణ్ విచారణ చేపట్టి శ్రీనివాస్ గౌడ్ లేవనెత్తిన సాంకేతిక అంశాలు చెల్లవని తేల్చారు. ఎన్నికలు జరిగిన 45 రోజుల్లోగా ఎన్నిక చెల్లదని పిటిషన్ దాఖలు చేయాలన్న వాదనను సుప్రీంకోర్ట సైతం తోసిపుచ్చిందని గుర్తు చేశారు. రాఘవేంద్రరాజు దాఖలు చేసిన మెయిన్ పిటిషన్‌పై విచారణ చేపడతామని స్పష్టం చేశారు.

దేశ రక్షణే మా లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

గాయాన్ని నయం చేయడానికి, ప్రతి మహిళ, చిన్నారుల కన్నీరు తుడిచేందుకు మా కూటమి ఇండియా ఉంది. ప్రజలందరిలో ప్రేమ, శాంతిని, తిరిగి తీసుకువస్తాం. మణిపూర్‌లో భారతదేశ ఆత్మను పునర్నిర్మిస్తాం " అని ట్వీట్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తున్నది...

- భారత ఆహార సంస్థతోనే సమస్యలు...:

రైస్ మిల్లర్స్ అసోసియేషన్

నవతెలంగాణ బ్యూరో -హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం తమకు అన్ని విధాల సహకరిస్తున్నదనీ, అయితే భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)తోనే సమస్యలొస్తున్నాయని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ విమర్శించింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు గంపా నాగేందర్ మాట్లాడారు. రాష్ట్రంలో 110 లక్షల టన్నుల ధాన్యం రైస్ మిల్లుల్లో ఉందనీ, ఈ క్రమంలో రాబోయే పంటను ఎక్కడ నిల్వ చేసుకోవాలనే దానిపై ఇప్పటికే పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ ను కలిసినట్టు తెలిపారు. కొత్తగా వచ్చే పంటను స్థలాభావం వల్ల అన్‌లోడ్ చేసుకోవడానికి వారం రోజులు పడుతుందనీ, కేంద్ర ప్రభుత్వమే స్థలం చూపించాలని కోరారు. రబీ ధాన్యంపై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. పరిశ్రమలో చాలా సమస్యలున్నాయనీ, అసత్యా ప్రచారాలు, అపోహలను నమ్మవద్దని కోరారు. రాష్ట్రంలో 3 వేల మిల్లర్లలో ఎక్కడో ఒక దగ్గర జరిగేదాన్ని మొత్తానికి ఆపాదించడం సరికాదని తెలిపారు. యాసంగిలో 50 శాతం ధాన్యం నూకలవుతుందని వివరించారు. నూకల నష్టాన్ని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే భారత ఆహార సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.1,400 కోట్లు రావాల్సి ఉందని తెలిపారు. రాష్ట్రంలో ధాన్యం ఎక్కువగా పండుతుందనీ, వర్షాలు ఎక్కువగా రావడంతో ధాన్యం తడిచిందనీ, ముందు అనుకున్న దాని కన్నా బియ్యం తక్కువగా వస్తున్నాయని తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని ఇస్తే తమకు ఎక్కువ ధాన్యం ఇచ్చే అవసరం లేదని తెలిపారు. గతంలో టన్నుకు 67 కిలోలు వస్తే, తడిచిన తర్వాత 60 కిలోలు మాత్రమే వస్తుందని చెప్పారు. వారు ఎదుర్కొంటున్న సమస్యల తో పాటు ప్రభుత్వం నుంచి సాయం కోరుతూ తెలంగాణ ఆటో డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ప్రతినిధులు కవితని కలిసి వినతి పత్రం అందజేశారు. వారి వినతి పట్ల కవిత సానుకూలంగా స్పందించారు.

ముందుగానే హామీ తీసుకోండి

న్యూఢిల్లీ : 2015లో ఎదురైన 'అవార్డ్ వాపసీ' చేదు అనుభవం భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసేందుకు ప్రభుత్వానికి పార్లమెంటరీ కమిటీ కొన్ని సూచనలు చేసింది. రాజకీయ కారణాలతో నిరసన తెలుపుతూ ఏ దశలోనూ తమకు ఇచ్చిన అవార్డులను వాపసు ఇవ్వబోమని అవార్డు గ్రహీతల నుంచి ముందుగానే లిఖితపూర్వక హామీ పొందాలని సిఫార్సు చేసింది. కర్నాటకకు చెందిన ప్రముఖ రచయిత ఎంఎం కాల్‌బర్గీ దారుణ హత్యను నిరసిస్తూ తమకు ఇచ్చిన అవార్డులను వాపసు చేస్తున్నామని ఆ సందర్భం లో 39 మంది రచయితలు సాహిత్య అకాడమీకి తెలియజేసిన విషయం విదితమే. దీనిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీని (రవాణా, టూరిజం, సంస్కృతి) ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సోమవారం పార్లమెంట్ ఉభయసభలకు తన నివేదికను అందజేసింది. 'అవార్డులను వాపసు చేయడం సరైన చర్య కాదు. ఇతర అవార్డు గ్రహీతల విజయాలను ఇది తక్కువ చేసి చూపుతుంది. అంతేకాక అవార్డుల పేరు ప్రతిష్టలపై కూడా ప్రభావం పడుతుంది. రాజకీయ అంశాలకు, సాంస్కృతిక వ్యవహారాలకు సంబంధం లేదు. అకాడమీ ఓ స్వతంత్ర సంస్థ. అవార్డు ఎప్పుడు ఇచ్చినా దానిని అందుకునే వారి అనుమతి తప్పనిసరి. దీనివల్ల రాజకీయ కారణాలతో దానిని వాపసు చేయడం జరగదు. అలా వెనక్కి ఇవ్వడం దేశానికి అవమానకరం. వాపసు ఇవ్వబోమని హామీ పొందకుండా అవార్డులు ఇవ్వకూడదు. ఒకవేళ అవార్డును వెనక్కి ఇస్తే భవిష్యత్తులో వారి పేరును అవార్డు కోసం పరిశీలించకూడదు' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయి రెడ్డి నేతృత్వంలోని కమిటీ సూచించింది. ఈ కమిటీలో 10 మంది రాజ్యసభ, 31 మంది లోక్‌సభ ఎంపీలు సభ్యులుగా ఉన్నారు.

కాగా అలాంటి హామీ ఏదీ ముందుగా పొందనవసరం లేదని ఒక సభ్యుడు అభిప్రాయపడ్డారు. మనది ప్రజాస్వామ్య దేశమని, రాజ్యాంగం ప్రతి పౌరుడికి భావ ప్రకటనా స్వేచ్ఛను కల్పించిందని, అవార్డును వాపసు చేయడం కేవలం నిరసనలో భాగమేనని ఆయన తెలిపారు. మరో సభ్యుడు కూడా ఆయనతో ఏకీభవించారు.

ఫీవర్ ఫియర్..!

(మొదటిపేజీ తరువాయి)

నాలుగు ఏరియా ఆస్పత్రులకు రోజుకు 400 వరకు ఓపీ ఉంటుంది. యూపీహెచ్‌సీలకు సాధారణ రోజుల్లో 50 వరకు ఓపీ ఉండగా.. ప్రస్తుతం 100కు పైగా ఉంటుంది. ఈ ఓపీల్లో సగం వరకు సీజనల్ వ్యాధుల బారిన పడిన వారే ఉంటున్నట్టు వైద్యులు చెబుతున్నారు. వారం రోజులుగా వాతావరణ మార్పులతో ఈ పరిస్థితి ఏర్పడినట్టు వైద్యులు చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మూడేండ్లుగా మలేరియా కేసులు పెద్దగా నమోదు కాలేదు. డెంగ్యూ కేసులు ఏటా వస్తున్నాయి. 2021లో 4 వేలు, 2022లో మరో నాలుగు వేల డెంగ్యూ కేసులు వెలుగు చూశాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు దాదాపు 500కు పైగా కేసులు బయట పడ్డాయి. రెండు, మూడు నెలల్లో కేసులు మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచిస్తున్నారు.

పాత రోగులు.. కొత్త రోగులు..

రోగుల తాకిడి ఎక్కువగా ఉన్న ఆస్పత్రులకు వచ్చే వారిలో ఇది వరకు డాక్టర్లను సంప్రదించి మరోసారి చూపించుకునేందుకు వచ్చే కేసులు కూడా ఉంటున్నాయి. కొత్తగా ఓపీకి వచ్చేవారి వివరాలు నమోదు చేసి, డాక్టర్లను సంప్రదించే వరకు గంటల సమయం పడుతోంది. దీంతో పేషెంట్లు లైన్‌లో గంటల కొద్దీ నిలబడాల్సి వస్తుండటంతో మొదటిసారి ఓపీ కోసం వచ్చిన వారికి ఆలస్యమవుతోంది. పాత రోగులు, కొత్త రోగులు కలిసి వస్తుండటంతో ఆస్పత్రుల ఓపీ విభాగాలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.

నాలుగు రోజుల మెడిసిన్

జ్వరం, దగ్గు, నీరసం, జలుబు, ఒంటి నొప్పులు లాంటి లక్షణాలతో ఆస్పత్రులకు వచ్చే పేషెంట్లకు వైద్యులు మొదట నాలుగు రోజులకు సరిపడా మెడిసిన్ రాసిస్తున్నారు. తగ్గకుంటే మరోసారి రావాలని సూచిస్తున్నారు. రెండోసారి వస్తే టెస్టులకు రెఫర్ చేస్తున్నారు. బ్లడ్ శాంపిల్స్ సేకరించి తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్లకు పంపుతున్నారు. రోగుల సంఖ్య పెరుగుతుండటంతో ఈ శాంపిల్స్ ఫలితాలు రావడానికి దాదాపు 24 గంటల వరకు సమయం పడుతోంది.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతాయి. కలుషిత నీరు, ఫుడ్‌కు దూరంగా ఉండాలి. కాచి చల్లార్చిన నీటినే తాగాలి. వేడి ఆహారం తీసుకోవాలి. వాతావరణంలో మార్పులు, కలుషిత నీటితో వాంతులు, విరేచనాలు, డయేరియా బారిన పడే ప్రమాదం ఉంటుంది. వరదలు తగ్గాక దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, కలరా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ జాగ్రత్తలు తీసుకుంటే రోగాల బారినపడకుండా ఉండొచ్చు.

దాక్టర్ రాజారావు, సూపరింటెండెంట్, గాంధీ ఆస్పత్రి

అమరుల యాదిలో.. సామాజిక చైతన్య యాత్ర

- ఆగస్టు 2 నుంచి 18 వరకు
- పోస్టర్‌ను ఆవిష్కరించిన కేజీకేఎస్ నేతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర నిర్వహించనున్నట్టు తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం(కేజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. అగస్టు రెండున బొల్లగాని పుల్లయ్య 35 వ వర్ధంతి నుంచి 18 న సర్వాయి పాపన్న 373 వ జయంతి వరకు సామాజిక చైతన్య యాత్ర 'అమరుల యాదిలో' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభలు, సమావేశాలు జరిపి, అమరుల త్యాగాలను నేటి సమాజానికి తెలుపుతామనీ, కల్లుగీత వృత్తిలో ఉపాధి - ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రచారం చేస్తామని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను గత 20 ఏండ్ల నుంచి నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఆగస్టు 2 నుంచి 18 వరకు 17 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా యాత్రలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన బొమ్మగాని ధర్మ భిక్షం, యస్ ఆర్ దాట్ల, తొట్ల మల్సూర్, దేశిని చిన్న మల్లయ్య, పెరుమాండ్ల జగన్నాధం, బొల్లగాని పుల్లయ్య, వర్దెల్లి బుచ్చి రాములు, బైరు మల్లయ్య తదితర సంఘ నాయకులను స్మరించుకుంటూ ఈ యాత్రలు సాగుతాయని పేర్కొన్నారు. సామాజిక సేవకులు, సంఘ సంస్కర్తలు పూలే, సావిత్రి బాయి పూలే, నారాయణ గురు, పెరియార్ రామస్వామి, సాహూ మహరాజ్, అంబేద్కర్ లాంటి మహానుబావుల జీవిత విశేషాలను నేటి తరానికి తెలియజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక, సేవా కార్య కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. గౌడ ఆత్మీయ సమ్మేళనంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనం, సేఫ్టీ మోకులు ఇవ్వాలనీ, వృత్తిదారులకు ఇస్తామన్న రూ. లక్ష ఆర్థిక సాయాన్ని గీత కార్మికులందరికీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ వాగ్దానాలు అమలు చేయకపోతే సెప్టెంబర్‌లో వేలాది మందితో హైదరాబాదులో ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లకొండ వెంకటేశ్వర్లు,బొలగాని జయరాములు,గోవింద్, గౌని వెంకన్న, బాల్నే వెంకటమల్లయ్య, వి వెంకటనర్సయ్య, పామనగుళ్ల అచ్చాలు, కార్యదర్శులు చౌగాని సీతరాములు, ఎస్ రమేష్‌గౌడ్, బండ కింది అరుణ్, గాలి అంజయ్య, మడ్డి అంజిబాబు, సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేశం అప్పు రూ.220.5 లక్షల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

సీపీఐ(ఎం) ఎంపీ ఎలమారం కరీం అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2016లో 36 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణకు నిర్ణయం తీసుకున్నామని, అందులో హెచ్‌పీసీఎల్, ఎయిర్ ఇండియా, డ్రెజ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటి పది సంస్థల ప్రయివేటీకరణ ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్, బీపీసీఎల్, ఐడీబీఐ బ్యాంక్, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సిఈఎల్ వంటి 26 ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ప్రకియ వివిధ దశల్లో ఉందని తెలిపారు.

బ్యాంకులకు రూ.5.71 లక్షల కోట్లు మొండి బకాయిలు

దేశంలో రూ.5.71 లక్షల కోట్లు మొండి బకాయిలు ఉన్నాయని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి భగవత్ కరడ్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. 2023 మార్చి 31 నాటికి దేశంలోని బ్యాంకులకు రూ.5,71,515 కోట్లు మొండి బకాయిలు ఉన్నాయని ఆర్‌బీఐ తెలిపినట్లు చెప్పారు.

ఎస్సీ, ఎస్టీలకు మినహా కుల గణన జరగలేదు

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జన గణనలో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) మినహా కులాల వారీగా జనాభాను కేంద్ర ప్రభుత్వం లెక్కించలేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు. లోక్‌సభలో ఒకప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రాబోయే జనాభా గణనలో కుల వివరాలను సేకరించాలని కొన్ని రాజకీయ పార్టీలు, కొన్ని సంఘాలు అభ్యర్థించాయని తెలిపారు.

'ఉపాధి' నిధుల విడుదలలో రూ.20,309 కోట్ల కోత

గత మూడేండ్లలో ఉపాధి హామీ నిధులు విడుదలలో రూ.20,309.2 కోట్లు కోత జరిగింది. ఈ మేరకు లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి ఇచ్చిన సమాధానంలో ఈ విషయం స్పష్టం అయింది. ఉపాధి హామీకి 2020-21లో రూ.1,11,170.86 కోట్ల నిధులు విడుదల అయితే, 2021-22 నాటికి రూ.98,467.85 కోట్లకు తగ్గిందని, 2022-23 నాటికి రూ.90,861.96 కోట్లకు తగ్గిందని తెలిపారు.

గత ఐదేండ్లలో దేశం అప్పులు

ఏడాది	కేంద్రం అప్పు (లక్షల కోట్లు)	రాష్ట్రాల అప్పు (లక్షల కోట్లు)	మొత్తం (లక్షల కోట్లు)
2018-19	రూ.93.3	రూ.47.9	రూ.133
2019-20	రూ.105.1	రూ.53.5	రూ.150.9
2020-21	రూ.121.9	రూ.61.6	రూ.174.1
2021-22	రూ.138.7	రూ.67.9	రూ.195.5
2022-23	రూ.155.6	రూ.76.1	రూ.220.5

ఇండియా కూటమిపై మోడీ విసుర్లు

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాని మోడీ చేరుకోగానే నేతలంతా చప్పట్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ప్రతిపక్షాల ఇండియా కూటమిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇండియా అని పేరు పెట్టుకొన్నంత మాత్రాన... ప్రతిపక్షాల తీరు మారుతుందా..? అని ప్రశ్నించారు. గతంలో ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్ వంటి వాటి పేర్లలో కూడా ఇండియా ఉందన్నారు. ఆఖరికి పీఎఫ్ఐ వంటి ఉగ్ర సంస్థల పేరులో కూడా ఇండియా ఉందన్నారు. ఇప్పటి వరకు ఇలాంటి దిశ, దశ లేని ప్రతిపక్షాన్ని చూడలేదన్నారు. కాగా.. ఈ సమావేశంలో మణిపూర్ హింస నేపథ్యంలో ప్రతిపక్షాల ఆందోళన, పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహాలపై బీజేపీ పార్లమెంటరీ పార్టీ చర్చించింది.

బడంగ్‌పేట్ నూతన కమిషనర్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీపై వచ్చిన నూతన కమిషనర్ సుమన్ రావును మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బీఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు ఎస్.అర్జున్,పి.శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, యాతం పవన్ కుమార్ యాదవ్‌లు కలిసి ఘన సన్మానం చేశారు. నాయకులు పి.ఆనంద్ రెడ్డి, సంరెడ్డి వెంకటరెడ్డి, బీ.జంగారెడ్డి, లిక్కీ కష్టా రెడ్డి, ఏ.బి.శ్రీనివాస్,ఈ.ఎల్.వి.అశోక్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పి.సుదర్శన్ రెడ్డి, మనోహర్, బాలు నాయక్,అర్.శ్రీనివాస్ రెడ్డి,ఎర్ర జైహింద్ తదితరులు ఉన్నారు.

ఎల్బీనగర్ ఏసీపీ జానకి రెడ్డికి శుభాకాంక్షలు



నవతెలంగాణ- చైతన్యపురి

ఎల్బీనగర్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన జానకి రెడ్డిని మంగళవారం అన్నపూర్ణ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మెన్ మంచుకొండ సురేందర్ గుప్త ఆధ్వర్యంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఇమ్మడి రమేష్ గుప్త, దేవాలయ చైర్మెన్ జగని రమేష్ గుప్తా, తెరేటపల్లి శ్రీనివాస్, మొరిశెట్టి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మణిపూర్ సీఎంను బర్తరఫ్ చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. అబ్బాస్
- పలు చోట్ల సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో నిరసనలు



నవతెలంగాణ-ధూల్ పేట్

మణిపూర్‌లో చోటు చేసుకున్న పరిణామాలకు ఆ ప్రభుత్వ కారణమని, వెంటనే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. అబ్బాస్ అన్నారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలని ఐ.యస్ సదన్ చౌరస్తాలో హైదరాబాద్ సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మం నిర్వహించారు. ఈ నిరసనలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మణిపూర్‌లో ఆదివాసీ గిరిజన మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించి, సామూహిక లైంగికదాడి చేసిన ఘటన దేశానికి తలవంపులు తెచ్చిందన్నారు. మణిపూర్ ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ నిస్సిగ్గుగా ఇలాంటి ఘటనలు వందల్లో జరిగాయని, అందుకే బయటికీ తెలియకుండా ఉండటానికే ఇంటర్నెట్ సేవలు నిలిపి వేశామని చెప్పడం ప్రజలను విస్మయానికి గురిచేస్తోం దన్నారు. ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ ను బర్తరఫ్ చేసి, రాష్ట్రంలో శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉంటే డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ, అభివృద్ధి పరుగులు పెడుతుందని చెప్పిన బీజేపీ మణిపూర్ ప్రజలను రెండూ వర్గాలుగా విభజించి, వారి మధ్య గొడవలు పెట్టిందన్నారు. ఆదివాసీలపై మారణకాండకు పూర్తి బాధ్యత బీజేపీ దే అన్నారు. సంఘ్ పరివారం విద్వేష రాజకీయాలను ప్రజలు అడ్డుకోవాలని, లేదంటే దేశంలో శాంతి, సామరస్యంతో ప్రజలు జీవించడం అసాధ్యం అవుతుందని గ్రహించాలని కోరారు. మణిపూర్ లాంటి పరిస్థితి దేశానికి రాకుండా ఉండాలంటే బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. విఠల్, పి.నాగేశ్వర్, ఎల్.కోటయ్య, జిల్లా నాయకులు బాలు నాయక్ , సత్తార్, లక్ష్మమ్మ, కిషన్, కష్ణ, జంగయ్య, అక్తర్ బీ, నసీర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సర్కారు అట్టర్ ఫ్లాప్ అనడానికి మణిపూర్‌లో జరిగిన ఘటనే ఉదాహరణ : చాడ వెంకట్‌రెడ్డి

హాయత్‌నగర్ : మణిపూర్‌లో జరుగుతున్న అమానుషమైన ఘటనలను నిరసిస్తూ సీపీఐ హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలు సంయుక్తంగా హయత్‌నగర్ బస్ డిపో జాతీయ రహదారి మీద మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి సి.పి.ఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రా చారి, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాది రెడ్డి లు హాజరై మాట్లాడారు. మణిపూర్‌లో లైంగికదాడులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం చోద్యం చూడడం సిగ్గుచేటన్నారు. ఆ రాష్టంలో ఇంటర్నెట్‌ను మూడు నెలలుగా బంద్ చేయడం, బయటి ప్రపంచానికి తెలియకుండా నివారించడం చేశారన్నారు. అయితే కోర్టు ద్వారా తిరిగి ఇంటర్నెట్‌ను కొనసా గించిన తరువాత బయటి ప్రపంచానికి ఈ ఘటన విషయం తెలియడంతో దేశం ఆట్టుడికి పోతొందన్నారు. భారత్ మాతా కీ జై అనే మనువాదలరా అక్కడ బట్టలు లేకుండా ఊరేగించింది మహిళను కాదు భారత్ మాతనన్నారు. ఇంకా ఆ రాష్ట ముఖ్యమంత్రి ని బర్తరఫ్ చేయకుండా, ప్రధాని సమాధానం చెప్పకుండా హెూంమంత్రితో మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వెంటనే మణిపూర్ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి డి.వేణుగోపాల్, హయాత్ నగర్ మండల సహాయ కార్యదర్శి అర్.సక్రు నాయక్, మహిళా సమాఖ్య నాయకులు నవనిత, అరుణ, సరిత, సుబద్ర, బి.ఓ.సి నాయకులు ప్రసాద్ వేషాల. నరసింహా కేతరాజు, నరసింహా, సుజాత, అరుణ, దేవమ్మ, కృష్ణ, నాగేష్, పార్టీ శ్రేణులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలి

చైతన్యపురి : మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మారణ హెూమంపై మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) సరూర్ నగర్ సర్కిల్ కార్యవర్గ సభ్యులు ఎం గోపి నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్‌కే పురం డివిజన్ ఎన్‌టీఆర్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సరూర్‌నగర్ సర్కిల్ కార్యదర్శి వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు కట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం, విదేశాలు తిరగడం చేశారే తప్ప మణిపూర్ రాష్ట్రంలో పర్యటించి శాంతిని నెలకొల్పలేకపో యారన్నారు. ప్రధాని ప్రారంభంలోనే స్పందించి ఉంటే ఇంతటి దారుణాలు జరిగేవి కావని తెలిపారు. పార్టీ సీనియర్ నాయ కులు కాళ్ళజంగయ్య, సీఐటీయూ నాయకులు వీరయ్య, యాదయ్య, రాజు, ఎండీ సలీమ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



మణిపూర్ ఘటన బాధ్యులను ఉరి తీయాలి

అబ్దుల్లాపూర్‌మెట్ : మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగికదాడి చేసిన దుండగులను ఉరి తీయాలని, అలాగే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలనే డిమాండ్‌తో అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నరసింహ మాట్లా డుతూ మహిళలపై లైంగికదాడికి పాల్పడిన దుండగులను వెంటనే బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై జరుగుతున్న లైంగికదాడులు రోజురోజుకు హెచ్చుమీరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల రక్షణ కోసం ఎన్ని చట్టాలు వచ్చిన వారిపై జరుగుతున్న భౌతిక దాడులను నిలవరించకపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) నాయకులు ప్రభాకర్, బిక్షపతి, లక్ష్మయ్య, నరసింహ, మల్లయ్య, శ్రీరాములు, అశోక్, స్వరూప, శోభా, జ్యోతి, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు





అంబులెన్స్ బోల్తా.. పేలిన ఆక్సిజన్ సిలిండర్లు

- సంఘటన స్థలంలోనే డ్రైవర్ మతి
- పాక్షికంగా దెబ్బతిన్న మూడు బిల్డింగులు



నవతెలంగాణ-వనస్థలిపురం

అంబులెన్స్ రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్ట డంతో అది బోల్తా పడి నిప్పులు చెలరేగాయి. ఈ క్రమంలో అంబులెన్స్‌లోని ఆక్సిజన్ సిలిండర్లు పేలి డ్రైవర్ అక్కడిక క్కడే మతిచెందాడు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి నేతత్వంలో ఎస్సై నర్సింగ్ రాథోడ్ తెలిపిన వివరాలు ప్రకారం ఎలిమినేడు చిట్యాల మండలానికి చెందిన డ్రైవర్ మహేష్ (35) ఏపీ 29 టీబీ 6979 నెంబర్ గల ప్రయివేటు అంబులెన్స్‌లో యశోద హాస్పిటల్ నుంచి ఓ రోగిని తీసుకొచ్చి ఇబ్రహీంపట్నంలో దింపాడు. తిరిగి నగరానికి వస్తుండగా మంగళవారం తెల్లవారుజా మున నాలుగు గంటలకు బి.యస్.రెడ్డి నగర్ చౌరస్తా వద్దకు రాగానే అంబులెన్స్ అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టింది. దాంతో అంబులెన్స్ బోల్తా పడి కింద నుంచి నిప్పులు చెలరేగాయి. ఈ క్రమంలో అంబులెన్స్‌లో ఉన్న రెండు ఆక్సిజన్ సిలిండర్లు పేలాయి. సమాచారం అందుకున్న వనస్థలిపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని డ్రైవర్‌ను అంబులెన్స్ నుంచి బయటికి తీసుకొస్తుండగా డ్రైవర్ మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆక్సిజన్ సిలిండర్లు పేలుడు ధాటికి చుట్టుపక్కల ఉన్న మూ డు బిల్డింగులు పాక్షికంగా దెబ్బతిన్నాయి.ఈ మేరకు పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

తెల్లవారుజామున కాబట్టే పెను ప్రమాదం తప్పింది

అంబులెన్స్‌లో ఉన్న రెండు ఆక్సిజన్ సిలిండర్లు నిప్పురవ్వలకు చెలరేగిన ఘటన పగటి పూట అయితే ఎంతోమందికి ప్రాణహాని జరిగేదని,తెల్లవారుజామును కాబట్టే ఎలాంటి హాని జరగలేదని స్థానికులు తెలిపారు. సిలిండర్లు పేలడంతో రోడ్డు పక్కన ఉన్న కారు, చుట్టుపక్కల ఉన్న మూడు బిల్డింగ్ అద్దాలు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు.

వివేకానందనగర్‌లో ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ -ఎల్‌బీనగర్

సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు గడ్డి అన్నారం డివిజన్‌లోని వివేకానంద నగర్ కాలనీ చుట్టు పక్కల ప్రాంతాల్లో వరదనీరు చేరింది. విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అర్ధరాత్రి మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్‌తో కలిసి ఆట్టి ప్రాం తాల్లో పర్యటించి తక్షణ సహాయ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో వేసిన పైప్ లైన్స్ బ్లాక్ కావడం వల్ల వివేకానందనగర్ ప్రాంతంలోని కొన్ని మార్గాలు జలమయం కావటంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించామన్నారు. ఎక్కడెక్కడ బ్లాక్ అయిందో గుర్తించి వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.దాదాపు ఎస్.ఎన్.డి.పీ.పనులు తుదిదశకు చేరుకున్నాయని తెలిపారు. ఈ పనులు పూర్తి అయితే వరద నీరు కాలనీకి రాదన్నారు. కార్యక్రమంలో రమణారెడ్డి, విక్కీ, శివరాం, నిఖిల్, వర్షిత్, సాయి,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిపై ఆరోపణలు చేస్తే సహించబోం

- పాఠశాలకు,కమ్యూనిటీ భవనానికి తేడా తెలియని వాళ్లు బీజేపీ నాయకులు
- బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



నవతెలంగాణ- చైతన్యపురి

విద్య అభివద్ధికి కషి చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి పై వ్యక్తిగత ఆరోపణలు చేస్తే సహించబోమని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అరవింద శర్మ, ఆర్కే పురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ లు అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ నాయకులు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికుల కోరిక మేరకు ఉర్దూ మీడియం పాఠశాలను గతంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఏర్పాటు చేయించారని తెలిపారు.ఉర్దూ మీడియం పాఠశాలపై అసత్యాలు ప్రచారం చేస్తూ, ఎక్కడా నయా పైసా పని చేయని బీజేపీ నేతలు అనవసరంగా విమర్శలు చేస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా ఉర్దూపై విషం చిమ్ముతూ,మైనార్టీలను విద్యను దూరం చేయటానికి ప్రయత్నిస్తున్న బీజేపీ నేతలా పాఠశాల గురించా మాట్లాడేది అని విమర్శించారు. పాఠశాలకు,కమ్యూనిటీ భవనానికి తేడా తెలియని మీరా 'సోయి' గురుంచి మాట్లాడేది అని అన్నారు. ప్రజల కోరిక మేరకు ఉర్దూ పాఠశాలను ఏర్పాటు చేస్తే మొదట్లో 15 మంది విద్యార్థులు, రెండో సంవత్సరంలో 30 మంది చేరగా,నేడు రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతతో 178 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు...అంటే ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలపై పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనంగా చెప్పవచ్చు అన్నారు. మూడేండ్ల వరకు ప్రయివేటు భవనంలో కొనసాగిన పాఠశాలకు నెల వారి అద్దె చెల్లించిన ఘనత మంత్రిదన్నారు. ఎన్నికలు వస్తున్నాయని నేడు కార్పొరేటర్ భర్తతో వచ్చి పచ్చి అబద్ధాలు మాట్లాడుతారా అని అన్నారు. 6 తరగతి గదులు,6 మరుగుదొడ్లకు సంభందించి 80 లక్షల పై చిలుకు నిధులు మంత్రి మంజూరు చేయిం చారని,30 లక్షలు ఫర్నిచర్, మరమ్మతులకు కేటాయిం చారని ఇవన్నీ పనులు చేతగాని మాటల నేతలకు కనిపించ వన్నారు. బిల్డింగ్ పనులు కొనసాగుతుంటే కనిపి స్తలేవా..చదువుకున్న వాళ్ళకే చదువు విలువ తెలుస్తుం దన్నారు. నాయకులు సాజీద్ ,దుబ్బాక శేఖర్, అల్లవుద్దీన్ పటేల్,గొడుగు శ్రీనివాస్, సిద్దగోని వెంకటేష్, మొహమ్మద్, రామాచారీ, షఫీ, రఫీక్, కొండ్ర శ్రీనివాస్, జగన్, రాములు, వేణు, పెంబర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజలకు సమస్య తలెత్తకుండా పరిష్కరించాలి



నవతెలంగాణ-సంతోష్ నగర్

ప్రజలకు సమస్య తలెత్తకుండా చూడాలని ఐ.ఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జగం శ్వేత మధుకర్ రెడ్డి అన్నారు. భారీ వర్షాల కారణంగా సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో నీళ్ల నిలిచిపోవడంతో కాలనీలో కార్పొరేటర్ మంగళవారం పర్యటించారు. ఎస్ఎన్‌డీపీ కాంట్రాక్ట్ , జీహెచ్ఎంసీ మాన్సూన్ అత్యవసర బందంతో, నీళ్ల నిలవకుండా పనులు చేయించారు. ఎప్పటికప్పుడు అధికారులు నీళ్ల నిలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ఆదేశించారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దష్టికి తీసుకురావాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కౌన్సిలర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ జన్మదిన వేడుకలను రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రీ లోని గుడిసెల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లక్ష్మణ్ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ త్రీ లోని గుడిసెల ప్రాంతాల్లో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. నిరుపేదల గుండెల్లో నిండు ప్రేమ ఉంటుం దని అభిప్రాయం వ్యక్తం చేశారు. పేదలందరికీ ఇండ్ల స్థలాలు దక్కేవరకు భూ పోరాటం మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పేదల సమస్యలు పరిష్కరించేందుకు సీపీఐ అండగా ఉంటుం దన్నారు. హక్కుల సాధనలో మహిళలు మరింత సంఘ టితంగా ఉద్యమంచాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, భూదాన్ బోర్డు సభ్యులు సైదులు, సీపీఐ నాయకులు కేతరాజు నరసింహ, మహిళా నాయ కురాలు దేవమ్మ, యువజన నాయకులుపాల్గొన్నారు.

మణిపూర్‌లో హింసకు పాల్పడిన దుండగులను శిక్షించాలి



నవతెలంగాణ-తుర్కయాంజల్

మణిపూర్ లో హింసకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనలపై మంగళవారం తుర్కయంజాల్ చౌరస్తా సాగర్ రహదారిపైన సీపీఐ(ఎం), సీపీఐల ఆధ్వర్యంలో నిర్వసన ప్రదర్శన నిర్వహించి, అనంతరం తుర్కయంజాల్ కూడలిలో సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు డి. కిషన్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్యలు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసలకు ఆ రాష్ట్ర బీజేపీ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్, కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ లే కారణమని అన్నారు. హింసను కేంద్ర ప్రభుత్వం అదుపు చేయకపోవడం చూస్తూ ఉంటే కేంద్రమే హింసను ప్రోత్సహిస్తున్నట్టుగా ఉందనిపిస్తుందన్నారు. కేవలం 32 లక్షలు జనాభా గల మణిపూర్ రాష్ట్రంలో హింసను అదుపు చేయలేని బీజేపీ ప్రభుత్వం ఇంత పెద్ద జనాభా గల దేశంలో ఏదైనా హింస జరుగుతే నియంత్రించలేదన్నారు. సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు జె.ఆశీర్వాదం, యం. సత్యనారాయణ, ఎన్ యాదగిరి, పి.జంగయ్య, మాధవరెడ్డి, కష్ణ, డి.శివ ప్రసాద్, లక్ పతి, గువ్వల రాజు, భాస్కర్, పల్లపు శివకుమార్, గోవర్ధన్, కృష్ణ ఆనంద్, పి.శ్రీను సీఐటీయూ నాయకులు మస్కు.సంజీవ, ధర్మారెడ్డి, బీరప్ప, మహిళా సంఘం నాయకురాలు మస్కు జ్యోతి, కమలి తదితరులు పాల్గొన్నారు.

వరుద నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల కాలనీలకు చేరుకునే వరుద నీటి సమస్య పరిష్కారం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావుకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ సింగిల్ విండో చైర్మెన్ కొలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడంగ్ పేట్ మున్సి పల్ కార్పొరేషన్ పరిధిలో వరద ముంపును నివారించటం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 17,13,1,4 డివిజన్లతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పలు కాలనీలలో వరుద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొ రేషన్‌లో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామిడి శేకర్ రెడ్డి, పి.నారాయణ,జి. లక్ష్మినారాయణ, కుంటి భాస్కర్, మంగపతి నాయక్ , సామ బాల్ రెడ్డి ,అర్.మహేందర్ రెడ్డి, ఎం.ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని కలెక్టర్‌కు మేయర్ వినతి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అభివద్ధి కోసం ప్రకటించిన రూ.50 కోట్ల రూపాయల నిధులను ఎస్ ఎన్ డి పి. వరుద కాల్వల నిర్మాణ పనులకు కేటాయించాలని కోరుతూ మంగళవారం రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.హరీష్‌ను బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో కలిసి వినతి పత్రాన్ని అంద చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ అబివద్ధికి జిల్లా కలెక్టర్ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గట్టు బాలక్రిష్ణ, సుబాన్ యాదవ్ తదితరులు ఉన్నారు.

భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి
- అధికారులతో మంత్రి సమీక్ష

నవతెలంగాణ-బడంగ్‌పేట్

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళ వారం సెక్రటేరియట్ లో విద్యా శాఖ మంత్రి కార్యాలయంలో జల్‌పల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ చైర్మెన్ అబ్దుల్లా సాది,వైస్ చైర్మెన్ యూసుఫ్ పటేల్, కమిషనర్ వసంత, డీఈఈ వెంకన్న, ఏఈ.ఆయేషాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జల్ పల్లి మున్సిపాలిటీలో అభివద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. నిధులు మంజూరైన పనుల పట్ల అధికారులు అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలన్నారు. ఇక





జల్‌పల్లి మున్సిపాల్టీ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కాలనీలలో పాదయాత్రలు చేసి జల్ పల్లి మున్సిపాల్టీలో జరుగుతున్న అభివృద్ధి పనులను తీరును, కాలనీలో నెలకొన్న సమస్యలను తన దష్టికి తీసుకు రావాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో కౌన్సిలర్ శంషుద్దీన్, పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ బిన్ ఖలీఫా, వెంకన్న, అయేషా తదితరులు ఉన్నారు.

చైతన్యపురి : ఆర్కేపురం, సరూర్‌నగర్ డివిజన్‌లలో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే చేపట్టాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులకు సూచించారు. సెక్రటేరియట్ లోని మంత్రి చాంబర్‌లో జీహెచ్ఎంసీ అధికారులు, డివిజన్ నాయకులతో అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి కోసం మంజూరైన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకొని పనులు వేగవంతంగా నడిచే విధంగా కృషి చేయాలని సూచించారు. ఎల్బీనగర్ జోనల్ కమిష నర్ పంకజ, జోనల్ సూపరెంటెంట్ ఇంజనీర్ అశోక్ రెడ్డి, తహసిల్దార్ జయశ్రీ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లు అరవింద్ శర్మ, బేర బాల కిషన్,ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, అంకిరెడ్డి, దయాకర్ రెడ్డి, న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, సాజీద్, కొంద్ర శ్రీనివాస్, శ్రీమన్నారాయణ పెంబర్తి శ్రీనివాస్, కంచర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు


బడంగ్‌పేట్ : రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని గ్రహించి వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నారని మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరామ కాలనీలో వివిధ పార్టీలకు చెందిన 90 మంది కురువ సంఘం కుటుంబ సభ్యులు, జల్ పల్లి మాజీ సర్పంచ్, ప్రస్తుత మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సూరెడ్డి కష్టారెడ్డి, జల్ పల్లి మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్ ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కురువ సంఘ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మహేశ్వరం అభివృద్ధి మంత్రి సబితా ఇంద్రారెడ్డితోనే సాధ్యమని భావించి పార్టీలో చేరామని తెలిపారు. ముఖ్యంగా కుల సంఘాలకు భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించినందుకు మంత్రికి ధన్య వాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని, పార్టీలో పని చేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర మన్నారు. జల్ పల్లి మున్సిపల్ సీనియర్ నాయకులు సూరెడ్డి సత్తిరెడ్డి, దూడల శ్రీధర్ గౌడ్ వివిధ పార్టీల నాయకులు,



బోసేట్టి లక్ష్మణ్ సాగర్‌కు గద్దె విజయనేత నివాళ్లు

నవతెలంగాణ-వనస్థలిపురం

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్ తండ్రి బోసేట్టి లక్ష్మణ్ సాగర్ రెండు రోజుల క్రితం మరణించడంతో విషయం తెలుసు కున్న బి.యస్.రెడ్డి నగర్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్, టీడీపీ డివిజన్ ప్రెసిడెంట్ గద్దె విజయ్ నేత మంగళవారం వారి నివాసం కి వెళ్లి చిత్రపటానికి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



నాగోల్ నూతన పోలీస్ స్టేషన్‌లో సీఐ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న వెంకటేశ్వర్లు మంగళవారం హైదరాబాద్‌లోని నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస గుప్త శ్రీ వెంకటేశ్వర్లును శాలువతో సన్మానించారు.



నవతెలంగాణ-నాగోల్

15వ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని వినతి



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని 15వ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని డివిజన్ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ కమిషనర్‌ను కోరారు. మంగళవారం బోడుప్పల్ నగర కార్యాలయంలో కమిషనర్ వేణుగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందించి డివిజన్ పరిధిలోని సమస్యలను వివరించారు. చెంగిచెర్ల ప్రధాన రహదారి నుంచి టెలిఫోన్ కాలనీ మీదుగా హై టెన్షన్ వైర్ల కింద బోడుప్పల్,బొల్లిగూడెం 60 ఫీట్ల రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-బోడుప్పల్

నూతనంగా ఓటు హక్కు పొందిన వారు ఓటు ఎలా వేయాలనే అంశంపై అవగాహన కలిగి ఉండాలని బోడుప్పల్ నగర కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం బోడుప్పల్ నగర సంస్థ కార్యాలయం ఆవరణలో నూతన ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ద్వారా ఓటు ఎలా వినియోగించుకోవాలనే అంశంపై మేడిపల్లి నాయబ్ తహశీల్దార్ రాధిక, జూనియర్ అసిస్టెంట్ ఎం.వనీత ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, మేనేజర్ మంజూలత, అధికారులు, సిబ్బంది, నగర పాలక ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి

- ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి
- సమస్య పరిష్కారానికి పాదయాత్ర



నవతెలంగాణ-ఉప్పల్

వర్షాకాలం దృష్ట్యా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టిన పాదయాత్ర 16వ రోజుకు చేరింది. మంగళవారం రామంతపూర్ లోని ఇందిరానగర్ డీమార్ట్, నెహ్రూనగర్ ప్రాంతాల్లో ఆయన పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా ఎప్పటికప్పుడూ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రామంతపూర్ డివిజన్‌లోని ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే వెంటనే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, లేతకుల రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

చిన్న చెరువును రక్షించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్‌లోని చిన్న చెరువును పరిరక్షించాలని, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డికి సీపీఐ(ఎం) స్థానిక కార్యదర్శి ఎర్రం శ్రీనివాస్ మంగళవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడు తూ.. చెరువులో ఉన్న ఓపెన్ జిమ్‌ను జీహెచ్ఎంసీ అధికారుల పర్యవేక్షణలో బాగు చేయాలని కోరారు. రామంతపూర్‌లో ఉండే ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులకు ఆట స్థలం లేకపోవడం వల్ల వారు ఆటలకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు. చెరువులో ఉన్న స్థలం కబ్జాకు గురికాకుండా ఆట స్థలంగా మార్చాలన్నారు. ఆటస్థలంగా మారిస్తే విద్యార్థులతో పాటు రామంతపూర్ ప్రజలకు గ్రౌండ్ అందుబాటులో ఉంటుందన్నారు. పై విషయాలపై ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు.

పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి



- పీఆర్టీయూ టీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్

నవతెలంగాణ-కీసర

పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని పీఆర్టీయూ టీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్ అన్నారు. పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కీసర మండలం, నాగారంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రామేశ్వర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పాటుపడే సంఘం పీఆర్టీయూ టీఎస్ మాత్రమే అన్నారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయడంతో పాటు నూతన పీఆర్సీ, ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్‌లో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పీఆర్టీయూ టీఎస్ సంఘం కేవలం ఉపాధ్యాయుల ప్రేమ, అభిమానంతో మాత్రమే ఒక పెద్ద సంఘంగా ఉందన్నారు. ఆ సంఘానికి బలం సభ్యత్వం మాత్రమే అన్నారు. ఈ సందర్భంగా అందరూ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కీసర మండల అధ్యక్షులు పాండురంగ విఠల్, ప్రధాన కార్యద ర్శి చీర యాదగిరి, రాష్ట్ర బాధ్యులు వెంకటేశం, శ్రీనివా స్, కృష్ణ సాగర్‌రెడ్డి, జిల్లా బాధ్యులు రజినీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, వెంకట్రామిరెడ్డి, రాజేష్, వెంకటేష్, శివ కుమార్, మండల బాధ్యులు బాలకృష్ణ, సుధాకర్, శ్రీకాంత్ ఆయా పాఠశాలల హెచ్ఎంలు పమీళ, వెంకట్రామిరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనులను పరిశీలించిన బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ మల్లికార్జున నగర్‌లో సీసీ రోడ్లు, మంచినీటి పైపులైన్ పనులను చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్ మంగళవారం పరిశీలించారు. చిల్కానగర్ కాలనీ వాసుల అభ్యర్థన మేరకు స్వల్ప వ్యవధిలోనే ఓఆర్ఆర్ ఫేజ్-2 మంచినీటి పైప్‌లైన్ శాంక్షన్ చేయించిన కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్‌ను మల్లికార్జున్ నగర్ వాసులు సత్కరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ముందుండి పని పనిచేస్తున్నామని తెలిపారు. డివిజన్ సమగ్ర అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, నారాయణరెడ్డి, ఉపేందర్, సుందర్, అశోక్‌చారి మహేందర్ తదితరులున్నారు.

జర్నలిస్టుల సమస్యలపై సీఎం కేసీఆర్ మనసు మారాలి



- టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యదర్శి డీ.వెంకట్ రాంరెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సమస్యలపై సీఎం కేసీఆర్ మనసు మారాలని టీయూడబ్ల్యూజే, ఐజేయూ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డీ.వెంకట్ రాంరెడ్డి అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ పిలుపులోతో మంగళవారం పోస్టుకార్డు ఉద్యమాన్ని మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కల్యారి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి చిర్ర శ్రీధర్ రెడ్డి ల అధ్వర్యంలో బోడుప్పల్ నగర పాలక సంస్థ పోస్టాఫీసు కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలి స్టుల సమస్యలను పరిష్కరిస్తామని బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిందన్నారు. జర్నలిస్టులకు ఇండ్లు, ఆరోగ్య భద్రతా కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని గురు చేశారు. ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేండ్లు అయినా నేటికీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాలేదని వాపోయారు. సమస్యలను పరిష్కరించకపోతే దశల వారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి ఎస్.రాములు యాదవ్, ముఖ్య సలహా దారు వీఎస్ఎన్ రెడ్డి, కో ఆర్డీనేటర్ ఎన్.అంజన్ కుమార్, ఉపాధ్యక్షులు ఆర్.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి వి.సుందర్ తదితరులున్నారు.

రైతులు ఉద్యానవన పంటలపై అవగాహన పెంచుకోవాలి

- ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

రైతులు ఉద్యావన పంటలప అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ప్రతాపసింగారం గ్రామంలోని రైతు వేదికలో ఉద్యానవన పంటలపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి రైతూ ఉద్యానవన పంటలపై అవగాహన పెంచుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. ఉద్యాన పంటలను సాగు చేస్తే ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగు సదుర్శన్ రెడి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి బాసిత్, మండల రైతు సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి గ్రామ సర్పంచ్ శివశంకర్, ఏఈవో జగదీష్, సహకార బ్యాంకు వైస్ చైర్మెన్ బద్దం అనంతరెడ్డి, గ్రామ రైతుబంధు అధ్యక్షలు, పంచాయతీ సెక్రటరీలు ఉన్నారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి

- సీపీఐ, సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్‌రావు, కే.రవి



నవతెలంగాణ-కాప్రా

మణిపూర్‌లో 78రోజులుగా జరుగుతున్న అల్లర్లను కట్టడి చేసి శాంతిని నెలకొల్పాలని సీపీఐ, సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎస్.శంకర్‌రావు, కే.రవి అన్నారు. లేని యెడల ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉప్పల్ ఈసీఐఎల్ క్రాస్ రోడ్ కూడలి వద్ద మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలని నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణిపూర్‌లో నెలకొన్న సంక్షోభం రాజకీయ సమస్య అని అన్నారు. అందువల్ల పరిష్కారం కూడా రాజకీయంగానే చేయాలని డిమాండ్ చేశారు. తక్షణం హింసను ఆపి శాంతిని నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం అనుసరించిన రాజకీయాల విధానాలతోనే హింస జరుగుతుందన్నారు. మణిపూర్ నిర్వాసితులకు ప్రత్యేక ప్యాకేజీని తక్షణం మంజూరు చేయాలన్నారు. టెర్రరిస్టు చర్యలకు పాల్పడుతున్న బీజేపీ అల్లరి మూకలను ఉరి తీయాలన్నారు. మణిపూర్‌లో డబుల్ ఇంజన్ సర్కారు ఏమైందని ప్రశ్నించారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటే ప్రజల మధ్య చిచ్చుపెట్టడమేనా అని దుయ్యబట్టారు. ఎన్నికల్లో ప్రయోజనం పొందేంద ుకు బీజేపీ ఇలాంటి ఘటనలకు పాల్పడుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వంపై మణిపూర్ ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయా రని అన్నారు. ఇప్పటికైనా ప్రజల మధ్య వైరుధ్యాలను, విద్వేషాలను రూపుమాపాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు శాంతి, సౌభ్రాతృత్వాన్ని కలిగి ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ శాంతి దూతగా చెప్పుకునే నరేంద్ర మోడీ మణిపూర్‌లో శాంతిని నెలకొల్పడానికి ఎందుకు ప్రయత్నాలు చేయడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్యప్రసా ద్, డీహెచ్‌పీఎస్ నాయకులు లక్ష్మీనారాయణ, సీపీఐ(ఎం) సభ్యులు యాదగిరి, పిబి చారి ఉన్నీకృష్ణ, శోభారాణి ఏఐటీయూసీ సీనియర్ నేతలు స్వామి దాస్, కుమార్, సాంబశివరావు ఉన్నారు.



మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలి

బోడుప్పల్‌లో..

మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో వద్ద నిరసన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి ఆర్. కిషన్ మాట్లాడు తూ.. మణిపూర్‌లో కుకీ జాతికి చెందిన మహిళలను నగ్నంగా బహిరంగ ప్రదర్శన చేయడం బాధాకరమని వాపోయారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత జెండాను తొలిసారిగా ఎగరవేసిన ప్రాంతంలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె.లక్ష్మి, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే. ప్రమీళ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ.అన్వర్, మేడిపల్లి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సీ.హెచ్. మాధవి, జ్యోతి పాల్గొన్నారు.

ఘట్కేసర్‌లో..

మణిపూర్ ఘటనను నిరసిస్తూ ఘట్కేసర్‌లో సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీల ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా నాయకులు జయచంద్ర, మండల కార్యదర్శి ఈశ్వర్, సోమన్న, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు చింతల యాదయ్య నార్కెట్‌పల్లి సబితా హాజర య్యారు. అనంతరం వారు మాట్లాడుతూ..మణిపూర్‌లో దేశ ప్రజలంతా సిగ్గుపడే ఘటన చోటు చేసుకున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కుకీకి తెగకు చెందిన మహిళలను నగ్నంగా ఊరేగిస్తుంటే పోలీసులు, ప్రభుత్వం ఏం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ ఘటనపై దేశం అంతా అల్లకలోకం అవుతుంటే మోడీ, మణిపూర్ సీఎం వీరేంద్ర సింగ్ స్పందించకపోవడం విడ్డూరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను ఉరిశిక్ష తీయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయపోతే సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీల ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



మహిళలు 'ఆరోగ్య మహిళా'ను వినియోగించుకోవాలి

- జిల్లా వైద్య అధికారి పుట్ల శ్రీనివాస్
- ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-ఉప్పల్/సిటీబ్యూరో

మహిళలు 'ఆరోగ్య మహిళా' కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు. మంగళవారం ఉప్పల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన 'ఆరోగ్య మహిళా' కార్యక్రమం నిర్వహణ, మహిళలకు చేసిన ఏర్పాట్లను పరిశీలించి హాస్పిటల్ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు మార్గదర్శకంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని విప్లవాత్మక పథకాలను తెలంగాణలో ప్రవేశపెట్టినట్టు తెలిపారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు, ప్రతి మహిళ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో వారు ప్రధానంగా ఎదుర్కొనే రక్త పరీక్ష నుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ వరకు.. మొత్తం ఎనిమిది వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఆరోగ్య సమస్యలకి ప్రత్యేకంగా 'ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా' కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 30 ప్రాథమిక/పట్టణ కేంద్రాలు, బస్తీ దవాఖానల్లో మహిళా వైద్యాధికారిణి ద్వారా వైద్య సేవలు అందిస్తున్నాం అని తెలిపారు. సాధారణంగా మహిళలు ఎదుర్కొనే ఎనిమిది రుగ్మతలకు సంబంధించి స్క్రీనింగ్, పరీక్షలు, చికిత్స, ప్రస్తుతం క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతోపాటు ప్రాథమిక పరీక్షలైన యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్, బరువు పెరగడం, తగ్గడం, రుతుస్రావ సమస్యలు, ఎనీమియా, పీసీవోడీ తదితర పరీక్షలు చేస్తున్నట్టు తెలిపారు. ఇవే కాకుండా అవసరం మేరకు మైక్రో న్యూట్రియెంట్ డెఫిషియెన్సీ, వెయిట్ మేనేజ్‌మెంట్, సెక్సువల్ ట్రాన్స్‌మిటెడ్ మేనేజ్‌మెంట్, ఇన్‌ఫెర్టిలిటీ మేనేజ్‌మెంట్, మెనోపాజ్ మేనేజ్‌మెంట్, థైరాయిడ్, విటమిన్ డీ-3, బీ-12 తదితర వాటిని ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా స్క్రీనింగ్ చేయనున్నట్టు చెప్పారు. జిల్లాలోని ప్రతి మహిళా ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

వీఆర్‌ఏ వ్యవస్థ సర్దుబాటు వెనుక సర్కార్ కుట్ర

- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రెవెన్యూ వ్యవస్థకు రెండు కండ్ల లాగ ఉన్న వీఆర్‌ఓ, వీఆర్‌ఏ వ్యవస్థను సీఎం కేసీఆర్ కుట్ర పూర్వకంగానే తొలగించారని, వీఆర్‌ఏలను తొలగించడం వల్ల గ్రామాల్లో భూ సమస్యలు విపరీతంగా పెరిగిపోతాయాన్ని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వీఆర్‌వో, వీఆర్‌ఏ వ్యవస్థను సీఎం కేసీఆర్ తొలగించి భూ మాఫియాకు తెరలేపారన్నారు. వీఆర్‌వో, వీఆర్‌ఏ వ్యవస్థల సర్దుబాటు వెనుక రాష్ట్ర సర్కార్ పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. ప్రభుత్వ భూములకు, చెరువు శిఖం భూములకు, భూ సమస్యల పరిరక్షణ కోసం కీలకంగా పని చేస్తున్న వీఆర్‌ఏలను తొలగించి ఇరిగేషన్, ఇతర శాఖలకు మార్చడం వల్ల రెవెన్యూ వ్యవస్థలో గందరగోళం నెలకొందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే సహజ సిద్ధంగా ఉన్న చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయన్నారు. గ్రామాల్లో ఓటర్ ఐడీ, సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు చేరవేసే విధంగా ఉండే వీఆర్‌ఏలను ఇతర శాఖలకు సర్దుబాటు చేయడం వల్ల, గ్రామాల్లో భూ సమస్యలు తెలుసుకోవడం ఉన్నత స్థాయి రెవెన్యూ శాఖ అధికారులకు ఇబ్బందికరంగా మారుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను గాలికి వదిలేసిందన్నారు. వీఆర్‌వో, వీఆర్‌ఏ స్థానాలల్లో ప్రత్యామ్నాయ అధికార యంత్రాంగాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని, లేకపోతే రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, వాగులు కబ్జాలకు గురవుతుయన్నారు. లేదంటే ప్రజా పార్టీ ఆధ్వర్యంలో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

రవీందర్‌రెడ్డిని పరామర్శించిన సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండలం జగన్ గూడ గ్రామానికి చెందిన మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్, మాజీ ఎంపీటీసీ ఇర్రి రవీందర్‌రెడ్డి మాతృమూర్తి శ్రీమతి జానమ్మ మంగళ వారం తెల్లవారుజామున మృతి చెందారు. సమాచారం అందుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి జగన్‌గూడలోని రవీందర్‌రెడ్డి నివాసానికి వెళ్లి వారి మాతృమూర్తి జానమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మూడు చింతలపల్లి మండల అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, శామీర్‌పేట మండల అధ్యక్షుడు యాప్కి శంకర్‌గౌడ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మూడు చింతలపల్లి మండల వైస్ ఎంపీపీ మంద శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ అఖిలేష్ రెడ్డి, శామీర్ పేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, నాయకులు వీరారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ప్రహ్లాద్ ,లాల్ గడి మలక్ పేట శంకర్, కొండ నరసింహులు, తాండూరి నరసింహులు, నవీన్ చారి గ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల సాగుపై అవగాహన



నవతెలంగాణ-శామీర్‌పేట

పండ్ల తోటల సాగులో అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ డాక్టర్ రామిడి మధుకర్‌రెడ్డి రైతులకు సూచించారు.మండలంలోని అలియాబాద్, మలకపేట గ్రామాల రైతు వేదికలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి రమేష్ ఎన్ఆర్ఈజీఎస్, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పండ్ల తోటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవోతో కలిసి మాట్లాడుతూ.. పండ్ల తోటలు సాగుకు ఎన్ఆర్ఈజీఎస్, ఉద్యానవన శాఖ 100% వంద శాతం రాయితీ ఇస్తుందన్నారు. 31జులై 2023 చివరి తేదీ అని ఎస్సీ, ఎస్టీ, చిన్నకారు, సన్నకారు రైతులు అర్హులని తెలిపారు. పొలంలో నీటివసతి ఉన్న రైతు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాసుపుస్త, బ్యాంకు ఖాతా పాసు పుస్తకం జిరాక్స్, ఉపాధిహామీ జాబు కార్డు, మూడు పాసుపోర్ట్ సైజ్4 ఫోటోలు ఏఈవో, పంచాయతీ కార్యదర్శికి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ డాక్టర్ రామిడి మధుకర్ రెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు కంఠం కృష్ణారెడ్డి, ఎంపీవో మంగతాయారు, సర్పంచ్ వనజా శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు హరిశంకర్, రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీలోని 15 వార్డు ఈస్ట్ గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న తుకారాం అనారోగ్యంతో చనిపోయాడు. విషయం తెలుసుకున్న కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల కోసం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు.


ఉచిత బస్ పాసులు పంపిణీ



నవతెలంగాణ-శామీర్‌పేట

తూంకుంట మున్సిపాల్టీ దేవర్ యాంజల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు స్వరూపారాణి ఆధ్వర్యంలో హకీంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ భవభూతి సిబ్బందితో కలిసి మంగళవారం విద్యార్థులకు ఉచిత బస్ పాసులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూంకుంట మున్సిపల్ వైస్ చైర్మెన్ శ్రీ వాణీ వీరారెడ్డి, కౌన్సిలర్ పి.నర్సింగ్‌రావుగౌడ్ హాజరై బస్ పాసులు అందజేశారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజ శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, ఆర్టీసీ సిబ్బంది రమణ, సీఆర్పీ శ్రీశైలం, వెంకట్‌స్వామి, గోపు శ్రీనివాస్ ఉన్నారు.

లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షురాలిగా రమాదేవి ఎన్నిక



నవతెలంగాణ-కాప్రా

లయన్స్ క్లబ్ ఆఫ్ కమలానగర్ నూతన అధ్యక్షురాలిగా రమాదేవి ఎన్నికయ్యారు. కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో కార్యాలయంలో మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ వి.ప్రకాష్‌రావు, పి.సూర్యనారాయణ, ప్రెసిడెంట్ మల్క రమాదేవి, సెక్రటరీ షరీఫ్, సుధాకర్‌రెడ్డి, పావనీరెడ్డి, రూపారెడ్డి తదితరులున్నారు.

బాలికతో అసభ్య ప్రవర్తన.. వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-కీసర

బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కీసర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకటయ్య తెలిపారు. చీర్యాల గ్రామంలో నివసించే ఆనంద్ మెడికల్ షాప్ నడుపుకుంటు జీవనం సాగిస్తున్నాడు. ఓ బాలికతో అతను అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆమె కుటుంబ సభ్యులు 100 డయల్‌చేసి పోలీసులకు సమాచారం అందించారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు ఐపీసీసెక్షన్ 354డి కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.



ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని ఆయన నివాసంలో కాప్రా సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ ముకుందారెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ ఉన్నారు. -నవతెలంగాణ-కాప్రా

పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేస్తాం..



- మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముందుచూపు, పట్టుదలతో మూసాపేట్ డివిజన్ స్నేహపురి కాలనీలో జరుగుతున్న, నాలా స్లాబ్ పనులను మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా నాలా స్లాబ్ పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, పనుల్లో వేగం పెంచి స్థానికులకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. నెల రోజుల్లో స్నేహపురి కాలనీలో నాలా స్లాబ్ పనులను పూర్తి చేసి, స్థానికులకు ఇబ్బంది లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు వినోద్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్, ఎ.ఈ రంజిత్ పాల్గొన్నారు.

మరమ్మతుల పనులు వేగవంతంగా చేయండి



- కార్పొరేటర్ రావుల శేషగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్, మహదేవపురం జే బ్లాక్ పరిధిలో దేవేందర్ నగర్‌కు వెళ్లే రహదారి రోడ్డు మరమ్మత్తు పనులను ప్రజలు ఇబ్బందులు పడకుండా వేగవంతంగా చేయాలని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధికారులకు... కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు మంగళ వారం అధికారులు స్థానికులతో కలిసి ఆయన ఆ ప్రాంతాన్ని పర్యటించారు. వర్షాకాల ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్య తతో కూడిన పనులు పట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, జగదీష్ రెడ్డి, మధు, నరసింహ, గజేందర్, అంబాదాస్, రాజు, శ్రీకాంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో జలమండలి భేష్



- ఐ.ఎస్.ఒ ధ్రువపత్రం పునరుద్ధరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మహానగర వాసులకు తాగునీరు సరఫరా చేస్తూ సేవలందిస్తున్న జలమండలికి మరో ఘనత దక్కింది. తాగునీటి సరఫరాలో పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలకు ఐఎస్‌వో-9001:2015 ధ్రువపత్రం మరోసారి లభించింది. ఈ ధ్రువీకరణను మరో 3 ఏండ్లు పొడిగిస్తున్నట్టు జియో టెక్ గ్లోబల్ సర్టిఫికెట్ ప్రయివేటు లిమిటెడ్ ప్రతినిధులు ప్రకటించారు.

2017లో మొదటిసారి...

జలమండలికి ఐఎస్‌వో ధ్రువపత్రం మొదటి సారి 2017, జులైలో రాగా, దాని కాలపరిమితి 2020 జులై వరకు ఉండేది. తర్వాత దాన్ని 2023 జులై వరకు మరోసారి పొడిగించారు. అయితే తాజాగా దాన్ని మూడోసారి మూడేండ్ల వరకు పునరుద్ధించారు. 2026 జులై వరకు ఇది వర్తించనుంది. జలమండలి నదుల నుంచి నీటిని సేకరించిన మొదలు వినియోగదారులకు సరఫరా చేసే వరకు అంటే నిల్వ చేయడం, శుద్ధి ప్రక్రియ, క్లోరినేషన్, పంపింగ్, ట్రాన్స్ మిషన్, డిస్ట్రిబ్యూషన్, మొదలగు వాటిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నందుకు ఈ ధ్రువపత్రాన్ని అందజేశారు.

సుదూర ప్రాంతాల నుంచి భారీ పైపు లైన్ల ద్వారా నీటి సరఫరా..

నగర వాసుల దాహార్తిని తీర్చడానికి జలమండలి సుదూర ప్రాంతాల నుంచి భారీ పైపు లైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తుంది. ఇటు నాగార్జున సాగర్ కృష్ణా నది, అటు ఎల్లంపల్లి జలాశయం నుంచి గోదావరి నదితో పాటు సింగూరు, మంజీర, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి నీటిని సేకరిస్తుంది. ఈ నీటిని ఆయా ప్రాంతాల్లోని రిజర్వాయర్లలో నిల్వ ఉంచి తాగునీటి శుద్ధి కేంద్రాల్లో శుద్ధి చేసి, ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన ప్రమాణాలకు అనుగుణంగా క్లోరిన్ మోతాదు కలిపిన అనంతరం ప్రజలకు అందిస్తుంది.

మూడంచెల క్లోరినేషన్ ప్రక్రియ

నీటి సరఫరాలో జలమండలి ఇప్పటికే మూడంచెల క్లోరినేషన్ ప్రక్రియ పద్ధతిని అవలంబిస్తుంది. మొదటి దశలో నీటి శుద్ధి కేంద్రాల (డబ్ల్యూటీపీ) వద్ద, రెండో దశలో మెయిన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల (ఎంబీఆర్) వద్ద, చివరగా సర్వీస్ రిజర్వాయర్ల వద్ద బూస్టర్ క్లోరినేషన్ ప్రక్రియ జరుగుతుంది. దీంతో పాటు ప్రజలకు సరఫరా అవుతున్న నీటిలో కచ్చితంగా 0.5 పీపీఎం క్లోరిన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటుంది. నగర ప్రజలకు శుద్ధమైన నీరు అందించేందుకు ఇండియన్ స్టాండర్డ్ (ఐఎస్ - 10500-2012) ప్రమాణాల్ని పాటిస్తూ శాస్త్రీయంగా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలనూ తీసుకుంటుంది.

ప్రత్యేకంగా అభినందించిన ఎండీ

ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఈ ధ్రువీకరణ పత్రాన్ని టెక్నికల్ డైరెక్టర్ పి.రవికుమార్, ట్రాన్స్ మిషన్ సీజీఎం దశరథ్ రెడ్డి ఎండీ దానకిశోర్‌కు మంగళవారం అందించారు. ఐఎస్‌వో ధృవీకరణ పొడిగింపు పట్ల ఎండీ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నందుకు జలమండలి ఉద్యోగులు, సిబ్బందిని ఆయన అభినందించారు. మరింత ఉత్సాహంగా పని చేసేందుకు ఇలాంటి ప్రోత్సహకాలు ఎంతో ఉపయోగపడాయ ని ఎండీ తెలిపారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలి

- సీపీఐ(ఎం), సీపీఐ మండల కార్యదర్శులు కీలుకాని లక్ష్మణ్, ఉమామహేష్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మణిపూర్ రాష్ట్రంలో గత 83 రోజులుగా మారణ హోమం జరుగుతున్నదని, వందల మంది ఆదివాసి తెగలు, ఇతర ప్రజలు హత్యలకు గురిచేస్తూ మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ సామూహిక అత్యాచారానికి పాల్పడుతున్న మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెంటనే మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం), సీపీఐ మండల కార్యదర్శులు కీలుకాని లక్ష్మణ్ ,ఉమా మహేష్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీ ఎం, సీపీఐ రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, హత్యలు, లైంగిక దాడులు వ్యతిరేకిస్తూ మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ... జీడిమెట్ల పోస్ట్ ఆఫీస్ నుండి షాపూర్ నగర్ రైతు బజార్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో వందల కొద్దీ హత్యలు, మహిళలపై లైంగికదాడులు జరుగుతున్నందున ఇంటర్నెట్ సేవలు నిలిపివేయాల్సి వచ్చిందని స్వయాన ఆ రాష్ట్ర ము ఖ్యమంత్రి వ్యాఖ్యానించడం ఆ రాష్ట్ర బీజేపీ పాలన వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. మణిపూర్ రాష్ట్రంలో వందల కొద్ది ఘటనలు జరిగాయని ఆ ఘటనలో అనేక మంది లైంగికదాడులకు గురయ్యారని సాక్షాత్తు రాష్ట్ర ము ఖ్యమంత్రి ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. ప్రధాని ప్రా రంభంలోనే స్పందించి ఉంటే ఇంతటి దారుణాలు వందల కొద్ది మరణాలు, మహిళలపై సామూహిక లైంగికదాడులు జ రిగేవి కావన్నారు. కుకీ గిరిజన తెగకు సంబంధించిన ఒకరిని తల నరికి తడకకు వేలాడదీశారంటే ఆ రాష్ట్రంలో ఎంతటి భయాందోళన వాతావరణం ఉందో అర్థమ వుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రక్షణ కోసం పని చేసిన ఒక సైనికుడి భార్యని తన కండ్లముందే బట్టలూడదీసి నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేయడం భారతమాత సిగ్గుతో తలదించుకునే విధంగా ఉన్నదని ఆ వేదన వ్యక్తం చేశారు. దేశంలో బీజేపీ అనుసరిస్తున్న విద్వే ష, మతోన్మాద విధ్వంసకర విధానాలకు మణిపూర్ మార ణ హోమం ఒక ఉదాహరణ మాత్రమేనని అన్నారు. సైన్యం, కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు దేవదానం, జాకీర్, నర్సింహులు, తిమ్మప్ప, షఫీ, సీపీఐ నాయకులు శ్రీనివాస్, వెంకటేష్, రాము,సుంకిరెడ్డి పాల్గొన్నారు.

బాలానగర్: కూకట్‌పల్లి నియోజకవర్గ వామపక్ష కమిటీల ఆధ్వర్యంలో వై జంక్షన్ ప్రాంతంలో ర్యాలీ నిర్వహించి మణిపూర్ రాష్ట్రాన్ని కాపాడాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వామపక్ష పార్టీల నేతలు మాట్లాడుతూ మణిపూర్‌ని అగ్ని గుండంలా రాష్ట్ర బీజేపీ ప్రభుత్వం మార్చిందని, అక్కడ మహిళకు, ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 3నెలలుగా రెండు తెగల మధ్య ఘర్షణలు జరుగుతున్న చోద్యం చూస్తూ ప్రభుత్వ దుర్మార్గపు పాలనలా వ్యవరించడం బాధాకరమని, రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేసి, రాష్ట్రపతి పాలనను విధించి శాంతి భద్రతలను కాపాడాలన్నారు. మణిపూర్ రాష్ట్రంలోని అటవీ వనరులతో పాటు, ఖనిజ సంపదలను అదాని, అంబానీలకు కట్టబెట్టేందుకే బీజేపీ రెచ్చగొడుతోందన్నారు. ఇలాంటి ఘర్షణలతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెపుతారని అన్నారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు బిఎస్ సుదర్శన్, సీపీఐ సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి, జి.కృష్ణ, సీపీఐ(ఎం) నాయకులు ఐలాపురం రాజశేఖర్, శంకర్, కృష్ణ నాయక్, రాజు, డేవిడ్ పాల్గొన్నారు.



పరిశుభ్రత లక్ష్యంగా గుడ్ మార్నింగ్ కాలని



- దొడ్ల రామకృష్ణ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా గుడ్ మార్నింగ్ ఆల్విన్ కాలనీ మూడవ విడత కార్యక్రమంలో భాగంగా, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ మంగళవారం ఉదయం, ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ నగర్, ఫేస్ 2లో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా వీధులలో చెత్త వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలనే ముఖ్య ఉద్దేశంతో, గుడ్ మార్నింగ్ ఆల్విన్ కాలనీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నా రు. దత్తాత్రేయ నగర్ ఫేస్ 2 కాలనీలో కొన్నిచోట్ల మ్యాన్ హోల్ మూతలు మార్చవలసి ఉన్నాయని, వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. కాలనీలో కొంతమేర (5 మీటర్లు) డ్రయినేజీ లైన్ కలవవలసిన విషయాన్ని, చుట్టుపక్కల ఎత్తు ప్రాంతాలలో ఉన్న కాలనీల నుండి వచ్చిన వర్షపు నీరు దత్తత్రయ కాలనీలోని ఒక వీధిలో నిల్వ ఉంటున్న సమస్యను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌ల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, వెంకటేష్, వాలి నాగేశ్వరరావు, ఉమేష్, సంతోష్ బిరాదర్, పెంటయ్య, భాస్కర్, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా మట్టి కుప్పలు



- ఇండ్లలోనికి ప్రవేశిస్తున్న వర్షపు నీరు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్‌లో పోచమ్మ టెంపుల్ సమీపంలో గత రెండు నెలల క్రితం తీసిన మట్టి కుప్పను ఇప్పటివరకు తీయకపోవడంతో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షపు నీరు నిలిచి, రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దాంతో వాహనదారులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇండ్లలోనికి సైతం వర్షపు నీరు ప్రవేశిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి మట్టి కుప్పను తీసివేయాలని కోరారు.

కాలనీ నేస్తం.. కాంగ్రెస్ హస్తం



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజవర్గంలో గౌతమ్ నగర్ డివిజన్‌లోని జ్యోతి న గర్ చౌరస్తా నుండి కాలనీ నేస్తం- కాంగ్రెస్ హస్తం అనే నినాదంతో మ ంగళవారం నాడు మేడ్చల్ మల్కాజి గిరి డీసీసీ అధ్యక్షులు శ్రీధర్ పర్యటనను ప్రారంభించారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కాలనీలో ఉన్న సమస్యలను ఇంటింటికి వెళ్లి తెలుసుకున్నారు. అధికారంలోకి రాగానే 500/-లకే వంట గ్యాస్, వృద్ధులకు పెన్షన్ రూ. 4000, ఆరోగ్య శ్రీ రూ. 5 లక్షలకు పెంపు, ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సాయం, రూ. 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, జీవన్ రెడ్డి, షేక్, హరి శంకర్, జానయ్య, సతీష్, ఫరీద్, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివరాత్రి యాదగిరి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు, జగద్గిరిగుట్ట జేఏసీ అధ్యక్షులు, చైతన్య కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు, చైతన్య విద్యానికేతన్ గ్రూప్ సంస్థల పాఠశాలల చైర్మెన్, కరెస్పాండెంట్ శివరాత్రి యాదగిరి జన్మదిన వేడుకలు మంగళవారం జగదిరిగుట్ట డివిజన్ పరిధిలో మగ్దూం నగర్‌లోని చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో కుటుంబ సభ్యులు, ట్రస్మా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రాంగణంలో పలువురు శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, మేడ్చల్, కుత్బుల్లాపూర్ ట్రస్మ ప్రతినిధులు, శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఇంతటి పండుగ వాతావరణంలో జన్మదిన వేడుకలు జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ట్రస్మ అధ్యక్షురాలు అల్వాల వనజ అశోక్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చారి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు ఛాయా, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు ఎండి. షేక్ మదర్, సంయుక్త కార్యదర్శి పి.సత్తయ్య, ఉప్పల్ మండల ట్రస్మ అధ్యక్షులు డాక్టర్. సతీష్, పీఆర్ఎస్ మేడపల్లి మండల ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వరద నీరు రోడ్లపై నిలవకుండా చర్యలు



- కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

వరద నీరు రోడ్లపై నిలవకుండా చర్యలు తీసుకోవాలని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అధికారులకు సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జానకి రామ టవర్స్ ప్రహరీ గోడ కూలడంతో మంగళవారం ఘటన స్థలానికి వెళ్లి అపార్ట్మెంట్స్ వాసులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటికి రావొద్దన్నారు. అలీ తలాబ్ చెరువు నుండి దిగువకు నీరు వెళ్లే తూము కాలువ పైప్ లైన్ నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి, ప్రహరీ గోడ నిర్మించి అపార్ట్ మెంట్ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. ముంపు ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి గాని, కార్పొరేటర్ కార్యాలయం దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్ అపార్ట్‌మెంట్ వాసులు హరి సురేష్ బాబు, కోటేశ్వరరావు, శ్రీనివాస్, వెంకట్ కృష్ణ, ఆదినారాయణ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పీవీఎన్ కాలనిలో రూ.22 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు మంగళవారం కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్‌తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, బద్దం పరశురాం రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి, డీవీజీ సతిష్ కుమార్, గుండా నిరంజన్, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో గురువుల పాత్ర మరువలేనిది



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సమాజంలో గురువుల పాత్ర మరువలేనిదని పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్, చెన్నారెడ్డి నగర్‌లో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు కల్పన రెడ్డి జన్మదినం పురస్కరించుకొని స్థానిక పంచశీల ఫౌండేషన్, సాయి గణేష్ ఉత్సవ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాలలో చిన్నారి బాల, బాలికల మధ్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ప్రధానో పాధ్యాయురాలు కల్పనా రెడ్డిని ఆయా కమిటీల ప్రతినిధులు శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు రాజేశ్వర్ మాట్లాడుతూ కల్పన రెడ్డి చిన్న పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ జిల్లా, జాతీయ స్థాయిలో ఉత్తమ పాఠశాలగా పేరు తేవడం ఈ ప్రాంతా ని కే గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదువుతూ ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సామజిక సేవకులు జింకల వెంకటేష్ ముదిరాజ్ మాట్లడుతూ కొద్దిపాటి వర్షానికే తరగతి గదిలోనికి నీరు వస్తుందని చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారని స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకొచ్చి పాఠశాలను పునర్నిర్మాణ ము చేయాలని దాతలను కోరారు. కొన్నేండ్లుగా తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధికి పలు సేవలు చేస్తున్నామని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు కల్పన రెడ్డి మాట్లడుతూ మా పాఠశాలకు విశిష్ట సేవలందిస్తూ, అభిమానంతో నా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సంస్థల ప్రతినిధులకు పాల్గొన్న ప్రతిఒక్కరి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో మానస టూల్ టెక్ అధినేత, అభినవ కవి వాకిటి రామ్ రెడ్డి, సూర్యనారాయణ, రాములు పాఠశాల ఉపాధ్యాయులు పార్వతి, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

'ఎంఎల్ఆర్ఐటీ' విద్యార్థులకు బహుమతులు



- అభినందించిన కాలేజీ చైర్మెన్, సెక్రెటరీ, ప్రిన్సిపాల్

నవతెలంగాణ-సిటీబ్యూరో

దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు కె.సింధు, (సీఎస్ఎం ఫస్ట్ ఇయర్) స్రవంత్ (సీఎస్ఈ) విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో సత్తా చాటి బహుమతులు గెలుచుకున్నారు. వీరిని మంగళవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మెన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, కార్యదర్శి మర్రి రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని సింధు ఈ ఏడాది మే 29 నుంచి 31వ తేదీ వరకు చెన్నై నగరంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఫిస్ట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి కాంస్య పతకం సాధించించారు. సింధు ఇది వరకు మార్షల్ ఆర్ట్స్‌లో కూడా తన ప్రతిభ కనబరిచారు. స్రవంత్ ఇటీవల మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 14న నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో డబుల్స్ విభాగంలో జ్ఞానదత్తు జోడీ (రంగారెడ్డి జిల్లా) రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి (గోల్డ్ మెడల్) సాధించారు. స్రవంత్ బెంగళూరులో జరుగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు, క్రీడాకారులకు తమ కళాశాలలో విద్యతో పాటు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ప్రతి ఏటా రూ. 1.50. కోట్ల స్కాలర్షిప్ విద్యార్థులకు అందించి క్రీడల పట్ల తమకున్న నిబద్ధతను చాటుతున్నామని తెలిపారు. తమను ప్రోత్సహించిన కళాశాల యాజమాన్యానికి విద్యార్థులు సింధు, స్రవంత్ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగ అధిపతి డాక్టర్ సీహెచ్. అచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ఏసీపీ శంకర్‌రాజు
- రోడ్డు ప్రమాదం లేదా గుండెపోటు వచ్చిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఏసీపీ శంకరంరాజు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాఫిక్ పోలీసులు, ఉస్మానీయా ఆస్పత్రి నేతృత్వంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ రంగారావు, ఏసీపీ శంకర్‌రాజు మాట్లాడారు. కొందరు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతోనే రోడ్డుప్రమాదాలు అధిక సంఖ్యలో చోటుచేసుకుంటున్నాయన్నారు. ఈ క్రమంలో అమాయకులు సైతం ప్రమాదాలకుగురై ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో లేదా ఎవరైనా గుండెపోటుకు గురైన సమయంలో చేయాల్సిన ప్రథమచికిత్సపై వివరించారు. సీపీఆర్ విధానంపై ట్రాఫిక్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఆకస్మికంగా ఎవరికైనా గుండెపోటుతో పడిపోయిన సమయంలో లేదా ఫిట్స్ వచ్చిన సమయంలో, తీవ్రగాయాలైన సమయంలో సకాలంలో చికిత్స ఎలాచేయాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బందితోపాటు ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తాం

- జిల్లాలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటాం
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్‌తో జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల సూచనల మేరకు నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటామనీ, ఈ విషయంలో అధికారులను సైతం అప్రమత్తం చేస్తామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటింటి సర్వే నేపథ్యంలో వచ్చిన దరఖాస్తులు, ఆన్ లైన్ ద్వారా ఫారం 6, ఫారం 7, ఫారం 8 కింద వచ్చిన దరఖాస్తులతో పాటు జిల్లా వ్యాప్తంగా అధికారులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు (ఈఆర్వో)లతో ఫారమ్ డిస్పోజల్స్‌పై అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని, దీన్ని నేడు సాయంత్రం వరకు అన్ని పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. తాను కూడా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించినట్టు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలపై ముందస్తు సమావేశాలు సైతం నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికల నిబంధనలను కూడా వివరిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో ఓటర్లకు ఓటుపై అవగాహనతో పాటు ఈవీఎంలు, వీవీప్యాట్స్‌కు సంబంధించిన వివరాలను తెలియజేస్తున్నామని తెలిపారు. మొబైల్ వ్యాన్ల ద్వారా కూడా ఓటు వేసే విధానం తదితర వివరాలను తెలియచేస్తూ ఓటు హక్కు గురించి అధికారులు వివరిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, కీసర ఆర్డీవో రాజేష్‌కుమార్, ఎన్నికల అధికారులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీలకు ఎల్లప్పుడు అండగా ఉంటా



- ఎమ్మెల్యే అరికెపుడి గాంధి

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండకు చెందిన ముస్లిం మైనారిటి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరికెపుడి గాంధిని కలిసి కాలనీలో పలు సమస్యలతో పాటు ముస్లిం మైనారిటీల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపుడి గాంధి స్పందించి ముస్లిం మైనారిటీలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ముస్లిం మైనారిటి వెల్ఫేర్, అసోసియేషన్ సభ్యులు విన్నవించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియే షన్ అధ్యక్షుడు ఎం.ఏ. కరీమ్, ప్రధాన కార్యదర్శి షౌకత్, అలి మున్నా, సభ్యులు ఖాజా, ఎం.ఏ. సమద్, ఫేరోజ్, బడే ఖాజా తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే వ్యర్థాలను తొలగించాలి

- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి నాలా పై ఉన్న వ్యర్థాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే తొలగించి పారిశుధ్యాన్ని మెరుగు చేయాలని అధికారులకు ఆదేశించారు. రోజువారి పర్యటనలో భాగంగా స్థానికుల విజ్ఞప్తి మేరకు మంగళవారం మాజీ కార్పొరేటర్ నాలా పై ఉన్న సముదాయాన్ని పరిశీలించారు. అధ్వాన్న పారిశుధ్యంపై సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోయారు. దానిపై స్పందించి వెంటనే వ్యర్థాలను తొలగించాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు నాగి రెడ్డి, అడపా శేషు, బద్రి, ఇస్మాయిల్, దుబాయ్ శ్రీను, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుని కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

బ్రిలియంట్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగంలో అధ్యాపకుని విధులు నిర్వహిస్తున్న నాగర్ కర్నూలు జిల్లా, వెల్దండ మండలం, కుందారం తండా కు చెందిన శేషన్ నాయక్ ఈనెల 14న అకాల మరణం చెందాడు. ఆయన మృతికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి చింతిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మంగళవారం బ్రిలియంట్ కళాశాలలో ఆయన కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ కళాశాల శేషన్ నాయక్ చేసిన సేవలను మరిచిపోదని, ఆయన అకాల మరణం తనకెంతో బాధగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా శేషన్ నాయక్ కుటుంబ సభ్యులకు తన వంతుగా ఆర్థిక సహాయం అందజేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రిన్సిపాల్, అధ్యాపక బందం, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్‌లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్ తో కలిసి హరిపురి కాలనీలో పొంగిపొర్లుతున్న డ్రయినేజీలను, దెబ్బతిన్న మ్యాన్ హెూల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్యలు పునరావతం అవుతున్నా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలను గుర్తించి చర్యలు తీసుకోవడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. వెంటనే సమస్యలపై దష్టి పెట్టి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. రాష్ట్ర ఎస్ సి సెల్ కన్వీనర్ బండి మధుసూధన్ రావు, కళ్యాణ్ యాదవ్, సలీమ్, వంగాల శ్రీకాంత్ రెడ్డి, విజయ్, జహంగీర్, విప్లవ్, అనిల్, నాగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మరో రెండు రోజుల పాటు వర్షాలు

- శిథిలావస్థకు చేరిన గృహాలపై దృష్టిపెట్టండి
- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టాలి
- జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

లోతట్టు ప్రాంతాల్లో నివాసితులు ఎలాంటి ఇబ్బంది లేకుండా నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి అన్నారు. మరో రెం డు రోజుల పాటు వర్షాలు కురుసే అవకాశముందని వాతావ రణ శాఖ సూచించిన నేపథ్యంలో నగరంలో క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాల న్నారు. మంగళవారం సర్కిల్‌లో పనిచేస్తున్న కార్యనిర్వహక ఇంజనీర్లతో వైర్‌లెస్‌సెట్ల ద్వారా మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ మాన్సూన్ ఎమర్జెన్సీ బందాల 428 ఏర్పాటు చేసిన నేపథ్యంలో రోడ్డుపై నిలిచిన నీరును వెనువెంటనే తొలగిం చేందుకు చర్యలు తీసు కోవాల ని, భారీ వర్షాల నేపథ్యం లో ఇంటి నుండి అత్యవసర ఉన్నప్పుడే బయటికి రావాలని నగర వాసులను కోరారు. వర్షం లో ఇబ్బందులు, సమస్య లు సహక చర్యల కోసం జీహెచ్ఎం సీ ఏర్పాటు చేసిన 040- 21111 111 నెంబర్ డయల్ చేయాల న్నారు. డీఆర్ఎఫ్, బుద్ధ భవన్‌లో హెల్ప్ లైన్/ కంట్రోల్ రూం మొబైల్ నంబర్ 9000113667కు సమా చారం ఇవ్వాలని కోరారు. గుర్తించిన శిథిలావస్థలో ఉన్న గహాలపై ఎక్కువ దష్టి సారించాలన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం జరగలేదన్నారు. జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు పరిధిలో పని చేసే అధికారులకు సిబ్బందికి అత్యవసరం ఉంటే తప్ప ఎవ్వరికీ సెలవులు ఇవ్వ వద్దని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆదేశించారు.

ఎక్సైజ్ కమిషనర్‌ను కలిసిన
తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇటీవల ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్‌గా నియమితులైన మహమ్మద్ ముషారఫ్ అలీ ఫారూఖిని తెలంగాణ రెస్టారెంట్ అండ్ బార్ అసోసియేషన్ మర్యాదపూర్వకంగా కలిసింది. మంగళవారం అసోసియేషన్ సలహాదారు బి.బాలరాజ్‌గౌడ్, గౌరవ అధ్యక్షులు విజయ్ కుమార్‌గౌడ్, అధ్యక్షులు దామోదర్‌గౌడ్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బందం కమిషనర్‌ను కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా బార్‌అండ్ రెస్టారెంట్స్ ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ అడిగి తెలుసుకున్నట్టు అధ్యక్షులు దామోదర్ గౌడ్ తెలిపారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో ఎక్సైజ్ అధికారులు బార్ మ్యాప్ (బ్లూప్రింట్) వయోలేషన్ పేరుతో తనిఖీలు చేసి అడ్డగోలుగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని కమిషనర్ దష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామకష్ణ, రాజు, కోశాధికారి శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జోరు వానలో నబీల్ కాలనీలో మంత్రి పర్యటన



నవతెలంగాణ-బడంగ్‌పేట్

భారీగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలలో స్థానిక జల్ పల్లి మున్సిపల్ ఛైర్మెన్ అబ్దుల్లా సాది,వైస్ ఛైర్మెన్ యూసుఫ్ పటేల్, కమిషనర్ వసంత, డీఈఈ వెంకన్న, కౌన్సిలర్లతో కలిసి మంత్రి సబితా పర్యటించారు. జల్‌పల్లి మున్సిపల్ లోని నబీల్ కాలనిలో ఎగువ ప్రాంతాల నుండి వచ్చిన వరదతో కాలనీలో నీరు చేరిన ప్రాంతాన్ని మంత్రి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో వెనుకబడిన ప్రాంతాల అభివద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. వరద నీటి సమస్యను పరిష్కరించటానికి కృషి చేస్తానని రూ.3 కోట్ల 25 లక్షలతో చేపడుతున్న నాలా పనులు పూర్తి అయితే సమస్య పరిష్కారం అవుతుందని, అప్పటివరకు వరద నీరు పోయేలా ఓ ప్రయివేటు వ్యక్తికి చెందిన స్థలం ఇవ్వాలని మంత్రి కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించా రని తెలిపారు. దీనితో తాత్కాలిక పనులు చేపట్టి నీరు వెళ్లేలా చూడాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. పైన మూడు ప్రాంతాల నుండి వస్తున్న వరదతో నబీల్ కాలనిలో సమస్య ఏర్పడుతుందని, సమస్య శాశ్వత పరిష్కారానికి కషి చేస్తానని మంత్రి సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో రంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖైసర్ ఖాం, కౌన్సిలర్లు శంషోద్దిన్,యాహియా,దస్తగిర్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ఎక్బాల్ ఖలీఫా పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చొరవతోనే డివిజన్ అభివద్ధి



నవతెలంగాణ-హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ అభివద్ధికి నిధులు కేటాయిస్తూ పలు రంగాలలో అభివద్ధి పథంలో నిలుపుతున్న స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సేవలు వెల కట్టలేనివని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి అన్నారు. డివిజన్‌లో మౌలిక సదుపాయాలను మొదలుకొని అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడ రాజీపడకుండా నిర్మాణాలు చేప డుతూ అహర్నిశలు ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిని కాంక్షించే వ్యక్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అనిపేర్కొన్నారు. నూతన ఒరవడిక నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే తన ధ్యేయంగా ఉన్నత లక్ష్యాల వైపు మళ్ళించడం లో ఎమ్మెల్యే చొరవ అనన్యసామాన్యమని వారు అన్నారు. డివిజన్ అభివద్ధికి కొన్ని వందల కోట్ల రూపాయలు వెచ్చించి నూతన డ్రయినేజీ విధా నాలు మొదలుకొని సీసీ రోడ్లు, బీటీ రోడ్డుల నిర్మా ణాలు చేపడుతూ సిగ్నల్ రహిత నియోజక వర్గంగా తీర్చిదిద్ది నియోజక వర్గ రూపు రెఖల్ని మార్చిన ఘనత ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిదని తెలిపారు.

ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-ఎల్‌బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి కషి చేశారు. ఎమ్మెల్యే నిధులతో పాటు, ఎమ్మెల్సీ నిధులతో అన్ని కాలనీ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వందలాది సి సి కెమెరాలు ఏర్పాటు చేసి దొంగల బెడద లేకుండా చేసినట్టు తెలిపారు. కాలనీలో అసాంఘిక కార్యకలాపాల నివారణకు, మహిళల రక్షణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని తెలిపారు. కాలనీ వాసులంతా కలిసి ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం సంతోషించదగ్గ విషయమని, ఎప్పుడైనా ఈ ప్రాంత వాసులకు ఎటువంటి అవసరం ఉన్న తనను సంప్రదిస్తే వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. హయత్ నగర్, వనస్థలిపురం, సరూర్ నగర్, చైతన్య పూరి, ఎల్‌బీ నగర్, నాగోల్ పోలీస్ స్టేషన్స్ పరిధిలో వందలాది సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

హయత్ నగర్ 2 డిపోకు త్రైమాసిక అవార్డు



నవతెలంగాణ-హయత్ నగర్

టీఎస్ఆర్‌టీసీ రీజనల్ స్థాయి త్రైమాసిక అవార్డ్ ప్రదానోత్సవం సందర్భంగా మంగళవారం ఈడీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మూడు నెలల కాలానికి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను నగదు ప్రదానోత్సవంలో అవార్డులు అందజేశారు. హయత్ నగర్ 2 డిపో నుంచి కండక్టర్ జ్యోతి, శ్రామిక్ నాగరాజు లకు దక్కింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేశారు.

వెంకటలక్ష్మీ గణేష్‌కు ఎల్‌వోసీ అందజేత



నవతెలంగాణ-కాప్రా

వాసవీ శివ నగర్ కాలనీకి చెందిన చిందం గణేష్ భార్య చిందం వెంకటలక్ష్మి ఎడమ కాలికి సర్జరీ కోసం నిమ్స్ హాస్పిటల్ లో చేరింది. ఆపరేషన్ కోసం ఆర్థిక సాయం చేయాలని బాధితులు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కోరడంతో బొంతు రామ్మోహన్ ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేయించి రూ.50వేల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. మంగళవారం ఎల్‌వోసీని చర్లపల్లి క్యాంప్ కార్యాలయంలో చిందం వెంకటలక్ష్మి గణేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు బొంతురామ్మోహన్ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిందం నరసింహ తదితరులు పాల్గొన్నారు.



అవుట్సోర్సింగ్ కార్మికులకు జీతాల పెంపుకు కృషిచేసిన వాటర్ బోర్డు ఎండి దాన కిషోర్‌ను మంగళవారం రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్ పి నారాయణ, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి రాంబాబు యాదవ్, యూనియన్ జనరల్ సెక్రెటరీ జయరాజులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అవుట్‌సోర్సింగ్ యూనియన్ నాయకులు సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, అంజనేయులు, సురేష్ బాలరాజ్, కమలాకర్, కుమార్ యాదగిరి రమేష్ విగ్నేష్,మహేష్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు. 4000 మంది కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపే నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఎండీ పాత్ర కీలకంగా ఉందని వారన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

బీజేపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు



నవతెలంగాణ-హయత్ నగర్

బీజేపీ పాలనలో మహిళలకు పూర్తిగా రక్షణ కరువైందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి గుండె శివ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళ పైన విపరీతంగా లైంగికదాడులు జరుగుతున్నా ప్రభుత్వాలు ఏ మాత్రం కూడ పట్టించుకోవడం లేదన్నారు. మోడీ భేటి బచావో భేటి పడవో అంటున్నారు కానీ ఈ దేశ గిరిజన బిడ్డలను నడిరోడ్డుపై అర్ధనగ్నంగా ఊరేగింపు చేసి లైంగికదాడి చేసినా నోరు మెదపకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, షాషావళి, మహేష్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

450 కోట్ల పెట్టుబడి లక్ష్యం : ఫుడ్ లింక్ సీఈఓ సంజయ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటైన హైదరాబాద్‌కు తమ విస్తరణ ప్రణాళికాను ప్రకటించిందని ప్రతినిధులు పేర్కొన్నారు. హైదరాబాద్ బిర్యానీ, బ్యాడ్మింటన్, బాహుబలికి ప్రసిద్ధి చెందిందని, ఎల్లప్పుడూ దాని గొప్ప సాంస్కృతిక వారసత్వం, వంటకాలను పెద్దగా ఆరాధిస్తానని ఫుడ్‌లింక్ ఎఫ్ అండ్‌బీ హెూల్డింగ్స్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ సీఈఓ సంజయ్ వజిరాణి విలేకర్ల సమావేశంలో అన్నారు. దీనికి హైదరాబాద్ నగరాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరం చాలా ఇన్‌బౌండ్ , అవుట్‌బౌండ్ ఎంఐసిఈ, గ్రాండ్ వెడ్డింగ్‌లకు దారితీసే వాణిజ్య కేంద్రంగా ఉందని. ఈ ప్రయోగంతో, దక్షిణ భారత భూభాగాల లగ్జరీ క్యాటరింగ్ ల్యాండ్‌స్కేప్‌ను మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నా వారు తెలిపారు. ఇక్కడ తిరుగులేని ఉనికిని నెలకొల్పేందుకు మా లగ్జరీ క్యాటరింగ్, విందులు అండ్ రెస్టారెంట్లు నిలువుగారానున్న కొద్దినెలల్లోరూ.70నుంచి100కోట్లవరకు పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు.

మ్యాన్ హెూల్స్ ఓపెన్ చేస్తే కఠిన చర్యలు

-కార్పొరేటర్ మనం సంగీత



నవతెలంగాణ-బంజారాహిల్స్

రోడ్లపైన ఉన్న మ్యాన్ హెూల్స్ ఓపెన్ చేసి ఉంచితే చట్టమైన పరమైన చర్యలు తప్పవని కార్పొరేటర్ మనం సంగీత హెచ్చరించారు. మంగళవారం సోమాజిగూడ డివిజన్‌లో బీయస్ మక్త సుబానీ మజీద్ వద్దగల మ్యాన్ హాల్ డిసెల్టింగ్ పనులను ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు హైమద్,స్థానిక ప్రజలు,వాటర్ బోర్డు మేనేజర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కలహీనంగా మారిన కళాశాల

- వర్షం కాలంలో రూఫ్ మరమ్మతులు ఎలా !
- భయబ్రాంతులకు గురైతున్న ఇంగ్లీష్, తెలుగు, లింగ్విస్టిక్ విభాగాలు
- మరమ్మతులు స్టాట్ చేశాం : ప్రిన్సిపాల్





నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఉద్యమం మొత్తాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం కేరఫ్‌గా నిలిచింది. అలాంటి యూనివర్సిటీలో ఆర్ట్స్ కళా శాల హెరిటేజ్ కట్టడం అన్నసాకుతో గత కొన్ని సంవత్సరాలు పట్టించుకోవడం మానేశారు. దీంతో అది మరింత శిథిలావస్థకు చేరుకుంది.అంతేకాకుండా కొంత మంది నిర్లక్ష్యం కారణంగా వర్షం వచ్చిందంటే ఓయూలోని కొన్ని విభాగాలలో లోపలికి వర్షం నీళ్ల చేరుతుంది. గత వర్షాకాలంలో ఇంగ్లీష్ విభాగంలో ఏకంగా పెచ్చులు ఊడి పడ్డాయి. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

రూఫ్ మరిచి లోపల భాగాలకు మరమ్మతులా!

నెల విడిచి సాము చేయొద్దు అన్న సామెతను గుర్తు చేస్తుంది. ఇక్కడ ఆర్ట్స్ కళాశాలను లోపలి భాగంలో గత 4 సంవత్సరాల క్రితం కోట్ల రూపాయలు వెచ్చించి అంతర్గత మరమ్మతులు మరుగుదొడ్లు, డోర్స్, కిటికీలు,ఊడిన, నెర్రలు బారిన ఫెన్సింగ్ చోట్లా మరమ్మ తులు చేపట్టారు. అప్పుడే కొందరు విద్యార్థులు, ఉద్యోగులు మొదట కురుస్తున్న రూఫ్ మరమ్మతులు చేపట్టాలని, ఇలా అంతర్గత మరమ్మతులు ఏంటని ప్రశ్నించారు. అధికారులు వినక దానిని కాస్త తిరుకాస్త ఆర్ట్స్ కళాశాల రూపాన్ని కోల్పోయి కలహీనంగా మారేటట్లు చేశారని పలువురు విద్యార్థులు తెలిపారు.

కొన్నిచోట్ల గోడల్లోకి, స్లాబ్ పైన కొన్ని చోట్లా వర్షపునీరు నిలిచిపోవడంతో, గతంలో ఏర్పాటు చేసిన షీట్స్ అస్తవ్యస్తంగా మారడంతో ఈ సమస్యలు మరింత ఎక్కువైంది.

ఇబ్బందులు ఎదుర్కొంటున్న మెదటి ఫ్లోర్

తెలుగు, ఇంగ్లీష్, లింగ్విస్టిక్ విభాగాల్లో తీవ్రమైన లీకేజీలతో అధ్యాపకులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడ ఉన్న ఇన్ స్ట్రాచ్చర్ కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వర్షాలు వస్తున్నాయంటేనే ఆ విభాగాల్లో అధ్యాపకులు విద్యార్థులు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అన్న భయబ్రాంతులకు గురైతున్నారు. ఇంగ్లీషు, తెలుగు,లింగ్విస్టిక్ ,ఉర్దూ, ఈ సమస్యా మరింత జఠిలంగా మారింది.

వర్షంకాలంలో మరమ్మతులు, ఎంత వరకు ముందుకు సాగెనో..

వారం రోజుల క్రితం నుండి ఆర్ట్స్ కళాశాల రూఫ్ మరమ్మతులు రూ.2 కోట్ల వ్యయంతో ప్రారంభించారు. మరి ఒక వైపు వర్షాకాలంలో ఇంతటి ప్రతిష్టాత్మకమైన మరమ్మతులు ఎంత వరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తారో వేచి చూడాల్సిందే. ఇలాంటి మరమ్మతులు వేస వికాలంలో చేయాల్సి ఉంటుంది. కానీ తీరా వరుసగా ముసురు పడుతున్న సమయంలో ప్రారంభించడం శోచనీయం. ఓయూలో పరిపాలనా భవన్ నిర్మాణం పనులు, ఒక వసతి గృహం పనులు ఆఘమేఘాల మీద శరవేగంగా పనులు చేస్తూ, మరికొన్ని పనులను నత్తనడకన చేసి ఆలస్యం చేయడం, సకాలంలో రూఫ్ మరమ్మతులు చేపట్టక పోవడంతో సమస్య మరింత జఠిలంగా మారిందని విద్యార్థులు ఉద్యోగులు వాపోతున్నారు.

మరమ్మతులు చేపట్టాం : ప్రిన్సిపాల్

ఇటీవలే రూఫ్ మరమ్మతులు చేపట్టినట్లు అధునాతన టెక్నాలజీని జోడించి అత్యంత ప్రామాణికంగా పనులు పూర్తి చేసి ఆర్ట్స్ కళాశాల మరింత కాలం దృఢంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.చింత గణేష్ తెలిపారు.

ఓదెలలో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టును ఏర్పాటు చేయాలి

న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కలిసిన హైకోర్టు న్యాయవాది పోలాస శంకర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఓదెల మండల కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టుతో పాటు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును ఏర్పాటు చేయాలని హైకోర్టు న్యాయవాది పోలాస శంకర్ కోరారు.ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో అనేక రకాల కేసులు పెరిగిపోయిన కారణంగా ఓదెలలో కోర్టు అందుబాటులో లేకపోవడంతో సుల్తానాబాద్ కోర్టుకు వెళ్లడం జరుగుతుందన్నారు.ఎక్కువగా మండలాలు సుల్తానాబాద్ కోర్టు పరిధిలో ఉన్న కారణంగా కేసుల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతూ ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని చెప్పారు. ఓదెల, కాల్వ శ్రీరాం పూర్ మండలాలకు కలిపి ఓదెల మండలం కేంద్రంలో నూతనంగా 'జూనియర్ సివిల్ జడ్జి కోర్టు'తో పాటు 'జ్యాడి షియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు'ను వెంటనే ఏర్పా టు చేయాలని ఆయన కోరారు. ఈ విషయంలో సాను కూలంగా స్పందించిన మంత్రి ఓదెల మండలంలో నూతన కోర్టు ఏర్పాటుకు చర్యల కోసం న్యాయశాఖ కార్యదర్శికి కోర్టు ఏర్పాటుకు గల అంశాలను పరిశీలించి వెంటనే చర్యలు చేపడతామని, ఓదెలలో నూతన కోర్టు ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

31న అప్రెంటిస్‌షిప్ కమ్ జాబ్ మేళా : డీఐఈవో ఒడ్డెన్న



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఒకేషనల్ ఉత్తీర్ణత, పారా మెడికల్, నాన్ పారా మెడికల్ స్ట్రీమ్‌లకు సంబంధించి గత రెండు విద్యాసంవత్సరాల్లో మిగిలిపోయిన వారికి అప్రెంటిస్‌షిప్ కమ్ జాబ్ మేళాను ఈనెల 31న నగరంలోని మామ్(ఎంఏఎం) బాలికల ప్రభుత్వ కళాశాలలో నిర్వహిస్తున్నామని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి.ఒడ్డెన్న తెలిపారు. ఈ మేరకు మంగళవారం వృత్తి విద్యా అధ్యాపకులతో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. ఇక నేడు, రేపు(26,27 తేదీల్లో) ఆస్పత్రులు, కంపెనీలు, ఫ్యాక్టరీలు, ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల్లోని మాల్‌లను సందర్శించి ఖాళీలను గుర్తించేందుకు పారిశ్రామిక సర్వే నిర్వహించేందుకు ఫ్యాకల్టీని రూపొం దించామని వివరించారు. 31న జరిగే అప్రెంటిస్‌షిప్ మేళా కోసం వివిధ కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. శిక్షణ వ్యవధి ఒక సంవత్సరం మాత్రమేనని, విద్యార్థుల్లో విస్తృత ప్రచారం కల్పించాలని వారికి డీఐఈవో సూచించారు. కనీస స్టైపెండ్ నెలకు రూ.7వేలు ఉంటుందని వివరించారు.

ఫర్టీ9 ఫర్టిలిటీ సెంటర్‌లో ఏఐ ఆధారిత ఆర్‌ఐవిట్ నెస్ సిస్టం ప్రారంభం



ప్రారంభించిన సినీ నటి ప్రణీత

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఈఏఐ ఆధారిత ఆర్‌ఐవిట్ నెస్ సిస్టం వంటి సరికొత్త పరిజ్ఞానంతో సంతాన సాఫల్యం సులభతరమని ప్రముఖ సినీనటి ప్రణీత అన్నారు. పని ఒత్తిడి, ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పులతో నేటి మహిళల్లో సంతానం కలగడం తక్కువగా జరుగుతుందని ఆమె అన్నారు. మంగళ వారం సికింద్రాబాద్ ఫర్టీ 9ఫర్టిలిటీ సెంటర్‌లో తొలిసారిగా ఏఐ ఆధారిత ఆర్‌ఐవిట్‌నెస్ సిస్టాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతృత్వం ఒక వరమని, మారుతున్న జీవన విధానం, వాతావరణంలో మార్పులు, వృత్తిపరమైన జీవితం, పెరిగిన ఒత్తిడి, పిల్లలు లేని సమస్య ప్రబలంగా ఉన్నాయని, ఆధునిక పద్ధతుల ద్వారా సులభతరంగా సంతాన సాఫల్యం పొందవచ్చని చెప్పారు. అంతకుముందు ఫర్టీ 9ఫర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సి. జ్యోతి మాట్లాడుతూ సంతాన లేమి సమస్యలతో బాధపడు తున్న వారికి ప్రస్తుతం సరికొత్త పరిజ్ఞానంతో వైద్యసేవలు అందిస్తున్నామని, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో తొలిసారిగా ఏఐ ఆధారిత ఆర్‌ఐవిట్ నెస్ సిస్టంను సికింద్రాబాద్‌లోని ఎన్‌సీఎల్ బిల్డింగ్‌లో ఉన్న ఫర్టీ9 ఫర్టిలిటీ సెంటర్‌లో ప్రారంభించినట్లు చెప్పారు. ఈ సెంటర్ పిల్లలు లేని కారణాలను సరైన రోగ నిర్ధారణ ద్వారా ఆధునిక వైద్య విధానాల సహా యంతో వైద్య శాస్త్రంలో తాజా సాంకేతిక ఆవిష్కరణల ద్వారా తగిన చికిత్సను అందించడం ద్వారా ఈ కీలకమైన సమస్యను వేగంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఈ కేంద్రం అత్యా ధునిక అడ్వాన్స్ ఐవీఎఫ్ పద్ధతులపై మహిళలకు 50 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఇతర వివరాల కోసం 95504 00445నెం.సంప్రదించాలని తెలిపారు.

మూసి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

మూసి పరీవాహిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళ వారం కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్‌గౌడ్, జీహెచ్‌ఎంసి అధికారులు సిబ్బంది, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి ముసరం బాగ్ బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వారం రోజులుగా వానలు పడుతుండడం అలాగే రాబోయే మూడు రోజులు కూడా భారీ వర్షాలు ఉండడంతో ముసరంబాగ్ బిడ్జి పరీవాహక ప్రాంత ప్రజలని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని, బ్రిడ్జిపై నుంచి మూసి ప్రవహిస్తే అందుకు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు, ట్రాఫిక్ అధికారులకి తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు ట్రాఫిక్ ఏసీపి,సీఐ,ఎస్ఐ,జిహెచ్‌ఎంసి అధికారులు సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, ఆతిక్, మోహన్, అక్బర్, సంతోష్ చారి పాల్గొన్నారు.

రిపేరింగ్‌పై అవగాహన కలిగి ఉండాలి

ముషీరాబాద్ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ గౌడ్

నవతెలంగాణ-ముషీరాబాద్

ఆధునిక టూవీలర్ వాహనాలపై ప్రతి మెకానిక్ అవగాహన కలిగి ఉండాలని ముషీరాబాద్ టూవిల్లర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ గౌడ్ అన్నారు. ముషీరాబాద్ టూవిల్లర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ గౌడ్ సారధ్యంలో టూవిల్లర్ మెకా నిక్ బృందం ఆధునీక వాహనాల రిపేరింగ్‌పై అధ్యాయనం చేసేందుకు దేశంలో వివిధ రాష్ట్రాలలో పర్యటించి మంగళవారం ముషీరాబాద్ కు చేరుకు న్నారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెకానిక్‌ల సమావేశంలో జగన్ గౌడ్ మాట్లాడుతూ ఆధునీక వాహనాల పని తీరు, వాటి మెకానిజంపై అధ్యయనం చేసేందుకు తమిళనాడు, కన్యా కుమారి, కేరళ, ఏపీ తదితర ప్రాంతాలలో పర్యటించి వచ్చామని, ఆలిండియా టూవిల్లర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జానకిరాం, రాయల్ ఇన్ఫీల్డ్ స్పెషలిస్ట్ బుల్లెట్ మ్యాన్ (జాఫర్‌అలి) తదితరులను కలిసి వాహనాల రిపేరింగ్ పై చర్చించినట్లు తెలిపారు. మెకానిజంపై అవగాహన సదస్సులు నిర్వహిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో ముషీరాబాద్ టూవిల్లర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల ప్రశాంత్, ఉపాధ్యక్షులు సీతాబాలకృష్ణ, నాయకులు జగదీష్, వెంకట్, బాలరాజు, ఎస్వీ రెడ్డి, రాఘవ పాల్గొన్నారు.

కొత్తగా 120 బీసీ గురుకులాలను మంజూరు చేయాలి

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా పెల్లి అంజి డిమాండ్



నవతెలంగాణ-అంబర్‌పేట

బీసీ గురుకులాల పాఠశాలలో దరఖాస్తు చేసుకున్న ప్రతి బీసీ విద్యార్థికి సీటు ఇవ్వాలని బీసీ గురుకులలో పాఠశాలలో చేరడానికి విద్యార్థులకు లక్షల్లో వస్తున్నారని, కొత్తగా 120 గురుకుల పాఠశాలను మంజూరు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా పెల్లి అంజి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పాఠశాలలో 5,6,7,8 తరగతిలో అదనపు సెక్షన్లు ప్రారంభించాలన్నారు. మంగళ వారం బీసీ గురుకుల పాఠశాలలో సీటు లభించక విద్యార్థులు ఆఫీసులో చుట్టూ తిరుగుతున్నారని వారు చదువుకునే అవకాశం కల్పించాలని కోరారు ప్రస్తుతం బీసీ గురుకుల పాఠశాలల అడ్మిన్ అడ్మిషన్లకు లక్షలాది దరఖాస్తులు రాగా కేవలం 8000మందికి సీట్లు ఇచ్చారన్నారు. దీంతో రెండు లక్షల పైగా విద్యార్థి సీట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యాహక్కు చెట్టు ప్రకారం ప్రతి విద్యార్థికి చదువు ఒక సీటు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే ఉన్న గురుకులాల్లో అదనపు సెక్షన్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శ్రీధర్ గౌడ్ చింతం శ్రీకాంత్ మహేష్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్వేషపూరిత ఉన్మాదపు జ్వాలలను రగిలిస్తున్న బీజేపీ



- ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి.సుధాకర్
- మణిపూర్ బీజేపీ సర్కార్‌ను బర్తరఫ్ చేయాలి
- మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి
- ఆప్ 'చలోరాజ్ భవన్' అడ్డుకున్న పోలీసులు, పరిస్థితి ఉద్రిక్తత, అరెస్టులు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మణిపూర్‌లో కేంద్ర, రాష్ట్ర బీజేపీసర్కార్‌లు ప్రజల మధ్య విద్వేషపూరిత ఉన్మాదపు జ్వాలలను రగిలిస్తున్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మండిపడ్డారు. హత్యలు, లైంగికదాడులు, లూటీలు జరిగి వందలాది మంది మరణించి, వేలాది మంది నిరాశ్రయులయి, లెక్కలేనన్ని చర్చిలు, ప్రార్థనా స్థలాలు ధ్వంసమై మణిపూర్ రాష్ట్ర పరిపాలన పూర్తిగా స్తంభించిన ప్రధాని మోడీ నోరు విప్పక తన అసమర్థతను నిరూపించుకున్నాడని దుయ్యబట్టారు. మణిపూర్ బీజేపీ సర్కార్‌ను బర్తరఫ్ చేసి, శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హిమాయత్ నగర్, లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయం నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ 'చలో రాజ్ భవన్' ప్రదర్శనను నిర్వహించింది. వందలాది మంది ఆప్ శ్రేణులు ప్లకార్డులు చేతబూని మణిపూర్ బీజేపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలనీ, ప్రధాని మౌనం వీడాలని, చేతకాని శాంతిని నెలకొల్పాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ప్రదర్శనను పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఆప్ కార్యకర్తలకు పోలీసులకు మధ్య తీవ్ర తోపులాటలు జరిగి పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. పోలీసుల తీరును నిరసిస్తూ కొంత మంది ఆప్ నేతలు రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు వారిని బలవంతంగా అరెస్ట్ చేసి నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించారు.ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య చర్చలు, సమాఖ్యవాదం, మానవ హక్కుల పరిరక్షణ భావనలను నాశనం చేయడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్‌లో శాంతి భద్రతలు పూర్తి విచ్ఛిన్నమై పౌరుల జీవితాలు, జీవనోపాధి, ఆస్తులకు పెద్ద ఎత్తున విఘాతం కలిగిస్తున్న స్వయం ప్రకటిత విశ్వగురు ప్రధాని మోడీ 'చెవిటి మౌనం' వహించడం దుర్మార్గమన్నారు. వెంటనే మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి, సయోధ్య వాతావరణాన్ని సృష్టించే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ ప్రదర్శనలో ఆప్ తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డా.హరిచరణ్, అధికార ప్రతినిధులు ప్రవీణ్ కుమార్ యాదవ్, పరీక్షిత్, వినయ్, ఆప్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ రణధీర్ సింగ్ రానా, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ మల్లంగి, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సురేష్ బాబు, ఆప్ ఆటో యూనియన్ అధ్యక్షులు రుద్రాక్ష మల్లేష్, ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ టి.రాకేష్ సింగ్, నేతలు ఆపస బేగం, పాల్గొన్నారు.



మణిపూర్‌లో అల్లర్లను నిరసిస్తూ అవాజ్, సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-మెహదీపట్నం

మణిపూర్‌లో మహిళలపై లైంగికదాడులు, హత్యలను నిరసిస్తూ ఆవాజ్, సీఐటీయూ ఆధ్వర్యంలో మెహదీపట్నం చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీ యూ నాంపల్లి నాయకులు ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ గత మూడు నెలల నుండి జరుగుతున్న హింసకాండలో మణిపూర్‌లో వందలాదిమంది ప్రజలు ప్రాణాలను కోల్పోయారని, వేలాదిమంది నిరాశ్రయులు అయ్యారని ఆవే దన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో అల్లర్లను నివారించలేని బీజేపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ఆవాజ్ నగర కార్యదర్శి మహ్మద్ అలీ మాట్లాడుతూ మణిపూర్‌లో ఈ ఘటన చూసి యావత్ భారత దేశం సిగ్గుపడుతుందని అన్నారు. ఈ నిరసన సీఐటీయూ కార్యకర్తలు ఇబ్రహీం, అను బాయ్, నయీమ్, రజియా, జోహార బి, నయీమ్, భాను తదితరులు పాల్గొన్నారు.

బిరెన్ సింగ్ రాజీనామా చెయ్యాలి

సికింద్రాబాద్ జోన్ నాయకులు టి.మహేందర్

నవతెలంగాణ-బేగంపేట్

మణిపూర్‌లో నాగ-కుకీ జాతుల మధ్య జరుగుతున్న ఘర్షణలో మహిళల నగ్న ప్రదర్శనలు, సామూహిక లైంగికదాడులను నిరసిస్తూ చిలకలగూడ గాంధీ విగ్రహం ముందు ప్లేకార్డ్స్ తో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి బాధితులకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సికింద్రాబాద్ జోన్ నాయకులు టి.మహేందర్ మాట్లాడుతూ దాదాపు మూడు నెలల నుండి మణిపూర్ మైతి-కూకి జాతుల మధ్య ఘర్షణలను నిలువరించడంలో రాష్ట్రంలో అధికారంలో వున్న బీజేపీ ప్రభుత్వం,కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విఫలమైందని ఆ ఘర్షణలను బీజేపీ రాజకీయాల కోసం ఉపయోగించుకుంటుందని తీవ్రంగా విమర్శించారు.బీజేపీ పాలిత ప్రాంతాలలో మనువాద రాజకీయాలను ప్రోత్సహిస్తూ మహిళలపై దాడులను చేస్తూ హింసని ప్రోత్సహిస్తున్నారని, మణిపూర్‌లో జరు గుతున్న హింసకి బాధ్యత వహిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ,కార్మికులు విద్యార్థులు, తెలంగాణ ప్రజలు దేశవ్యాప్తంగా ప్రజలు అండగా ఉండాలని తెలియజేశారు. మణిపూర్ రాష్ట్రం ముఖ్యమంత్రి బీరన్ సింగ్ శాంతి భద్రతలను అదుపు చేయడంలో విఫలమ య్యారని, మణిపూర్ ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని, ఈ సందర్భంగా ఆయన మారోడ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మధు, ఎల్లస్వామి,నర్సింగ్ రావు,సురేష్, నరేందర్, రవి,రాజు, సయ్యద్,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావం పనితోనే ఆర్టీసీ అభివృద్ధి



హైదరాబాద్ రీజినల్ ఈడి వి.వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ముషీరాబాద్

ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు అంకితభావంతో పని చేసినప్పుడే ఆర్టీసీ అభివృద్ధి చెందుతుందని టీఎస్‌ఆర్టీసీ హైదరాబాద్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం ముషీరాబాద్ డిపోలో హైదరాబాద్ రీజియన్ పరిధిలోని 14 ఆర్టీసీ డిపోల లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 28 మంది ఉద్యోగులకు ప్రగతి చక్రం త్రైమాసిక పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా హాజరైన హైదరాబాద్ ఈడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటికీ ప్రజల్లో ఆర్టీసీ పై ప్రత్యేక నమ్మకం ఉందని ఆ నమ్మకాన్ని నిలబెట్టడం కోసం ప్రతి ఆర్టీసీ కార్మికుడు కార్యదీక్షత, అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ఉత్తమ అత్యుత్తమ సేవలు అందిస్తున్న సిబ్బందిని అధికారులు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సమస్త ప్రగతి చక్రం అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బి.వరప్రసాద్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ బి.సుచరిత, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్)జి జగన్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) డి .విజయభాను, ఎస్ ఎన్ చారి తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఆర్‌డీఓ, ఏసీపీ



నవతెలంగాణ-బేగంపేట్

సెంట్రల్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీగా ఎన్.బి.రత్నం, సికింద్రాబాద్ ఆర్డీఓగా బదిలీపై వచ్చిన రవికుమార్‌లు నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇరువురు మంగళవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మెన్ గజ్జెల నగేష్ తదితరులు ఉన్నారు.

మేమెంతో-మాకంతా వాటా కావాలి

- ఆగస్టు 13న నగరంలో యాదవ యుద్ధ భేరి సభ
- యాదవ విద్యావంతుల వేదిక



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాబోవు ఎన్నికలలో యాదవ సామాజిక వర్గానికి జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న నగరంలోని సరూరర్‌నగర్ స్టేడియంలో యాదవ యుద్ధభేరి సభ నిర్వహిస్తున్నట్లు యాదవ విద్యావంతుల వేదిక తెలిపింది. ఈ సందర్భంగా సభకు సంబంధించిన పోస్టర్‌ను వేదిక అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్, 24 యాదవ కుల సంఘాలతో కలిసి సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో అతి తక్కువ శాతం ఉన్న సామాజిక వర్గాలు అధికారాన్ని పెంచుకుంటున్నాయని, అతి పెద్ద జనాభా కలిగిన సామాజిక వర్గాలు పాలితులుగా కొనసాగుతున్నారని ఈ నేపథ్యంలోనే మేమెంతో-మాకంత వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యాదవుల ఐక్యత కోసం కొనసాగుతున్న ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో మొట్టమదటిసారిగా అన్ని సంఘాలు ఏకతాటి పైకి వచ్చేసి నిర్వహించిన సమావేశం హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ జానయ్య యాదవ్, శ్రీహరి, కరాటే కళ్యాణి, బాలరాజు, ఉద్య లలిత,అచ్యుత, తదితర యాదవ సభ్యులు పాల్గొన్నారు.

వర్షపు నీరు నిలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి సూచిం చారు. వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టము సంభవించకుండా పరిస్థితులను సమీక్షించాలని జోనల్ కమిషనర్లకు, వరద నీటిని తరలించేందుకు ఈవీడీఎం సిబ్బంది చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్ అధికారు లను ఆదేశించారు. అలాగే 24 గంటలు డీహెచ్‌ఎంసీ కం ట్రోల్ రూమ్ సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా యని, ప్రజలు ఎలాంటి ఇబ్బంది లేదా అసౌకర్యాలు కలిగిన వెంటనే కంట్రోల్ రూమ్ సంప్రదించాలి, అలాగే అధికారు లు ఆ సమస్యలపై వెంటనే పరిష్కార దిశగా చూడాలన్నా రు. జీహెచ్‌ఎంసి పరిధిలో శిధిలావస్థలో ఉన్న గృహాలలో నివసి స్తున్న ప్రజలు సురక్షిత ప్రదేశాలకు చేరుకునే విధంగా, ప్రభుత్వ అధికా రులు ప్రజలకు సహకరించాలన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అవసరమైతేనే బయటికి రావాలని లేదా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు.

రోడ్డెక్కిన ఇంటర్ అతిథి అధ్యాపకులు

- రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి
- జేఏసీ చైర్మెన్ మధుసూదన్ రెడ్డి డిమాండ్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులను అమలుపరుస్తూ తక్షణ మే ఇంటర్ విద్యలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులను విధుల్లోకి తీసు కోవాలని డిమాండ్ చేస్తూ నాంపల్లిలోని ఇంటర్ విద్య కమిషనర్ కార్యాలయాన్ని అతిథి అధ్యాప కులు, ఇంటర్ విద్య జేఏసీ ముట్టడించింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన అధ్యాప కులు ఇంటర్ బోర్డు కార్యాలయం ముందు బైఠాయించి బోర్డు అధి కారులకు, రాష్ట్ర ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యాలయం లోపలికి వెళ్లేందుకు యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు ఇంటర్ విద్య జేఏసీ చైర్మెన్ మధుసూధన్‌రెడ్డితో పాటు అధ్యాపకులను అరెస్ట్ చేశారు. అంతకు ముందు జేఏసీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లుగా తమతో వెట్టిచాకిరి చేయించి ఇప్పుడు తొలిగించి కొత్త వాళ్లను తీసుకుం టున్నారని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా ఇంటర్ గెస్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామినిచ్చి విస్మరించారని మండిపడ్డారు. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా హైకోర్టును ఆశ్ర యించామని, తమను కొనసాగి ంచాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇంటర్ బోర్డు అధికారులు పట్టించుకో వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 405 జూని యర్ కళాశాలలో పని చేస్తున్నా, 1654 మందిని ఎలాంటి ముందస్తు సమా చారం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం కొత్త నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని ఖండించారు. తమను విధు ల్లోకి తీసుకొనేంత వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని వా రు స్పష్టం చేశారు. ఆందోళన చేస్తున్న అతిథి అధ్యాప కుల ను ముషీరాబాద్, బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లకు తరలిం చారు. ఈ ఆందోళనలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అతిథి అధ్యాపకులు పాల్గొన్నారు. అతిథి అధ్యాపకుల సం ఘం అధ్య క్షుడు యాకూబ్ పాషా, ప్రధాన కార్యదర్శి ఆర్.రాజ్‌కుమార్, కోశాధికారి పి.మధు సూదన్‌రెడ్డి, మహిళా నేతలుకీర్తి,ప్రీతి, ఆదర్శకల్పనా పాల్గొన్నారు.





బయటి ప్రపంచం ఎలా ఉంటుందో తెలియకుండా పెరిగిన ఓ సాధారణ అమ్మాయి. అలాంటిది కవిత్వం, కథ, నవల, వ్యాసం, అనువాదం, సమీక్ష, విమర్శనా వ్యాసాలు ఇలా ఒక్కటి కాదు దాదాపుగా తెలుగు సాహిత్యంలో ఉన్న ప్రక్రియలన్నిటిలో ఆమెకు ప్రవేశం ఉంది. 800 గ్రంథాలకు సమీక్షలు చేశారు. 12 గ్రంథాలు తెలుగు నుండి ఆంగ్లంలోకి అనువదించారు. పది కవితా సంపుటాలు, మూడు కథా సంపుటాలు, మూడు నవలలు రాశారు. ఆమే ప్రముఖ రచయిత్రి శైలజా మిత్ర. సాహిత్యానికి తాను చేసిన సేవకు గుర్తుగా తెలుగు యూనివర్సిటీ నుండి కీర్తి పురస్కారం సైతం అందుకున్న ఆమె పరిచయం ఆమె మాటల్లోనే...

సాహిత్యమే నాతోడై నిలిచింది

చిత్తూరు జిల్లాలోని, చిన్నగొట్టిగల్లు గ్రామంలో పుట్టాను. మాది మధ్యతరగతి కుటుంబం. అమ్మ తెలికిచెర్ల అనసూయాదేవి, గృహిణి. మా నాన్న తెలికిచెర్ల శేషగిరిరావు (రిటైర్డ్ మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్). వీరికి మేము ఆరుగురు సంతానం. నాకు ముగ్గురు అన్నయ్యలు, ఒక అక్క, ఒక చెల్లి. నేను ఐదవదాన్ని. మేము ఏం తిన్నామో ఏమో గుర్తులేదు కానీ క్రమశిక్షణ నరనరాన ప్రవహించేలా ఉండేది మా ఇంటి వాతావరణం. ఏది జరిగినా టైమ్ ప్రకారం జరగాలనేదే మా నాన్న ఆశయం. ఒక్క మాట బయటకి వినిపించకూడదు. శబ్దం వచ్చేలా నవ్వకూడదు. అలా కాదని ఏమి జరిగినా కఠిన శిక్షలు అమలు చేసేవారు. చదువు తప్ప మరో మాట వినిపించేది కాదు. ఎన్ని మార్కులు? అనేదే కొలమానం. అలాంటి ఇంట్లో పెరిగిన నేను. స్కూల్లో పాడటం తప్ప మాట్లాడటమే తెలియదు. ఇలా స్వతంత్ర భావమంటే ఏంటో తెలియని వాతావరణంలో పెరిగాను. ఇంత చేసినా నాకు అమ్మకన్నా నాన్నంటే ఎంతో ఇష్టం, గౌరవం. ఉన్నతంగా జీవించడం అంటే డబ్బు సంపాదించడం కాదు. ఔన్నత్యంతో జీవించడం అని చెప్పే నాన్న మాటలు నన్ను ఎప్పుడూ వెంటాడుతుండేవి. జీవితమంటేనే తెలియని ఆ రోజులు తలుచుకుంటుంటే సంతోషంగా ఉంటుంది అంటే అవే బావున్నాయి కదానిపిస్తుంటుంది.

గాత్రం మూగబోవడంతో...

చిన్నతనం నుండీ కర్నాటక సంగీతమంటే ప్రాణం. స్కూలు, కాలేజీ రోజుల్లో ప్రతి కార్యక్రమంలో పాల్గొనేదాన్ని. పాటలే నా ప్రపంచంగా బతికేదాన్ని. డిగ్రీ వరకు పూర్తి చేశారు. పెండ్లి తర్వాత 1987లో హైదరాబాద్‌లో అడుగు పెట్టాను. తర్వాత దాదాపు పదేండ్ల పాటు పిల్లలు, వారి సంరక్షణ, కుటుంబ బాధ్యతలతో సాహిత్యం, సంగీతం అనే మాటలు మరచిపోయాను. కొన్ని అనారోగ్య కారణాల వల్ల నా గాత్రం మూగపోవడంతో పాడలేకపోయా. దాంతో చాలా కుంగిపోయా. అయితే నేను అప్పటి వరకు పాడిన పాటలు చాలా వరకు నేను రాసినవే కావడంతో నాలో సాహిత్యం కూడా ఉందని గుర్తించి కొందరు పెద్దలు ప్రోత్సహించారు. అపుడప్పుడూ కవితలు రాస్తూ ఆంధ్రభూమికి పంపుతుండేదాన్ని. డిగ్రీ పూర్తి చేసినా సరైన ఉద్యోగం కూడా చేయలేకపోయాను.

సాహిత్యానికీ ఓ ప్రపంచం

1996లో మా నాన్న చనిపోయారు. అప్పుడు అమ్మ నాతోనే ఉంది. అమ్మను పరామర్శించడానికి వచ్చిన ఒక దూరపు బంధువు డా॥ పోతుకూచి సాంబశివరావు మా ఇంటికి వచ్చారు. మాటల సందర్భంలో అమ్మ నా కవితల గురించి చెప్పింది. వాటిని చూసి 'నీకు సాహిత్యంలో మంచి భవిష్యత్ ఉంది' అని ప్రోత్సహించి వారి సభలకు ఆహ్వానించేవారు. సాహిత్యానికి కూడా ఒక ప్రపంచం ఉందని అప్పుడే నాకు అర్థమయింది. అప్పటి నుండి ఆ సభల్లో చాలా యాక్టివ్‌గా పని చేయడం మొదలుపెట్టాను. అలాగే నా రచనలు కూడా పెరిగాయి.

సాహితీ పెద్దల ప్రోత్సాహం

1997లో నా తొలి కవితా సంపుటి 'శంఖారావం' ప్రచురించాను. అది డా॥సి.నారాయణరెడ్డి ఆవిష్కరించడంతో నా జీవితంలో సాహితీ దీపం వెలిగింది. 'నీ కవిత్వంలో జీవం ఉంది. నువ్వు నిలబడ గలవు. అయితే కవిత్వానికి కృషి అక్కర్లేదు. వాస్తవం ఉంటే చాలు. కష్టపడి రాసేది కవిత్వం కాదు. ఇష్టపడి రాస్తేనే అది కవిత్వం అవుతుంది' అని అప్పుడు ఆయన అన్న మాటలు నాకంతగా అర్థం కాలేదు. గుంటూరు శేషేంద్ర శర్మకు నా రచన పంపాను. వారు పంపిన కార్డులో 'నీ కవిత్వం పరిమళ భరిత కాంతి బింబం, కొనసాగించు ఆశీస్సులతో' అని పంపారు. ఇలా సాహితీ పెద్దల ప్రోత్సాహంతో నాపై నాకు నమ్మకం వచ్చింది. బయటి ప్రపంచంలోకి వెళ్ళే కొద్ది చాలా విషయాలు తెలుసుకున్నాను. సాహితీ ప్రపంచంలో మనల్ని మనం కాపాడుకోవడం కూడా చాలా అవసరమని గుర్తించాను. అప్పటి నుండి ప్రతి అడుగూ జాగ్రత్తగా వేయడానికే ప్రయత్నించాను.

నవలలు ధారావాహికలుగా

నేను ఇష్టంగా రచించిన కవితా సంపుటి 'అంతర్మథనవేళ'. ఈ గ్రంథానికి శ్రీశ్రీ ఉత్తమ కవితా పురస్కారం అందుకున్నాను. ఆ తర్వాత రచించిన కవితా సంపుటి 'రాతి చిగుళ్ళు'. దీనికీ మంచి గుర్తింపు వచ్చింది. ఆరుద్ర సాహితీ పురస్కారం, ఉమ్మడి శెట్టి కవితా పురస్కారం గెలుచుకుంది. 'అడ్డా' కథా సంపుటికి రమ్యసాహితీ, పెనుగొండ వారి ఉత్తమ కథా రచయిత్రిగా పురస్కారం అందుకున్నాను. ఇవే కాకుండా మూడు నవలలు రచించాను. మొదటిది 'ఏనావది ఏ తీరమో" ఆంధ్రభూమిలో ఉగాది నవలల పోటీలో సాధారణ బహుమతికి ఎంపికై అందులోనే ధారావాహికంగా ప్రచురింపబడింది. అయితే ఒక గ్రంథంగా రూపుదిద్దుకోలేదు. అందుకే సోషియల్ మీడియాలో అందరూ చదివేలా ఏర్పాటు చేసాను. రెండవ నవల 'ఆకుపచ్చని జాబిలి' చిత్ర మాసపత్రికలో ప్రచురింపబడింది. మూడవ నవల 'నేలమీది నక్షత్రాలు' పొయట్రీ.కామ్ అనే వెబ్‌సైట్‌లో ధారావాహికంగా ప్రచురించబడింది. అలాగే దాదాపు 600 గ్రంథాల వరకు సమీక్ష, విమర్శ చేసేందుకు 'నేటినిజం' అవకాశం కల్పించింది. ఇవే కాకుండా దాదాపు వంద సమీక్షల వరకు వివిధ పత్రికల్లో వచ్చాయి.

కొన్ని ఇబ్బందులు ఎదుర్కొని

కవిత్వం, కథలతో పాటు నవలలు, వ్యాసాలు, సమీక్షలు, విమర్శనా వ్యాసాలు, ఇంటర్వ్యూలు వరుసగా రచనలు చేసాను. ఆంగ్లంపై కాస్తంత పట్టు ఏర్పడటంతో 'సిల్వర్ లైన్స్' అనే ఆంగ్ల కవితా సంపుటిని ప్రచురించాను. తర్వాత అనువాదంపై ఆసక్తి కలిగి నా సొంత రచనలతో పాటు దాదాపు 12 మంది రచనలు తెలుగు నుండి ఆంగ్లంలోకి అనువాదం చేసాను. అయితే అనువాదం చేసిన తర్వాత ఆర్థిక విషయంలో, గుర్తింపు విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నాను. వారికి గట్టిగా సమాధానం చెప్పే ధైర్యం లేక అనువాదాలు చేయడమే మానేశాను.

ఒక ఉనికి అవసరం

వ్యక్తిత్వం కోల్పోతే మనిషి బతికున్నా చని పోయినట్లే. అందుకే జీవితం ఒకరి చెప్పు చేతల్లో ఎందుకుండాలి? అనిపించేది. స్త్రీ కావచ్చు, పరుషుడు కావచ్చు ఎవరికైనా ఒక ఉనికి అవసరం. అది వారికున్న ప్రతిభ ఆధారంగానే వస్తుంది. సంగీతం, సాహిత్యం, నృత్యం, ఎంబ్రాయిడరీ, అల్లికలు వంటివన్నీ నాకు నచ్చిన, వచ్చిన ప్రతిభలే. కాకుంటే కాలానుగుణంగా కొన్ని వాటంతట అవే మరుగున పడిపోతాయనేది నా విషయంలోనే నిజమయ్యింది. సాహిత్యం ఒక్కటే ఇప్పటి వరకు నాకు తోడుగా నిలిచింది. సాహిత్య పరంగా ఎన్నో పురస్కారాలు, సత్కారాలు అందుకున్నాను. అన్నింటికి మించి నా రచనలకు ఓ ప్రత్యేకమైన గుర్తింపు నిచ్చించి పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం వారి నుండి అందుకున్న కీర్తి పురస్కారం. అలాగే ఉత్తమ విమర్శకురాలిగా అమృతలత ద్వారా నాకు అందించిన అపురూప అవార్డు నా సాహితీ ప్రమాణాన్ని పెంచాయనే చెప్పాలి. ప్రతి పురస్కారం సమాజం పట్ల మరింత బాధ్యత పెంచేదిగానే భావిస్తాను.

- సలీమ

పెండ్లి తర్వాత స్వేచ్ఛ దొరికింది

పెండ్లి తర్వాత ఓ కొత్త వాతావరణం దొరికింది. అక్కడ ఎంత మాట్లాడినా ఏమీ అనరు. ఎంత నవ్వినా ఎందుకని ప్రశ్నించరని తెలిసి నా ఆనందానికి అవధుల్లేవు. అయితే ఏం మాట్లాడాలి? ఎలా మాట్లాడాలి? అనే విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కున్నా. అదొక వింత అనుభూతి. అయితే స్వేచ్ఛ దొరికింది. మా అత్తయ్య సుశీలమ్మ అమ్మను మించి చూసుకునేవారు. ఆడపడుచులు స్నేహితుల్లా కలిసిపోయారు. కుటుంబంలో ఆర్థిక సమస్యలున్నా నన్ను ఒక్క మాట అనేవారు కాదు. నా భర్త స్నేహితుడిలా నా మాటకు విలువిచ్చేవారు. ఎదిగిన తర్వాత నా పిల్లలు కూడా నాకెంతో సహకరించారు. కొన్ని ఇబ్బందులు వచ్చినా సంతోషంగానే జీవించాను. పెండ్లి తర్వాతే ఎంఏ తెలుగు, రచన జర్నలిజం కాలేజీలో పిజిడిసిజె చదువుకున్నాను.





గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వే ఉద్రిక్తం

(మొదటిపేజీ తరువాయి)



కుండపోతగా వర్షం కురుస్తున్నా కొదుమూరు, వందనం గ్రామాల్లో సర్వే నిర్వహించారు. ఆదివారం నాడు సర్వే చేసేందుకు వచ్చిన అధికారులను రైతులు అడ్డుకోవడంతో మంగళవారం ఖమ్మం, వైరా సర్కిళ్ల పరిధిలోని 300 మందికి పైగా పోలీసులను మోహరించి సర్వే చేపట్టారు. రైతులకు మద్దతుగా వస్తున్న సీపీఐ(ఎం), సీపీఐ, కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. సీపీఐ(ఎం) చింతకాని మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మండల కమిటీ సభ్యులు ఉపేందర్‌ను అరెస్టు చేసి కొణిజర్ల పోలీసుస్టేషన్‌కు తరలించారు.

రెండు ఊళ్ల దిగ్బంధం..

ఉదయాన్నే కొదుమూరు, వందనం గ్రామాలను పోలీసులు చుట్టుముట్టారు. నిర్వాసిత రైతుల ఇళ్ల, రోడ్లపైన మరికొందరు పహారా కాశారు. రైతులు ఎవరూ ఇండ్ల నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. రెండు గ్రామాల నుంచి వెళ్లే దారులన్నీ బారికేడ్లతో మూసివేశారు. అటుగా వచ్చిన ప్రతి ఒక్కరినీ ఎవరు? ఏమిటి? అని ఆరా తీశారు. వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలను సైతం అన్ని వివరాలు తెలుసుకున్నాకే అనుమతించారు. వాహనాలపై వచ్చేవారి ఆధారాలను తనిఖీ చేశారు. ఐడీ కార్డులను పరిశీలించారు. రైతుసంఘాలు, వివిధ పార్టీల నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ఉన్నతాధికారుల నుంచి సీరియస్ ఆదేశాలు రావడంతోనే ఈ సర్వే చేస్తున్నామని, ఎట్టిపరిస్థితుల్లో ఎవరు అడ్డుపడినా సర్వే ఆగదని ముందుగానే అధికారులు వివిధ పార్టీలు, రైతుసంఘాల నేతలకు చెప్పారు. జోరు వాన, మోకాళ్లలోతు బురదలోనూ సర్వే కొనసాగించారు.

అరెస్టులు.. అడ్డగింతలు..

తెలంగాణ రైతుసంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబుతో పాటు మరికొందరిని ఖమ్మం శివారు పుట్టకోటలోనే పోలీసులు అడ్డగించి, వెనక్కు పంపారు. సీపీఐ(ఎం)మండల నాయకులను అరెస్టు చేసి, కొణిజర్ల స్టేషన్‌కు తరలించారు. అడిషనల్ డీసీపీ సుభాష్‌చంద్రబోస్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, ఏసీపీలు రవి, నర్సయ్య, రెహమాన్, ఖమ్మం, వైరా కమిషనరేట్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు 300 మంది వరకు పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

సర్వే నిర్వహణ తీరు...

మండలంలోని కొదుమూరు, వందనం, నాగిలిగొండ, నేరడ, ప్రొద్దుటూరు రెవెన్యూలలో సుమారు 300 ఎకరాలు గ్రీన్‌ఫీల్డ్ హైవే కింద సేకరించాలి. వీటిలో కొదుమూరు, వందనం మినహా మిగిలిన గ్రామాల్లో సర్వే పూర్తయింది. ప్రజాభిప్రాయ సేకరణనూ వ్యతిరేకించారు. ఈ రెండు గ్రామాల ప్రజలు ఎంతకూ ఒప్పుకోకపోవడంతో దౌర్జన్యంగా మంగళవారం సర్వే నిర్వహించారు. ఈ సర్వేను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష్ అభినవ్ పర్యవేక్షించారు. ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరావు, వెంకట్రావు, నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ దుర్గాప్రసాద్, మేనేజర్ పద్మ, సైట్ ఇంజినీర్లు తేజా, వెంకట్, చింతకాని, కొణిజర్ల, ఖమ్మం రూరల్ తహశీల్దార్లు మంగీలాల్, సైదులు, సుమ, ఇతర రెవెన్యూ సిబ్బంది నిర్వహించారు.

బలవంత భూసేకరణ సరికాదు..

బొంతు రాంబాబు, తెలంగాణ రైతుసంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి

ఓవైపు జోరుగా వర్షం వస్తున్నా ఉదయాన లేచేసరికి రెండు గ్రామాలను పోలీసులు చుట్టుముట్టారు. రెవెన్యూ అధికారులు బలవంత భూసేకరణ చేపట్టారు. ఎకనమిక్ కారిడార్ పేరుతో అదానీ కోసం చేస్తున్న బలవంతపు భూసేకరణను రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కేసీఆర్ సర్కారు ఆపాలి. రైతులు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నా వాటిని లక్ష్యపెట్టకుండా సేకరిస్తున్నారు. కొత్త కలెక్టరేట్‌కు చెల్లించినట్టుగా ఖమ్మానికి సమీపంలో ఉన్న ఈ గ్రామాల భూములకు కూడా పరిహారం చెల్లించాలి.

నిర్బంధించి సర్వే చేస్తున్నారు..
వేముల సతీష్, కొదుమూరు

రెండు జాతీయ రహదారులు మా భూమిలో నుంచి వెళ్తున్నాయి. ఉన్న నాలుగు ఎకరాలు పోతున్నాయి. రూ.కోటిన్నర ఎకరం ఉంటే రూ.25 లక్షలు పరిహారం ఇస్తున్నారు. ఇండ్ల నుంచి బయటకు రాకుండా పోలీసులను పెట్టి బలవంతంగా సర్వే చేస్తున్నారు. రైతులను నిర్బంధించి సర్వే చేయడం న్యాయమేనా?

భారీ వర్షం.. పొంగుతున్న వాగులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి/మహాదేవ్‌పూర్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 గంటలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో వాగులు, చెరువులు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. రహదారులు ధ్వంసమై రాకపోకలు స్తంభించాయి. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో ప్రజలు బయటకు రాలేని పరిస్థితి. దాంతో వాతావరణ శాఖ జిల్లాలో రెడ్ అలర్ట్ ప్రకటించింది. వరంగల్ జిల్లాలో సగటున 18.6 సెం.మీ. వర్షపాతం నమోదు కావడం గమనార్హం. మహబూబాబద్ జిల్లాలో 10.3, ములుగు జిల్లాలో 3.8 శాతం సగటు వర్షపాతం నమోదైంది.

వరంగల్ జిల్లా వట్టివాగు ఉధృతితో నెక్కొండ మండలకేంద్రం నుంచి గూడూరు మధ్య రాకపోకలు స్తంభించాయి. పంటలు, చేలు నీట మునిగాయి. రోడ్లు, కల్వర్టులు కొట్టుకుపోయాయి. చెన్నారావుపేట మండలంలో నర్సంపేట, పాతముగ్దుంపురం రహదారిపైకి వరదనీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వరదతో గోపనపల్లి, అనంతారం మధ్య రాకపోకలు బందయ్యాయి. కల్లెడ, అన్నారం షరీఫ్ గ్రామాల మధ్య ఆకేరువాగు ఉధృతితో రావూరు, కల్లెడ బ్రిడ్జిపై రాకపోకలు నిలిచాయి. హన్మకొండ జిల్లా ఐనవోలు మండలంలో పంథిని వద్ద వరంగల్-ఖమ్మం రహదారిపై రాకపోకలు, వరదతాకిడికి ఐనవోలు మండల కేంద్రం నుంచి గర్మిల్లపల్లి గ్రామానికి మధ్య రహదారులు, కల్వర్టులు పూర్తిగా దెబ్బతిన్నాయి. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో భీమునిపాదం జలపాతం ఉధృతంగా ప్రవహిస్తుండటంతో సందర్శకులకు అనుమతి నిరాకరించారు. ధర్మసాగర్ మండలం ధర్మపురంలో పిడుగుపడి 25 గొర్రెలు మృత్యువాతపడ్డాయి.

మత్తడిపోస్తున్న చెరువులు

ములుగు జిల్లా రామప్ప చెరువు పూర్తి స్థాయి నీటిమట్టం 38 అడుగులు కాగా ప్రస్తుతం వరద ఉధృతితో 29.1 అడుగులకు చేరింది. రామన్నగూడెం వద్ద గోదావరి నీటి మట్టం 71.87 అడుగులకు చేరింది. లక్నవరం చెరువు పూర్తి స్థాయి నీటిమట్టం 33 అడుగులు కాగా ప్రస్తుతం 28.1 అడుగులకు చేరింది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం మాదన్నపేట చెరువుకు వరద చేరడంతో మత్తడి పోస్తున్నది. పర్వతగిరి మండలం గోపనపల్లి ఊరచెరువుకు వరద తాకిడితో మత్తడి పడింది.

ప్రాజెక్టుల నుంచి దిగువకు నీరు విడుదల

భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలంలోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీలోకి ఇన్‌ఫ్లో 5,64,570 క్యూసెక్కుల వరదనీరు వస్తుండటంతో 75 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. కన్నాయిగూడెం మండలం సమ్మక్క బ్యారేజీలోకి ఇన్‌ఫ్లో 7,89,940 క్యూసెక్కుల వరదనీరు వస్తుండగా 59 గేట్లు ఎత్తి కిందికి నీటిని వదిలారు. వరంగల్ జిల్లాలోని ఖానాపురం మండలం పాకాల సరస్సులోకి నీటి మట్టం 21 అడుగులకు చేరింది.

బ్యారేజీల బ్యాక్ వాటర్‌తో భారీగా నష్టం

కొంత ఆలస్యంగానైనా వర్షాలు కురవడంతో రైతుల్లో వెల్లువెరిసిన ఆనందం కొన్ని రోజుల్లోనే ఆందోళనగా మారింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కాళేశ్వరం ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరిగింది. దీనికి అనుసంధానంగా జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో నిర్మించిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలూ నిండి బ్యాక్ వాటర్ పంట పొలాల్లోకి చేరుతోంది. దాంతో నదికి రెండు వైపులా రెండు మూడు కిలోమీటర్ల పరిధిలో ప్రవహిస్తూ వందల ఎకరాల పంటలను ముంచుతోంది. బ్యాక్ వాటర్ కారణంగా వేల ఎకరాల్లో పత్తి, వరి, మిర్చితోపాటు ఇతర పంటలు నీళ్లపాలవుతున్నాయి. ఇలా పంట నీట మునిగినప్పుడల్లా అధికారులు సర్వే జరిపి, పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నారే శాశ్వత పరిష్కారం చూపడం లేదని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్నారం బ్యారేజీ కింద అన్నారం చంద్రుపల్లి, మద్దులపల్లి, నాగేపల్లి పూసుకుపల్లి, కుంట్లం, బలిజాపూర్, కన్నెపల్లి, మెటపల్లి, పలుగుల గ్రామాలకు సంబంధించిన సుమారు 350 ఎకరాలు మునుగుతున్నాయని ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య తెలిపారు. మేడిగడ్డ బ్యారేజీ పరిధి మహాదేవపూర్, బొమ్మాపూర్, సూరారం, బెగ్లూర్, బ్రాహ్మణపల్లి, అంబట్‌పల్లి, కుదురుపల్లి, ఎడపల్లి గ్రామాలకు సంబంధించిన సుమారు 340 ఎకరాల పంటలు తరచూ నీట మునుగుతున్నాయని మండల రైతు సంఘం నాయకులు వామన్‌రావు తెలిపారు. 2019 నుంచి ఇదే తంతు జరుగుతున్నా రైతులను ఆదుకున్న దాఖలాలు లేవన్నారు.

పలు జిల్లాల్లో వర్షాలతో నష్టం

వికారాబాద్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. ధరూర్ మండలంలోని కోట్‌పల్లి ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 24 అడుగులు కాగా 23 అడుగుల మేర వరద నీరు చేరింది. భుగ్గ వాగు, నర్సాపూర్ వాగు, ఎన్నారం వాగు, జిన్నారం నాలుగు వాగుల ద్వారా ప్రాజెక్టులోకి భారీగా వచ్చి చేరుతోంది. రోడ్డు పైకి నుంచి నీరు ప్రవహించడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రంగారెడ్డి జిల్లా నార్సింగి గ్రామానికి చెందిన క్యాతం యాదయ్యయాదవ్.. తన పొలం వద్ద మందపెట్టిన 200 గొర్రెల్లో 26 మృత్యువాత పడ్డాయి. దాదాపు రూ.రెండు లక్షల నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపారు.

ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం తీర్థాల వద్ద ఆకేరు వాగు బ్రిడ్జి పై నుంచి వరద పొంగడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఓ రైతు తమ పశువుల తోలుకుని వంతెన దాటుతుండగా ఒక ఆవు నీటిలో కొట్టుకుపోయింది. ఖమ్మం నగరంలో మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. పాత బస్టాండ్ సెంటర్‌లో మోకాళ్లలోతు నీరు నిలువడంతో వాహనదారులు, విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో వర్షపు నీరు ఇండ్లలోకి చేరుతున్నాయి. కూసుమంచి మండలం నరసింహులగూడెం - కిష్టారం గ్రామాల మధ్య ఉన్న వాగు పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పాలేరు జలాశయం నిండుకుండను తలపిస్తున్నది. పూర్తి స్థాయి నీటి మట్టం 23 అడుగులు కాగా ప్రస్తుతం 22 అడుగులకు నీరు చేరింది. వైరా రిజర్వాయర్ 18.3 అడుగులకు గాను 17.3 అడుగులకు నీరు చేరింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గోదావరి మంగళవారం సాయంత్రం 6 గంటలకు 38.8 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. రాత్రికి మూడు నుంచి నాలుగు అడుగులు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు.

రాజకీయ లబ్ది కోసమే మణిపూర్ మంటలు

(మొదటిపేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. సీపీఐ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లిబర్టీ చౌరస్తా నుంచి ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శనను నిర్వహించారు. 'మణిపూర్ సీఎం రాజీనామా చేయాలి, ప్రధాని మోడీ ప్రజలకు క్షమాపణ చెప్పాలి, బీజేపీ కో హటావో... దేశ్‌కో బచావో, మణిపూర్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ గద్దెదిగాలి, మహిళలను నగ్నంగా ఊరేగించిన వారిని ఉరితీయాలి, మత రాజకీయాలు, విద్వేషాలకు వ్యతిరేకంగా పోరాడతాం, హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలి'అంటూ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులు ప్రదర్శించి పెద్దఎత్తున నినాదాలు చేశారు.

మణిపూర్ హింస వెనుక కేంద్రం పెద్దలు : తమ్మినేని

మణిపూర్ హింస వెనుక కేంద్రం పెద్దలున్నారనీ, వారి ఆశీర్వాదంతోనే సీఎం బీరెన్‌సింగ్ అల్లర్లను ప్రోత్సహిస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. అక్కడ తలలు నరకడం, సామూహిక లైంగికదాడులకు పాల్పడడం, దోపిడీలు, భయంకరమైన హింసాకాండ కొనసాగుతున్నదని అన్నారు. కుకీ, మైతీ అనే తెగల మధ్య జరుగుతున్న ఘర్షణగా చెప్తున్నా అది వాస్తవం కాదన్నారు. రెండు, మూడు నెలల నుంచి హింసాకాండ కొనసాగుతున్నా కేంద్రం, మణిపూర్ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని చెప్పారు. బీజేపీ ఎంపీ స్థానాలు రెండు నుంచి 300కు పెరిగాయన్నారు. చేసిన అభివృద్ధి గురించి చెప్పి ప్రజలను ఓట్లు అడగడం లేదన్నారు. మత ఘర్షణలను సృష్టించి 2024లో మళ్లీ అధికారంలోకి రావాలని కుట్ర చేస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) బిల్లును ముందుకు తెస్తున్నదని అన్నారు. మహిళలు, పురుషులు సమానంగా ఉండే చట్టాలను తేవాలని కేంద్రాన్ని ఆయన డిమాండ్ చేశారు. రాజద్రోహం, ఉపా వంటి చట్టాలను ప్రయోగిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ యూసీసీ పేరుతో మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆ బిల్లు తెస్తే హిందూ, ముస్లింల మధ్య ఘర్షణ వస్తుందనీ, దానివల్ల ఎన్నికల్లో బీజేపీ ఓట్లు పొందొచ్చన్న కుట్ర ఉందనీ, ఆ కుట్రబుద్ధిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీని ఓడించడం కోసమే 26 ప్రతిపక్ష పార్టీలు ఐక్యమయ్యాయని వివరించారు. రాష్ట్రంలోనూ అలాంటి ఐక్యత కోసం కృషి చేస్తున్నామని అన్నారు. సీఎం కేసీఆర్ యూసీసీపై స్పష్టమైన ప్రకటన చేశారని గుర్తు చేశారు. వైసీపీ, టీడీపీ ఖండించడం సంతోషకరమని చెప్పారు.

సంపదను అదానీకి కట్టబెట్టే కుట్ర : నారాయణ

మణిపూర్‌లో సంపదను అదానీకి కట్టబెట్టే కుట్ర జరుగుతున్నదనీ, 54 వేల ఎకరాల భూమిని అప్పగించారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శించారు. భూగర్భ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని చెప్పారు. మణిపూర్ చైన్ ద్వారా ఆయుధాలతో ఉగ్రవాదులు దేశంలోకి చొరబడుతున్నారని అన్నారు. కేంద్రం, మణిపూర్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వారి వద్ద ఆయుధాలను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. అక్కడ అల్లర్లను అరికట్టాలనీ, శాంతిని నెలకొల్పాలంటూ ఇప్పటి వరకు ప్రధాని మోడీ కోరలేదన్నారు. పార్లమెంటు సమావేశాలు ప్రారంభమయ్యే ముందు రోజు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియోలను ఉద్దేశపూర్వకంగా విడుదల చేశారని అన్నారు. విపక్షాలు ఈ అంశంపై చర్చకు పట్టుబడతాయనీ, సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించినందున చర్చకు అవకాశం లేదంటూ కేంద్రం తప్పించుకుంటున్నదని వివరించారు. ప్రజాసమస్యలు చర్చకు రాకుండా కుట్ర చేసిందన్నారు. మోడీ ప్రభుత్వం ఒక్క క్షణం కూడా అధికారంలో ఉండేందుకు వీల్లేదని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అధికారాన్ని శాశ్వతంగా నిలబెట్టుకునేందుకు బీజేపీ కుట్ర చేస్తున్నదని విమర్శించారు.

బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మత విద్వేషాలను రెచ్చగొడుతున్నదని చెప్పారు. మణిపూర్‌లో మహిళల పట్ల వ్యవహరించిన తీరు ఉగ్రవాదుల కంటే ప్రమాదకరమనీ, వారిని కఠినంగా శిక్షించేందుకు కొత్త చట్టాలను తేవాల్సిన అవసరముందని సూచించారు. లైంగిక దాడులకు పాల్పడుతున్న వారిలో 80, 90 శాతం బీజేపీకి చెందిన వారే ఉన్నారని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్నపుడే నాడు గుజరాత్‌లో గోద్రా ఘటన, నేడు మణిపూర్‌లో హింసాకాండ కొనసాగుతున్నదని చెప్పారు. సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా మాట్లాడుతూ భేటీ పడావో భేటీ బచావో అంటూ నినదించిన ప్రధాని మోడీ వారి విషయంలో ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి మాట్లాడుతూ మహిళలపై లైంగిక దాడులు జరుగుతుంటే కేంద్రం, మణిపూర్ ప్రభుత్వం ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. డబుల్ ఇంజిన్ సర్కారు అంటే మహిళలకు రక్షణ లేకుండా చేయడమేనా?అని అడిగారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహ, సీపీఐ(ఎం) హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఎం దశరథ్ సమన్వయకర్తలు వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్‌బాబు, జె బాబురావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వివిఎస్ బోస్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్ ఛాయాదేవితోపాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు, రేపు విద్యాసంస్థలకు సెలవు

(మొదటిపేజీ తరువాయి)

బుధ, గురువారం రెండురోజులపాటు అన్ని విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. అందుకు సంబంధించి తక్షణమే ఉత్తర్వులను జారీ చేయాలంటూ విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ఈనెల 20 నుంచి వరుసగా మూడు రోజులపాటు రాష్ట్రంలోని విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. సోమ, మంగళవారం మాత్రమే విద్యాసంస్థల్లో తరగతులను నిర్వహించారు.

ఇప్పుడు మళ్లీ బుధ, గురువారం రెండురోజులపాటు సెలవులు ప్రకటించడం గమనార్హం. అందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్యాశాఖ సంచాలకులు ఎ శ్రీదేవసేన విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలన్నింటికీ సెలవులు వర్తిస్తాయని స్పష్టం చేశారు. సెలవులు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్జేడీలు, డీఈవోలను ఆమె ఆదేశించారు. అయితే ఈనెల 28న మొహర్రం తొమ్మిదో రోజు ఐచ్ఛిక సెలవు, శనివారం మొహర్రం పదో రోజు సాధారణ సెలవు, మరుసటి రోజు ఆదివారం. దీంతో వచ్చే సోమవారం విద్యాసంస్థలు తెరుచుకుంటాయని చర్చ జరుగుతున్నది.

కుకీలపై సంఘపరివార్ దుష్ప్రచారం

కుకీలు మయన్మార్ నుంచి వచ్చినవారిగా చిత్రీకరణ

- అన్నదమ్ముల్లాంటి కుకీ, మైతీల మధ్య చిచ్చు

మణిపూర్‌పై ప్రత్యేకం కథనం



మణిపూర్‌లో సంఘ్‌పరివార్ విద్వేష విత్తును నాటింది. ఇక్కడ, ఆర్ఎస్ఎస్ మద్దతు గల సంస్థలు ద్వేషపూరిత ప్రచారానికి ఉపయోగించే రెండు అంశాలు కొండ ప్రాంతంలో గసగసాల సాగు, అటవీ నిర్మూలన. ఈ రెండు సమస్యలకు కుకీలే కారణమని కొన్నాళ్లుగా ఆర్ఎస్ఎస్ విస్తృత ప్రచారం జరుపుతున్నది. ఇందుకోసం ఆన్‌లైన్ మీడియాను పెంచి పోషించింది. అన్నదమ్ముల్లాంటి కుకీ, మైతీల మధ్య చిచ్చుకు దీన్నే ఆయుధంగా వాడుకుంటుంది. మణిపూర్ హైకోర్టు మెయితీలకు షెడ్యూల్డ్ తెగ హోదాను ఇవ్వడాన్ని పరిగణనలోకి తీసుకున్న తరువాత, రాష్ట్రంలో చెలరేగిన అల్లర్లు దాదాపు 84 రోజులుగా రగులుతున్నాయి.

న్యూఢిల్లీ నుంచి ప్రత్యేక ప్రతినిధి
జె.జగదీశ్వరరావు

నిజమే, మణిపూర్‌లోని పర్వత ప్రాంతంలో 15,000 ఎకరాలకు పైగా గసగసాలు పండిస్తున్నారు. దీనిని కుకీ రైతులు పండిస్తారు. ఇదే వారి ప్రధాన ఆదాయ వనరు. అయితే డ్రగ్స్ మాఫియాతో గసగసాల సాగుకు ముడిపెట్టినట్టు ప్రచారం జరుగుతున్నది. గసగసాలు తినదగినవి. దీని పూలను మందుల తయారీకి వాడుతున్నారు. డ్రగ్స్ మాఫియా మైతీ వర్గానికి చెందిన రాజకీయ నాయకులు, వ్యాపారుల చెప్పు చేతుల్లోనే ఉంది. అడవుల వేట విషయంలోనూ ఇదే పరిస్థితి. నరికిన చెట్లను మైతీ అధినేతలు కొనుగోలు చేస్తారు. కుకీలు దీని నుంచి చిన్న మొత్తాన్ని పొందుతారు. అయితే ఈ అడవిని మైతీ వ్యాపారులు స్వాధీనం చేసుకోవాలని కుట్ర పన్నుతున్నారు. మాఫియా గ్రూపులను అణిచివేసేందుకు చర్యలు తీసుకోకుండా సంఘ్ పరివార్, బీజేపీ ప్రభుత్వం కుకీ వ్యతిరేక ప్రచారానికి నాయకత్వం వహిస్తున్నాయి. మరోవైపు దశాబ్దాలుగా నివాసముంటున్న కుకీలు మయన్మార్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వాళ్లుగా చిత్రీకరిస్తూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు.


దీంతో ఏర్పడిన విషపూరిత వాతావరణం మణిపూర్‌ను అల్లర్ల భూమిగా మార్చింది. ఇప్పుడు లోయలో కుకీలు, పర్వత ప్రాంతాల్లో మైతీలు నివసించడం అసాధ్యం. ఇంతలో మతపరమైన దాడులు జరిగాయి. కుకీలు ఎక్కువగా క్రైస్తవులు కావడంతో సంఘ్ పరివార్ కుకీ వ్యతిరేక ప్రచారం ముసుగులో క్రైస్తవ వ్యతిరేకతను చాటగలిగింది. లోయలోని మైతీ క్రైస్తవుల 276 చర్చిలను కూల్చివేయడమే ఇందుకు నిదర్శనం. మైతీ చర్చిలు సాధారణంగా తాత్కాలిక నిర్మాణాలు. ప్రతి ప్రాంతంలోని చిన్న వర్గాల అవసరాల కోసం నిర్మించిన ఈ చర్చిలు తక్కువ సమయంలోనే కూల్చివేయబడ్డాయి. బాగా కట్టిన ఇరవై ఐదు కుకీ చర్చిలు కూడా ధ్వంసమయ్యాయి.

మణిపూర్‌లో బీజేపీ రహస్యంగా, బహిరంగంగా మద్దతిచ్చే ఉగ్రవాద సంస్థలైన అరంబై తెంగోల్, మైతీ లీపున్‌లతో ఒకవైపు, కుకీ సాయుధ గ్రూపులతో మరోవైపు యుద్ధం లాంటి పోరాటం జరుగుతోంది. మైతీ దుండగులు చెలరేగుతుండగా రాష్ట్ర పోలీసులు నిష్క్రియంగా ఉన్నారు. పోలీసు ఆయుధాల నుంచి 4000కు పైగా తుపాకులు ఎక్కడ మాయమయ్యాయన్న ప్రశ్నకు సమాధానం లేదు. అదే సమయంలో, ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ కూడా నలభై కుకీ ఉగ్రవాదులను చంపామని పేర్కొన్నారు. 2017 మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ మాత్రం కుకీ తిరుగుబాటు సంస్థలతో రహస్య చర్చలు జరిపారు.

వంద మందికి పైగా మరణించినట్టు అధికారికంగా ధ్రువీకరించబడినప్పటికీ, వివిధ ఏజెన్సీలు సుమారు 200 మరణాలు సంభవించినట్టు సూచిస్తున్నాయి. వెయ్యి మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఐదు వేలకు పైగా ఇండ్లు దగ్ధమయ్యాయి. దాదాపు రెండు వందల గ్రామాలు అగ్నికి ఆహుతయ్యాయి. 60,000 మంది శరణార్థులుగా మారారు. మూడు, నాలుగు అంతస్తుల ఇండ్లు నేలమట్టమయ్యాయి. రాష్ట్రంలోని సీనియర్ నేతలకు కూడా భద్రత లేదు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వోద్యోగుల ఇళ్లపై దాడులు జరుగుతున్నాయి. మాజీ సైనికుని భార్యతో సహా మరో ఇద్దరిని నగ్నంగా ఊరేగించారు. మహిళలపై దాడులు, లైంగికదాడులు పెరిగాయి. స్వాతంత్ర సమరయోధుని భార్యను సజీవ దహనం చేశారు. హత్యకు గురైన కుకీల మృతదేహాలు ఇంఫాల్‌కు కూడా చేరుకోలేక మార్చురీలో కుప్పలుగా పోసి ఉన్నాయి. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి, మణిపూర్ లోక్‌సభ సభ్యుడు రాజ్‌కుమార్ రంజన్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో పరిస్థితిపై మాజీ ఆర్మీ స్టాఫ్ విపి మాలిక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జనరల్ నిశికాంత సింగ్ దీనస్థితిని ట్విట్టర్‌లో పంచుకున్నారు. మణిపూర్ పరిస్థితి లెబనాన్ పరిస్థితిని పోలి ఉందని మరియు పాలన లేని భూమిగా మారిందని ట్వీట్ చేశారు. 40 ఏళ్లుగా సైన్యంలో పనిచేసిన ఓ అధికారి ఈ విధంగా స్పందించారు.

మణిపూర్ పరిస్థితి పొరుగు రాష్ట్రాల్లోనూ ప్రతిబింబిస్తోంది. మణిపూర్‌లో మైనారిటీలపై వేధింపులను అంతం చేసేందుకు మిజోరాంకు చెందిన మైతీలు జోక్యం చేసుకోవాలని మిజోరం విద్యార్థుల ప్రజా వేదిక ఎంఎస్‌డీపీ డిమాండ్ చేసింది. మిజోరాంలో మైయితీలు క్షేమంగా ఉండగా, మణిపూర్‌లో తమ సోదరులు పడుతున్న కష్టాలను చూడనట్లు నటించలేరు. మణిపూర్ సమస్యను సత్వరమే పరిష్కరించకుంటే భవిష్యత్తు దుర్భరంగా మారుతుందని ఎంఎస్‌డీపీ ప్రకటించింది. ఈశాన్య రాష్ట్రాల్లో నెలకొన్న అశాంతి బీజేపీ వాదనలకు విరుద్ధంగా ఉంది. బీజేపీ పాలనలో ఈశాన్య రాష్ట్రాలు శాంతి, ప్రగతిని సాధించాయన్న వాదన సన్నగిల్లుతోంది. సంఘ్ పరివార్ విద్వేష బీజాలను మాత్రమే నాటింది.

స్లాన్ చెస్ చాంప్ కర్తవ్య



హైదరాబాద్: స్లాన్ తొలి అంతర్జాతీయ ఓపెన్ ఫిడే రేటెడ్ చెస్ టోర్నీలో గుజరాత్‌కు చెందిన అనద్కట్ కర్తవ్య చాంపియన్‌గా నిలిచాడు. యూసుఫ్‌గూడ ఇండోర్ స్టేడియం వేదికగా మంగళవారం ముగిసిన టోర్నీలో కర్తవ్య 8.5 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. ఫైనల్ రౌండ్‌లో కర్తవ్య..ఇంటర్నేషనల్ మాస్టర్ కష్ణతేజను ఓడించడం ద్వారా టైటిల్ విజేతగా నిలిచాడు. అయితే ఎనిమిదేసి పాయింట్లతో అనూజ్ శ్రీవర్తి, రామనాథన్ బాలసుబ్రమణ్యం, మందర్ ప్రదీప్ సమంగా నిలువగా, టై బ్రేక్ స్కోర్లతో రెండు, మూడు, నాలుగు స్థానాలకు వీరిని విజేతలుగా ప్రకటించారు. టైటిల్ దక్కించుకున్న కర్తవ్యకు ట్రోఫీతో పాటు లక్ష రూపాయల ప్రైజ్‌మనీ లభించింది. టోర్నీలో మొత్తం 97 మందికి పది లక్షల నగదు ప్రోత్సాహకాలు అందించారు. టోర్నీలో ఏడు దేశాల నుంచి ఈసారి 525 మంది ప్లేయర్లు పోటీపడ్డారని నిర్వాహకుల తెలిపారు. పోటీల ముగింపు కార్యక్రమానికి సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ, చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్‌కప్‌కు ముందు ఆసీస్‌తో
టీమిండియా వన్డే సిరీస్..

● పూర్తి షెడ్యూల్ ఇదే: బీసీసీఐ

న్యూఢిల్లీ : స్వదేశంలో టీమిండియా 2023-24లో ఆడనున్న మ్యాచ్‌ల వివరాలను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) వెల్లడించింది. ఏడాది కాలంలో భారత సీనియర్ పురుషుల జట్టు సొంతగడ్డపై 16 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడనుందని తెలిపింది. ఇందులో 5 టెస్టులు, మూడు వన్డేలు, 8 టీ20 మ్యాచ్‌లు ఉన్నట్టు ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేసింది. టీమిండియా-ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ జరగనుందన్న బీసీసీఐ.. మొహాలీ, ఇండోర్, రాజ్‌కోట్ వేదికలుగా ఉంటాయని పేర్కొంది. వన్డే వరల్డ్‌కప్ కంటే ముందే అంటే.. సెప్టెంబరు 22- 27 వరకు ఈ సిరీస్ జరగనుందని వెల్లడించింది. ఐసీసీ ఈవెంట్ తర్వాత టీమిండియా ఆసీస్‌తో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుందని తెలిపింది.

నవంబరు 23న వైజాగ్‌లో మొదలై డిసెంబరు 3న హైదరాబాద్ మ్యాచ్‌తో ఆసీస్ టూర్ ముగుస్తుందని పేర్కొంది. ఇక కొత్త ఏడాదిని అఫ్గనిస్తాన్‌తో పరిమిత ఓవర్ల క్రికెట్‌తో ఆరంభించనుందని భారత క్రికెట్ బోర్డు వెల్లడించింది. మొహాలీ, ఇండోర్, బెంగళూరులలో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడుతుందని పేర్కొంది. అదే విధంగా భారత్‌లో అఫ్గనిస్తాన్ తమ మొట్టమొదటి టెస్టు మ్యాచ్‌ను బెంగళూరులో ఆడబోతోందని తెలిపింది. ఆ తర్వాత జనవరి 25 నుంచి ఇంగ్లండ్‌తో టీమిండియా ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆరంభం కానుందని వెల్లడించింది. హైదరాబాద్, వైజాగ్, రాజ్‌కోట్, రాంచి, ధర్మశాల ఇందుకు వేదికలుగా ఉంటాయని బీసీసీఐ ప్రకటించింది.

2024 ఒలింపిక్స్ జ్యోతి నమూనా ఆవిష్కరణ



జెన్నీవా(ఫ్రాన్స్): 2024 పారిస్ ఒలింపిక్స్, పారా ఒంపిక్స్ జ్యోతి నమూనాను మంగళవారం ఆవిష్కరించారు. ప్రపంచ ఏడు వింతల్లో ఒకటైన ఈఫిల్ టవర్‌ను పోలిన ఈ టార్చ్ నమూనాను ప్రఖ్యాత డిజైనర్ మాథ్యూ లెహెన్నూర్ రూపొందించారు. 2024 ఒలింపిక్స్ జరిగేందుకు సరిగ్గా ఏడాది ఉన్న నేపథ్యంలో ఈ జ్యోతి నమూనాను పారిస్ అధ్యక్షుడు టోనీ ఎస్టాంగ్వెస్ట్ అందజేశారు. ఇది 70 సెంటీమీటర్ల ఎత్తుతో తేలికపాటి రేడియంట్ స్టీల్‌తో తయారు చేయబడి, షాంపైన్ రంగుతో విభిన్నంగా ఉందని, అలాగే దిగువ భాగంలో సెయిన్ నది కదలికలను అనుకరించే ఉపశమన నమూనా కలిగి ఉన్నట్లు తెలిపారు.

ప్రారంభోత్సవానికి సిద్ధమైన మీడియా అకాడమీ భవనం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ మీడియా అకాడమీ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. హైదరాబాద్‌లోని నాంపల్లి చాపల్ రోడ్డులో ఉన్న పాత ప్రెస్ అకాడమీ స్థానంలో దీనిని నిర్మించిన సంగతి తెలిసిందే. వేయి గజాల స్థలంలో నాలుగు అంతస్తుల్లో 29,548 చదరపు అడుగుల్లో అద్భుతంగా దీనిని నిర్మించారు. ఈ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆహ్వానించారు. ఆయన సమయం కోసం చూస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాత అకాడమీ భవనంలో ఫిబ్రవరి 2015లో జరిగిన అకాడమీ మొదటి సర్వసభ్య సమావేశంలో కొత్త భవనం నిర్మించాలని సూచించారు. ఆ మేరకు 2017లో భవన నిర్మాణానికి రూ.15 కోట్లు విడుదల చేశారు. సీఎం కేసీఆర్ కర్త, కర్మ, క్రియగా ఈ భవనం రూపుదిద్దుకున్నది. భవనంలో జర్నలిస్టుల కోసం నాలుగు తరగతి గదులు, కార్యాలయ సిబ్బంది కోసం ఒక అంతస్తు, 250 మంది కూర్చునే సామర్థ్యం గల ఆడిటోరియం, గ్రంథాలయం, చైర్మెన్, తదితరులకు ప్రత్యేక గదులు నిర్మించారు. తరగతి గదుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటుచేసిన కంప్యూటర్ల రూమ్‌ను కూడా నిర్మించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో ఈ నిర్మాణం జరిగింది. ఇటీవల నిర్మాణం పూర్తయిన సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తో కలిసి సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ అశోక్ రెడ్డి, డైరెక్టర్ రాజమౌళి తదితర అధికారులు అకాడమీ భవన నిర్మాణం పర్యవేక్షించారు. భవనం పనులన్నీ తుదిదశకు వచ్చినందున, మిగిలిన అరకొర పనులు పూర్తిచేసి మెరుగులు దిద్దవలసిందిగా ఆర్ అండ్ బి అధికారులను కోరారు. త్వరలో నగరం నడిబొడ్డున మీడియా అకాడమీకి కార్పొరేట్ స్థాయి సొంత భవనం సిద్ధమయింది. ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వల్ల, జర్నలిస్టుల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి వల్ల ఇది సాధ్యమైందని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. త్వరలో మీడియా అకాడమీ భవనం ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించుకుంటామని చెప్పారు.

నవచిత్రం

అందర్నీ నవ్వించే సినిమా

సంజయ్ రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం 'స్లమ్ డాగ్ హస్బెండ్'. చిన్న సినిమాగా మొదలైన ఈ చిత్రాన్ని రిలయన్స్ ఎంటర్‌టైన్మెంట్ లాంటి పెద్ద సంస్థ రిలీజ్ చేయబోతోంది. మైక్ మూవీస్ బ్యానర్ తెరకెక్కించిన ఈ చిత్రానికి పూరీ జగన్నాథ్ శిష్యుడు డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహించారు. అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని ఈనెల 29న రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా హీరో సంజయ్ రావు మీడియాతో ముచ్చటించారు.

'ఈ కథ మా నాన్న (బ్రహ్మాజీ) ద్వారా నా దగ్గరకు వచ్చింది. డైరెక్టర్ నాకు స్టోరీ చెబుతూనే ఆయన తెగ నవ్వుకున్నారు. నాకు కాన్సెప్ట్ బాగా నచ్చింది. వెంటనే ఒకే చేశా. నేను డాగ్ లవర్ కావడంతో షూటింగ్‌లో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎంజాయ్ చేశా. కాని క్యారెక్టర్ పరంగా చాలా ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఈ సినిమాలో ప్రణవి రోల్ ఫుల్ లెంగ్త్‌లో ఉంటుంది.


సంజయ్ రావు

చాలా ముఖ్యమైన పాత్ర ఆమెది. అయితే ఇందులో చాలా మంది డబుల్ మీనింగ్ డైలాగ్స్ ఉంటాయని అనుకుంటున్నారు. అలాంటివేమి ఉండవు. జనరల్‌గా రాత్రి పూట బాయ్ ఫ్రెండ్, గర్ల్ ఫ్రెండ్ మాట్లాడుకునేదే ఉంటుంది. ఈ రియాలిటీకి యంగ్ జనరేషన్ కనెక్ట్ తప్పకుండా కనెక్ట్ అవుతుంది. ఈ సినిమాలో బేబీ (కుక్క)దే కీరోల్. అదే సినిమాను మొత్తం డిసైడ్ చేస్తుంది. సినిమా చూస్తున్నంత సేపూ అందరూ బాగా నవ్వుకుంటారు.

సెట్స్‌లో మా నాన్నను ఓ నటుడిగానే చూస్తా. మా ఇంట్లో ఒక రూల్ ఉంది. పని విషయం గడప బయటనే మాట్లాడుకోవాలి. లోపల పని గురించి మాట్లాడితే.. గడప దాటి వెళ్లాల్సిందే. సినిమాలు, పాత్రల విషయంలో మా నాన్న ఇన్‌పుట్స్ ఇవ్వరు. నేను వెళ్లి అడిగితే సలహా ఇస్తారు. లీడ్ రోల్‌లోనే విభిన్న పాత్రలు చేయాలని ఉంది. ఒక యాక్టర్‌గా ప్రూవ్ చేసుకోవాలని ఉంది. శింబు హీరోగా నటిస్తున్న ఓ తమిళ సినిమాలో విలన్‌గా నటిస్తున్నా. హీరోగా రెండు సినిమాలు ఉన్నాయి. ఒక సినిమా షూట్ స్టార్ట్ అయింది. 'ఓ పిట్టకథ' చిత్రానికి కో డైరెక్టర్‌గా పనిచేసిన సాయికృష్ణ దర్శకత్వంలో ఈ సినిమా చేస్తున్నాను.

> 'పుష్ప2' షూటింగ్‌లో నాన్నతో అల్లు అర్జున్ 'మీ అబ్బాయి సినిమా ట్రైలర్ అదిరి పోయింది. సినిమా ఎలా ఉంటుందో తెలియదు. ట్రైలర్ మాత్రం చాలా బాగుంది..' అని అన్నారట. అంతేకాదు కారు ఎక్కే ముందు ఫయాద్ ఫజిల్‌కి కూడా ఈ ట్రైలర్‌ను కచ్చితంగా చూడాలని చెప్పారట. నేను నాన్న, బన్నీ స్ఫూర్తితోనే పరిశ్రమలోకి అడుగుపెట్టా.

4కె ఫార్మెట్‌లో రీ-రిలీజ్


'భైరవద్వీపం'లో బాలకృష్ణ

బాలకృష్ణ, లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు కాంబినేషన్‌లో రూపొంది సంచలన విజయం సాధించిన చిత్రం 'భైరవద్వీపం'.

ఒక ఫాంటసీ ప్రపంచాన్ని సృష్టించి, ప్రేక్షకులను అందులోకి తీసుకువెళ్లిన ఈ చిత్రం 14 ఏప్రిల్ 1994న విడుదలైంది. రావి కొండల రావు రాసిన మ్యాజికల్ స్టోరీకి దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు అందించిన స్క్రీన్‌ప్లే, మాధవపెద్ది సురేష్ సంగీతం, కబీర్ లాల్ సినిమాటోగ్రఫీ, డి.రాజ గోపాల్ ఎడిటింగ్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. చందమామ, విజయ కంబైన్స్ బ్యానర్ నిర్మాత బి. వెంకటరామి రెడ్డి నిర్మాణ విలువలు ప్రతి జనరేషన్‌ని ఆకట్టుకునేలా అత్యున్నత స్థాయిలో ఉండటం విశేషం. 9 నంది అవార్డులను సొంతం చేసుకున్న ఈ ఎవర్‌గ్రీన్ క్లాసిక్‌ని ఈ తరం ప్రేక్షకుల కోసం ఆగస్ట్ 5న 4కె క్వాలిటీతో క్లాప్స్ ఇన్ఫోటైన్‌మెంట్ రీ-రిలీజ్ చేస్తోంది. ప్రేక్షకులకు అత్యుత్తమ సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు ఈ చిత్రాన్ని 4కెలో చంద్ర శేఖర్ కుమారస్వామి, క్లాప్స్ ఇన్ఫోటైన్‌మెంట్ పి.దేవ్ వర్మ రిలీజ్ చేస్తున్నారు.

ఉత్కంఠ భరిత పోరాటాలు..


ధనుష్

ధనుష్ నటిస్తున్న భారీ పీరియాడికల్ మూవీ 'కెప్టెన్ మిల్లర్'. 1930-40ల నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం ధనుష్ కెరీర్‌లోనే హయ్యస్ట్ బడ్జెట్ సినిమాగా రూపొందుతోంది.

అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలింస్ పతాకంపై టి.జి.త్యాగరాజన్ సమర్పణలో సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈ చిత్ర ఫస్ట్ లుక్‌కి ట్రిమెండస్ రెస్పాన్స్ వచ్చింది.

తాజాగా మేకర్స్ మరో బిగ్ అప్డేట్ ఇచ్చారు. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ చిత్ర టీజర్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. టీజర్ ఈనెల 28న విడుదల కానుందనే అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ధనుష్ గొడ్డలితో ఫెరోషియస్‌గా నడుస్తున్న లుక్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, సందీప్ కిషన్, ప్రియాంక అరుళ్ మోహన్, నివేదితా సతీశ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఈ సినిమా ఏకకాలంలో విడుదల కానుంది. ఈ చిత్రానికి రచయిత, దర్శకత్వం: అరుణ్ మాథేశ్వరన్, నిర్మాతలు: జి. శరవణన్ , సాయి సిద్దార్థ్, సమర్పణ: టీజీ త్యాగరాజన్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డీవోపీ: శ్రేయాస్ కృష్ణ, ఎడిటర్: నాగూరన్, ఆర్ట్: టి.రామలింగం.

మదర్ సెంటిమెంట్‌తో నంద


సదా

సదా సినిమా, స్కై ఆర్ట్స్ పతాకాలపై గోణుగుంట్ల విజయ్ కుమార్ సమర్పణలో సదా హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం 'నంద'. కళ్యాణ్ ఎర్రగుంట్ల నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది.

తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేసిన సందర్భంగా కథానాయకుడు, దర్శకుడు సదా మాట్లాడుతూ, 'మదర్ సెంటిమెంట్ నేపథ్యంలో సాగే యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రమిది. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే విధంగా తెరకెక్కిస్తున్నాం. చరణ్ అర్జున్ మా చిత్రానికి నాలుగు అద్భుతమైన పాటలు సమకూర్చారు' అని తెలిపారు. ఈ చిత్రానికి డిఓపీః జైపాల్ రెడ్డి నిమ్మల, సంగీతంః చరణ్ అర్జున్, స్టంట్స్ః జీవన్ కుమార్, ఎడిటర్: పవన్ శేఖర్, కొరియోగ్రఫీః చంద్ర కిరణ్.

నయా సస్పెన్స్ డ్రామాతో మేక్ ఏ విష్

ఏకెఏఎమ్ ఫిలిమ్స్ పతాకాం పై సంధ్య బయిరెడ్డి దర్శకత్వంలో కిరణ్ కస్తూరి నిర్మిస్తున్న చిత్రం 'మేక్ ఎ విష్'. మంగళవారం ఫిల్మ్ ఛాంబర్‌లో ప్రసన్న కుమార్, రామసత్యనారాయణ, ఈ చిత్ర నిర్మాణ నిర్వహణగా ఉన్న భవాని శ్రీను (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్) చేతుల మీదుగా ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది.



ఈ సందర్భంగా మేకర్స్ మాట్లాడుతూ, 'సస్పెన్స్ డ్రామాగా ముగ్గురు స్త్రీల కథతో, వారి ప్రేమ కథలతో పాటు వారి సంబంధాల సమస్యల చుట్టూ తిరిగే కథ ఇది. కథ మొత్తం వారి జీవితంలోకి చొరబడిన వ్యక్తితో టైమ్‌లైన్‌లో ముందుకు వెనుకకు తిరుగుతుంది. వాషింగ్టన్ డీసీ, యుఎస్ఎ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ చేశాం. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో ఈ సినిమా మీ ముందుకు రానుంది' అని తెలిపారు. సంధ్య బాయిరెడ్డి, కిరణ్ కస్తూరి, రచన యాదనపూడి, అభిషేక్ సబ్బే, వరుణ్ వేగినాటి, కార్తీక్ కందాళ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి స్టోరీ: కిరణ్ కస్తూరి, సంధ్య బయిరెడ్డి, మ్యూజిక్ డైరెక్టర్ : ప్రణీత్ మ్యూజికల్, సినిమాటోగ్రఫీ : మహావీర్ అభిమన్యు, అడ్రిఎన్ రిలే, ప్రొడ్యూసర్: కిరణ్ కస్తూరి, డైరెక్టర్: సంధ్య బయిరెడ్డి, నిర్మాణ నిర్వహణ: జి శ్రీనివాస్ (భవాని శ్రీను).

ఘనంగా కోడి రామకృష్ణ జయంతి వేడుకలు

శతాధిక చిత్ర దర్శకుడు కోడి రామకృష్ణ జయంతి వేడుకలు ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగాయి. వాసవి ఫిల్మ్ అవార్డ్స్ సారథ్యంలో నిర్వహించిన ఈ వేడుకలో సినిమా రంగంతోపాటు ఉభయ రాష్ట్రాలలోని పలు రంగాల్లో సేవలు చేస్తున్న సామాజిక సేవాతత్పరులు, ప్రతిభావంతులకు ఘన పురస్కారాలు అందించారు. తెలుగు సినిమా రంగంలో సుస్థిర స్థానం సంపాదించుకున్న కోడి రామకృష్ణ పేరు ఉభయ రాష్ట్రాల్లో నిలిచేలా చేయడం ఈ పురస్కారాల ముఖ్య ఉద్దేశ్యమని కార్యక్రమ సారథి - నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ అన్నారు. నటుడు సుమన్‌కి 'నట కేసరి' బిరుదు ప్రదానం చేశారు.



కోడి రామకృష్ణ కుమార్తె కోడి దివ్య, తెలంగాణ ఎఫ్.డి.సి.చైర్మన్ అనిల్ కూర్మాచలం, నటులు మురళీ మోహన్, బాబు మోహన్, దర్శకులు రేలంగి నరసింహారావు, రోజారమణి, కవిత, దివ్యవాణి, వంశీ రామరాజు, ప్రముఖ వ్యాపారవేత్త బండారు సుబ్బారావు, మద్దుల ప్రకాష్, విజయలక్ష్మి, నంద కుమార్, రాయవరపు భాను ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ వర్మ దండు, 'సామజవరగమన' దర్శకుడు రామ్ అబ్బరాజు, కథా రచయిత భాను, 'అనుకోని ప్రయాణం' దర్శకుడు వెంకట్ పెదిరెడ్ల, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ప్రభు తదితరులు పురస్కారాలు అందుకున్నారు.

మహిళల సెల్ఫ్ రెస్పెక్ట్ నేపథ్యంలో..

స్వీట్ డాగ్ సమర్పణలో ఏనుగంటి ఫిల్మ్ జోన్ పతాకం పై లక్ష్మణ్ చిన్నా, కావ్య రమేష్ హీరో, హీరోయిన్‌గా వెంకట రత్నంతో కలిసి లక్ష్మణ్ చిన్నా స్వీయ దర్శకత్వం వహించిన తొలి చిత్రం 'నచ్చినవాడు'. మిజో జోసెఫ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌ను పాత్రికేయుల సమక్షంలో మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో, దర్శక, నిర్మాత లక్ష్మణ్ చిన్నా మాట్లాడుతూ, 'స్త్రీ సెల్ఫ్ రెస్పెక్ట్ కథాంశంగా చేసుకుని అల్లిన ప్రేమ కథా చిత్రమిది. విజువల్‌గానే కాకుండా పాత్రల క్యారెక్టరైజేషన్ చాలా కొత్తగా ఉంటుంది. కథకి అనుగుణంగా అందరిని కొత్తవాళ్లను తీసుకున్నాం. అందరు బాగా నటించారు. మ్యూజిక్ డైరెక్టర్ మెజ్జో జోసెఫ్ అద్భుతమైన పాటలు ఇచ్చారు. ప్రేక్షకులు ఈ సినిమా చూశాక మంచి ఫీల్‌తో ఇంటికి వెళ్తాడు. సినిమా ఖచ్చితంగా అందరికీ నచ్చుతుంది. ఆగస్టు 18న సినిమాని విడుదల చేస్తున్నాం' అని తెలిపారు. 'ఇందులో నేను అను అనే క్యారెక్టర్ చేశాను. తనకి సెల్ఫ్ రెస్పెక్ట్ చాలా ముఖ్యం. చాలా నీతిగా ఉంటుంది. ఎంత కష్టం వచ్చిన సెల్ఫ్ రెస్పెక్ట్ కోల్పోదు. నాకు ఇంత మంచి క్యారెక్టర్ ఇచ్చిన లక్ష్మణ్ చిన్నాకి ధన్యవాదాలు' అని హీరోయిన్ కావ్య రమేష్ అన్నారు.


లక్ష్మణ్ చిన్నా, కావ్య రమేష్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

టాటా మోటార్స్‌కు రూ.3,202 కోట్ల లాభాలు



న్యూఢిల్లీ : దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో రూ.3,202.2 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో ఏకంగా రూ.5,006 కోట్ల నష్టాలు చవి చూసింది. కాగా.. గడిచిన మార్చితో ముగిసిన త్రైమాసికంలోని రూ.5,408 కోట్ల లాభాలతో పోల్చితే 40.7 శాతం తగ్గుదల చవి చూసింది. క్రితం క్యూ1లో టాటా మోటార్స్ రెవెన్యూ 42.6 శాతం పెరిగి రూ.1.01 లక్షల కోట్లకు చేరింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.71,227.76 కోట్ల రెవెన్యూ ప్రకటించింది. ఈ ఏడాది మిగితా కాలంలోనూ మెరుగైన ప్రగతిని కనబర్చాలని నిర్దేశించుకున్నామని టాటా మోటార్స్ పేర్కొంది. వచ్చే పండగ సీజన్‌లో వాణిజ్య, ప్యాసింజర్ వాహన విభాగంలో కొత్త విద్యుత్ వాహనాలను అందుబాటులోకి తేనున్నామని తెలిపింది.

బజాజ్ ఆటో లాభాల్లో 41 శాతం వృద్ధి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో బజాజ్ ఆటో నికర లాభాలు 41.35 శాతం పెరిగి రూ.1,665 కోట్లుగా చోటు చేసుకున్నాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,173 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.8,005 కోట్ల రెవెన్యూ నమోదు చేయగా.. గడిచిన క్యూ1లో 29 శాతం పెరుగుదలతో రూ.10,310 కోట్ల రెవెన్యూకు చేరింది. మంగళవారం బిఎస్ఇలో ఈ కంపెనీ షేర్ విలువ 0.82 శాతం తగ్గి రూ.4,843.25 వద్ద ముగిసింది.

ఎజిఐ గ్రీన్‌పాక్‌కు రూ.558 కోట్ల రెవెన్యూ..

ప్రముఖ ప్యాకేజింగ్ ఉత్పత్తుల సంస్థ ఎజిఐ గ్రీన్‌పాక్ 2023 జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 7 శాతం వృద్ధితో రూ.558 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. పన్ను చెల్లింపులకు ముందు 55 శాతం వృద్ధితో రూ.85 కోట్ల లాభాలు ఆర్జించినట్లు పేర్కొంది. గడిచిన త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను నమోదు చేశామని ఎజిఐ గ్రీన్‌పాక్ లిమిటెడ్ సిఎండి సందీప్ సోమాని పేర్కొన్నారు. కంపెనీ అమ్మకాలు, లాభదాయకత పెరిగిందన్నారు.

ఎల్అండ్‌టి స్పెషల్ డివిడెండ్...

ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థ ఎల్అండ్‌టి ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను తమ వాటాదారులకు ప్రత్యేక డివిడెండ్‌ను ప్రకటించింది. ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.6 చెల్లించడానికి కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారు. 2023 జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 46.4 శాతం వృద్ధితో రూ.2,493 కోట్ల లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,702 కోట్ల లాభాలు నమోదు చేసింది.

ట్విట్టర్‌ను సూపర్ యాప్‌గా రూపొందిస్తాం

అందుకే ఎక్స్‌గా పేరు మార్చాం : ఎలన్ మస్క్ వెల్లడి

శాన్‌ఫ్రాన్సిస్కో : ట్విట్టర్‌ను భవిష్యత్తులో సూపర్ యాప్‌గా మార్చాలనే లక్ష్యంతోనే ఎక్స్‌గా పేరు మార్చామని ఆ సంస్థ అధినేత ఎలన్ మస్క్ వెల్లడించారు. ట్విట్టర్ పేరు మార్పుపై రెండు రోజుల తర్వాత ఆయన స్పందించారు. వచ్చేకొన్ని నెలల్లో ఎక్స్‌లో కీలక మార్పులు రానున్నాయన్నారు. వినియోగదారులు తమ ఆర్థిక లావాదేవీల కోసం ఇతర యాప్‌లను ఉపయోగించాల్సిన అవసరం లేకుండా చేస్తామన్నారు. ఎక్స్‌ను ఎవ్రీథింగ్ యాప్‌గా మార్చబోతున్నామన్నారు. ఇప్పటికే పలు ఫీచర్లను అందుబాటులోకి తెచ్చామన్నారు. "వాక్ స్వాతంత్ర్యానికి గుర్తుగా ట్విటర్‌ను మార్చాలని ఎక్స్ కార్పొరేషన్ దాన్ని కొనుగోలు చేసింది. అందులో భాగంగానే ట్విటర్ పేరును ఎక్స్‌గా మార్చాం. ట్వీట్‌కు 140 అక్షరాల పరిమితి ఉన్నప్పుడు ట్విటర్ అనే పేరు సరిపోతుంది. కానీ, ఇప్పుడు ఆ పేరు ఉండటంలో అర్థం లేదు. ఎందుకంటే ప్రస్తుతం ఎక్స్‌లో ట్వీట్‌లు మాత్రమే కాదు అధిక నిడివి వీడియోలు కూడా పంచుకోవచ్చు." అని ఎలన్ మస్క్ పేర్కొన్నారు.

సిఎఐటితో మెటా భాగస్వామ్యం



ముంబయి : కోటి మంది చిన్న వ్యాపారులకు మద్దతును అందించడానికి కాన్ఫిడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సిఎఐటి)తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు మెటా ఓ ప్రకటనలో తెలిపింది. ఈ ఒప్పందంలో భాగంగా 17 నగరాలకు చెందిన చిన్న వ్యాపారాలకు డిజిటలైజేషన్‌లో సాధికారిత కల్పించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఇందుకోసం మెటా తమ వాట్సాప్ బిజినెస్ యాప్‌లో 'వాట్సప్ సే వ్యాపార్' కార్యక్రమయం ద్వారా స్థానిక వ్యాపారులకు డిజిటల్‌గా శిక్షణ ఇచ్చేందుకు, నైపుణ్యాభివృద్ధి మద్దతును అందించనున్నట్లు పేర్కొంది. చిన్న వ్యాపారాలు తమ వినియోగదారులతో సమర్థవంతంగా అనుసంధానం అయ్యేందుకు ఇది దోహదం చేయనుందని మెటా గ్లోబల్ అఫైర్స్ ప్రెసిడెంట్ నిక్ క్లెగ్ పేర్కొన్నారు.

ఎనిగ్మా నుంచి ఏంబియర్ ఎన్8



నోయిడా : విద్యుత్ వాహన తయారీ అంకురసంస్థ అయిన ఎనిగ్మా ఆటోమొబైల్స్ కొత్తగా ఏంబియర్ ఎన్8 ఎలక్ట్రిక్ స్కూటర్‌ను ఆవిష్కరించినట్లు ప్రకటిం చింది. ఇది ఒకే ఒక్క ఛార్జ్ పైన 200 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తుందని పేర్కొంది. 2-4 గంటల్లో వేగంగా ఛార్జింగ్ అవుతుందని తెలిపింది. గంటకు 50 కిలోమీటర్ల వేగంగా ప్రయాణించగలదని వెల్లడించింది. దీని ఎక్స్‌షోరూం ధరను రు.1,05,000 నుండి రు.1,10,000గా నిర్ణయించినట్లు తెలిపింది. ప్రయాణికులు, సరుకు రవాణకు ఉపయోగపడుతుందని పేర్కొంది.

హైదరాబాద్‌కు విస్తరించిన ఫుడ్‌లింక్

ఈ ఏడాది రూ.450 కోట్ల టర్నోవర్ లక్ష్యం



హైదరాబాద్ : లగ్జరీ క్యాటరింగ్ సంస్థ ఫుడ్‌లింక్ హైదరాబాద్‌కు విస్తరించినట్లు ప్రకటించింది. రూ.70-100 కోట్ల పెట్టుబడులతో తెలంగాణలో కార్యకలాపాలను చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొంది.

అంబానీ-విరవుల్, దీపికా-రణ్‌వీర్ పెళ్లిళ్లకు తాము కేటరింగ్ చేశామని ఫుడ్‌లింక్ ఎఫ్అండ్‌బి హోల్డింగ్స్ ఇండియా సిఇఒ సంజయ్ వజిరాణి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.450 కోట్ల టర్నోవర్ అంచనా వేస్తున్నామన్నారు.

వచ్చే మూడు, నాలుగేళ్లలో రూ.800-1000 కోట్లకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దేశంలోని కీలక నగరాలతో పాటు విదేశాల్లో టర్కీ, దుబాయ్ (యుఎఇ), మిలన్ (ఇటలీ), ఆసియా పసిఫిక్, యూరప్, మిడిల్ ఈస్ట్ తదితర 25 దేశాల్లో ప్రీమియం క్యాటరింగ్ ప్రాజెక్టులను చేపట్టిన అనుభవం తమకు ఉందన్నారు.

ఇడ్వని వాన

మూడురోజులూ రెడ్ అలర్టే

- మంగళవారం 877 ప్రాంతాల్లో వర్షపాతం నమోదు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వాన ఇడ్వకుంటా కొడుతూనే ఉంది. వచ్చే మూడు రోజులూ ఇలాగే ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే జిల్లాలకు రెడ్, ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలను జారీ చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారిందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు విస్తారంగా మోస్తరు వానలు పడుతాయనీ, పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి, అత్యంత భారీ వర్షాలు పడే సూచనలున్నాయని హెచ్చరించారు. ఈ క్రమంలోనే పలు జిల్లాలకు రెడ్ అల్టర్ జారీ చేశారు. రెడ్, ఆరెంజ్ అలర్ట్ జాబితాల్లో జిల్లాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, అత్యవసరం అయితేగానీ బయటకు వెళ్లొద్దని సూచించారు. మంగళవారం రాత్రి 10 గంటల వరకు రాష్ట్రంలో 877 రెయిన్‌గేజ్ ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం శాంతినగర్‌లో అత్యధికంగా 7.45 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

అత్యధిక వర్షపాతం నమోదైన ఐదు ప్రాంతాలు

శాంతినగర్(సూర్యాపేట)	7.45
చిలుకూరు(సూర్యాపేట)	7.33
గోంద్రియాల(సూర్యాపేట)	7.20
తాడికల్(కరీంనగర్)	6.7
పోచంపల్లి(కరీంనగర్)	6.5

26.07.23 - రెడ్ అలర్ట్ జిల్లాలు : కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్(భారీ నుంచి అతి, అత్యంత భారీ వర్షాలు)

ఆరెంజ్ అలర్ట్ జిల్లాలు : హైదరాబాద్, నిర్మల్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, రాజన్నసిరిసిల్ల, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నిజామాబాద్ (మోస్తరు నుంచి భారీ వర్షాలు)

27.07.23 - రెడ్ అలర్ట్ జిల్లాలు : ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రిభువనగిరి(భారీ నుంచి అతి, అత్యంత భారీ వర్షాలు)

ఆరెంజ్ అలర్ట్ జిల్లాలు : హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, నిజామాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి (మోస్తరు నుంచి భారీ వర్షాలు)

కేటీఆర్ జన్మదిన వేడుకల కోసం...

- పిల్లలను ఇబ్బందిపెట్టారు : మానవహక్కుల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకల కోసం చొప్పదండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఇబ్బంది పెట్టారంటూ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ మానవ హక్కుల సంఘం చైర్మెన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులు చామల కిరణ్ రెడ్డి, జీహెచ్ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయరెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, అధికార ప్రతినిధులు సంధ్యారెడ్డి, అయోధ్య రెడ్డి, లింగం యాదవ్, వచన్‌కుమార్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా దర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు చనిపోతున్నాయంటూ అధికారులపై చర్యలు తీసుకుంటున్న కలెక్టర్లు... చిన్న పిల్లలను ఇబ్బందిపెడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. కేటీఆర్ మెప్పు పొందేందుకు స్థానిక బీఆర్ఎస్ నాయకులు దిగజారి వ్యవహరిస్తున్నారని మహేష్‌కుమార్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ జన్మదినం పేరుతో హంగు,ఆర్భాటాలు చేసిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఖజానంత మిత్తిలకే..!

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు : టీపీసీసీ అధికార ప్రతినిధి అయోధ్యరెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని టీపీసీసీ అధికార ప్రతినిధి బొర్రెడ్డి అయోధ్యరెడ్డి ఆరోపించారు. ఖజానంతా మిత్తిలకే (వడ్డీ) సరిపోతున్నదని తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. విమర్శించారు. మిత్తిలకు ప్రతీ ఏటా రూ. 18,911 కోట్లు చెల్లిస్తున్నదని పేర్కొన్నారు. అప్పులు, వడ్డీల విషయంలో సీఎం కేసీఆర్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి పాలన, అసమర్థత కలిగిన నాయకత్వం రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిందన్నారు. ఒక్కొక్కరి మీద రూ. 2.22 లక్షల అప్పు మోపారని తెలిపారు. రాష్ట్ర అప్పు 2015లో రూ.72,658 కోట్ల నుంచి 2023లో రూ. 3,66,306 కోట్లకు పెరిగిందన్నారు. ఏనిమిదేండ్లలో ఐదు రెట్లకు చేరుకుందని విమర్శించారు. ఇది రాష్ట్ర జీఎస్‌డీపీలో 28 శాతంగా ఉందని చెప్పారు. బీఆర్ఎస్ మొదటి సారి అధికారంలోకి వచ్చినప్పుడు రూ. 87వేల కోట్లు అప్పు చేయగా, రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేండ్లలో రూ. 2 లక్షల కోట్లకు పైగా అప్పు చేసిందన్నారు.

కొత్తగా ఎంఎస్సీ డాటాసైన్స్ కోర్సు

ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కొత్తగా ఎంఎస్సీ డాటాసైన్స్ కోర్సును ప్రవేశపెడుతున్నామని ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన తనను కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ డిగ్రీలో బీఎస్సీ డాటాసైన్స్ కోర్సును 2020-21 విద్యాసంవత్సరంలో ప్రవేశపెట్టామని అన్నారు. సుమారు ఐదు వేల మంది విద్యార్థులు ఆ కోర్సును చదువుతున్నారని వివరించారు. వారు గత విద్యాసంవత్సరంలో బీఎస్సీ మూడో ఏడాది చదివారని చెప్పారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఎంఎస్సీ డాటాసైన్స్ కోర్సులో చేరాలంటే ఆ అవకాశం లేదని అన్నారు. విద్యార్థులు పై చదువులకు లేకుండా ఉండడం సరైంది కాదన్నారు. అందుకే విశ్వవిద్యాలయాలతో సంప్రదించి ఎంఎస్సీ డాటాసైన్స్ కోర్సును ప్రవేశపెడుతున్నామని చెప్పారు. సీపీజీఈటీ ద్వారా ప్రవేశాలు కల్పించాల్సి ఉన్నా అందుకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఇప్పటికే ముగిసిందని వివరించారు. అందుకే ప్రత్యేకంగా రాతపరీక్షను నిర్వహించి ఎంఎస్సీ డాటాసైన్స్ ప్రవేశాలను చేపడతామన్నారు. ప్రభుత్వ ప్రయివేటు కాలేజీల్లో ఈ కోర్సును అందుబాటులో ఉంచుతామని చెప్పారు.

కోలుకున్న ఆతిథ్యరంగం : రమేశ్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కరోనాతో కుదేలైన ఆతిథ్య రంగం మునపటిలా కోలుకున్నదని రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హోటల్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ పి.రమేశ్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన 29వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఈ రంగానికి చెందిన ప్రముఖులతో పాటు ఉత్తమ విద్యార్థులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక అవార్డులు ప్రోత్సాహాన్నిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ అధ్యక్షులు రుబీన్ చెరియన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో 2022-23 సంవత్సరానికిగాను కె.ఏ.మాధవ లైఫ్ టైం అఛీవ్ మెంట్ అవార్డును అందుకున్నారు.

5వ కక్ష్యలోకి చంద్రయాన్-3

భూమి చుట్టూ తిరిగే చివరి రౌండ్

ఆగస్టు1న చంద్రుని దిశగా ప్రయాణం

తిరుపతి : ఇస్రో ఈ నెల 14వ తేదీ ప్రయోగించిన చంద్రయాన్-3 భూమి చుట్టూ తిరిగే ప్రక్రియలో భాగంగా నాలుగో కక్ష్యను పూర్తి చేసుకొని భారత కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు ఐదవ కక్ష్యలోకి ప్రవేశించింది. చంద్రయాన్-3 ముందుగా భూమి చుట్టూ ఐదు రౌండ్లు తిరిగిన తర్వాత తన ప్రయాణాన్ని చంద్రుని వైపుకు మళ్లిస్తుంది. భూమి చుట్టూ తిరిగే చివరి రౌండును ఆగస్టు 1 రాత్రి 12 గంటలకు పూర్తి చేసుకొని తదుపరి చంద్రుని వైపుకు వెళ్లే ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. భూమి చుట్టూ తిరిగే చంద్రయాన్-3 చివరి రౌండ్ భూమికి దగ్గరగా 236 కిలోమీటర్లు భూమికి దూరపు కక్ష్య 1,27,609 కిలోమీటర్లు తిరిగిన అనంతరం చంద్ర కక్ష్య వైపుగా ప్రయాణం మొదలు పెడుతుంది.

ఇంజినీరింగ్ రెండోవిడతలో 30,125 సీట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న రెండోవిడత కౌన్సెలింగ్ ప్రక్రియలో మొత్తం 30,125 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ మొదటి విడతలో 82,666 సీట్లున్నాయనీ, 70,665 మందికి సీట్లు కేటాయించామని వివరించారు. వారిలో 52,541 మంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారని తెలిపారు. దీంతో రెండో విడతకు 30,125 సీట్లున్నాయని పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) అనుబంధ కోర్సుల్లో 16,009 సీట్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ కోర్సుల్లో 7,528 సీట్లు, సివిల్, మెకానికల్ అనుబంధ కోర్సుల్లో 5,876 సీట్లు, ఇతర ఇంజినీరింగ్ కోర్సుల్లో 712 సీట్లున్నాయని వివరించారు. ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు గడువు మంగళవారంతో ముగిసింది. ధ్రువపత్రాల పరిశీలన కోసం బుధవారం వరకు, వెబ్‌ఆప్షన్ల నమోదుకు గురువారం వరకు గడువున్నది. ఇతర వివరాలకు https://tseamcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి.

మణిపూర్ బీజేపీ సర్కార్‌ను బర్తరఫ్ చేయాలి

- డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మణిపూర్ బీజేపీ సర్కార్‌ను బర్తరఫ్ చేయాలని ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆప్ చేపట్టిన ఛలో రాజ్‌భవన్ నిరసనను లిబర్టీలోని పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మణిపూర్ విషయంలో ప్రధాని మోడీ అసమర్థుడిగా వ్యవహరించారని విమర్శించారు. బీజేపీ విద్వేష జ్వాలలను రగులుస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతకాని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో తిరిగి శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.

పెండింగ్‌లో ఎంపీలపై క్రిమినల్ కేసులు

- 44 శాతం లోక్‌సభ ఎంపీల కేసులు పెండింగ్
- 31 శాతం రాజ్యసభ ఎంపీల కేసులు పెండింగ్
- సుప్రీం కోర్టుకు తెలిపిన అమికస్ క్యూరీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ సభ్యులపై క్రిమినల్ కేసులు పెండింగ్ ఉందని అత్యున్నత న్యాయస్థానానికి అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులకు సంబంధించి సుప్రీం కోర్టు నియమించిన అమికస్ క్యూరీ సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా సుప్రీంకోర్టుకు తన 17 నివేదిక సమర్పించారు. 2022 జులై నాటికి 44 శాతం లోక్‌సభ ఎంపీలు, 31 శాతం రాజ్యసభ ఎంపీలపై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రైట్స్ చేసిన అధ్యయనం ఆధారంగా తన నివేదికలో పేర్కొన్నారు.

2016లో ఎంపీ, ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని న్యాయవాది అశ్విని కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు విచారిస్తుంది. ఎంపీ, ఎమ్మెల్యేలపై 5,097 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 40 శాతం కంటే ఎక్కువ (2,122) కేసులు ఐదేండ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రైట్స్ నివేదిక ప్రకారం 2022 జులై నాటికి 542 మంది లోక్‌సభ ఎంపీల్లో 236 మంది (44 శాతం), 226 మంది రాజ్యసభ సభ్యుల్లో 71 మంది (31 శాతం), 3,991 మంది ఎమ్మెల్యేల్లో 1,723 మంది (43 శాతం)పై క్రిమినల్ కేసులు ఉన్నాయని తమ నివేదికలో అమికస్ క్యూరీ తెలిపారు. సాక్షుల విచారణ, నిందితుల హాజరు కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసులను త్వరితగతిన విచారించాలని అమికస్ క్యూరీ కోరారు. విచారణ ఆలస్యం అయితే, సంబంధిత సభ్యుల బెయిల్ రద్దు చేయాలని కూడా సూచించింది. విచారణకు సహకరించకపోతే ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి నివేదిక పంపాలని తెలిపారు. మాజీ సభ్యుల కంటే, సిట్టింగ్ సభ్యులకు సంబంధించిన కేసులకు ప్రాధాన్యత ఇవ్వాలిన కూడా సూచించారు.

హేతుబద్ధీకరణ పేరుతో విద్యార్థులకు అన్యాయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ విద్యలో సుమారు రెండు వేల అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉంటే, హేతుబద్ధీకరణ పేరుతో 500 పోస్టులను తొలగించి పేద విద్యార్థులకు ఇంటర్ విద్యా కమిషనర్ తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఇంటర్ విద్యా జేఏసీ చైర్మెన్ పి మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. వందల సంఖ్యలో విద్యార్థులున్నా ఇంగ్లీష్ పోస్టును కుదించాలనీ, అదే విధంగా ఒకేషనల్ విద్యలో మొదటి, రెండో సంవత్సరానికి కలిపి ఒకే అధ్యాపకుడు బోధించాలంటూ ఆదేశించారని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇది ఒకేషనల్ విద్యను నిర్వీర్యం చేయడమేనని పేర్కొన్నారు. వరంగల్‌లోని ఒక కళాశాలలో 1,400 మంది విద్యార్థులకు ఇద్దరు ఇంగ్లీష్ అధ్యాపకులను కేటాయించారని వివరించారు. ఈ సంవత్సరం మొదటి పెట్టిన ఇంగ్లీష్ ప్రాక్టికల్స్‌తో సహా బోధన ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఈ హేతుబద్ధీకరణతో రాష్ట్రంలో ఒకేషనల్ విద్యకు కాలం చెల్లినట్టేనని తెలిపారు. ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యాశాఖ మంత్రులు తక్షణమే జోక్యం చేసుకోవాలనీ, హేతుబద్ధీకరణను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనది

అయితే అది ప్రాథమిక హక్కు కాదు..చట్టబద్ధమైన హక్కు

- బీఆర్ఎస్ ఎంపీ బిబి పాటిల్ కేసులో సుప్రీం తీర్పు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైదని, అయితే అది ప్రాథమిక హక్కు కాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి బిబి పాటిల్‌పై 6,299 ఓట్ల తేడాతో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి కె. మదన్ మోహన్‌రావు ఎన్నికల అఫిడవిట్‌లో బిబి పాటిల్ తప్పుడు సమాచారాన్ని పేర్కొంటూ నిబంధలను ఉల్లంఘించారని పేర్కొంటూ పిటిషన్ దాఖలు చేయడాన్ని సమర్థిస్తూ ఈ తీర్పు వెలువడింది. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎస్. రవీంద్ర భట్, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం అభ్యర్థి వివరణాత్మక నేపథ్యాన్ని తెలుసుకునే ఎన్నికల హక్కు రాజ్యాంగ న్యాయశాస్త్రంలో భాగమని నొక్కి చెప్పింది. రాజ్యాంగంలో ప్రజాస్వామ్యం ముఖ్యమైన అంశం అయినప్పటికీ, ఓటు హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించకపోవడాన్ని ధర్మాసనం ప్రస్తావించింది. "ప్రజాస్వామ్యం సారాంశంలో ఓటు హక్కు చాలా ముఖ్యమైనది. ఈ హక్కు అమూల్యమైనది. స్వాతంత్ర్యం కోసం జరిగిన సుదీర్ఘమైన, కఠినమైన పోరాటం ఫలితంగా ఇది ఉంది. ఇక్కడ పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునే హక్కును కలిగి ఉంటాడు. అయితే ఓటు హక్కును వినియోగించుకోవడమనేది ప్రాథమిక హక్కు కాదు. ఇది కేవలం చట్టబద్ధమైన హక్కుగా ఉంది" అని ధర్మాసనం పేర్కొంది. కాంగ్రెస్ అభ్యర్థి కె. మదన్ మోహన్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు 2022 జూన్ 15న రోజువారీ విచారణ చేస్తామని ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ బిబి పాటిల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులను సుప్రీం కోర్టు నిలిపివేసింది. అయితే ఈ అంశాన్ని మళ్లీ నిర్ణయించాలని హైకోర్టుకు సూచించింది. సివిల్ ప్రొసీజర్ కోడ్ ఆర్డర్ 7 రూల్ 11 ప్రకారం అధికారాల వినియోగంలో పిటిషన్‌ను పాక్షికంగా తిరస్కరించడం సాధ్యం కాదని ధర్మాసనం పునరుద్ఘాటించింది. బిబి పాటిల్ తరపున సీనియర్ న్యాయవాదులు సి ఆర్యమ సుందరం, హరీన్ పి రావల్ తదితరులు వాదనలు వినిపించారు. కాంగ్రెస్ నేత కె.మదన్ మోహన్ రావు తరపున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వి, సల్మాన్ ఖుర్షీద్ తదితరులు వాదించారు.

ఆర్థిక నిర్వహణపై ఆస్కీ ఒప్పందం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల్లో నిపుణుల మధ్య నిర్వహణా సామర్థ్యాలను పెంచేలా కలిసి పనిచేయాలని ఫారిన్ ఎక్స్చేంజ్ డీలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఈడీఏఐ-ముంబై), అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. మంగళవారంనాడిక్కడ జరిగిన కార్యక్రమంలో రెండు సంస్థల ప్రతినిధులు పరస్పర ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీనికి సంబంధించిన శిక్షణా కార్యక్రమాలను సంయుక్తంగా రూపొందించడం, సెమినార్లు, సమావేశాలు, పరిశోధనల కోసం అధ్యాపకుల వనరులను పంచుకోవడం ఈ ఒప్పందం లక్ష్యమని ఆయా సంస్థల ప్రతినిధులు తెలిపారు. ఫైనాన్షియల్ మార్కెట్లు, అంతర్జాతీయ వాణిజ్యం, విదేశీ మారకం, ట్రెజరీపై తమ కార్యకలాపాలను నిర్వహిస్తారు. ఈ ఒప్పందం మూడేండ్లు అమల్లో ఉంటుంది. ఆ తర్వాత పరస్పర అంగీకారంతో పొడిగించుకోవచ్చు. ఈ ఒప్పందంపై ఆస్కీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ నిర్మల్య బాగ్చి, ఫెడాయ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అశ్విని సింధ్వాని సంతకాలు చేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ (ఫారెక్స్) శ్రీనివాస పాణిగ్రాహి, ఆస్కీ ప్రతినిధి డాక్టర్ వల్లి మాణికం తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలో నిందితులకు ఉరిశిక్ష వేయాలి

- బీజేపీ నేత విజయశాంతి ట్వీట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మణిపూర్ ఘటనలో నిందితులకు ఉరి శిక్ష వేయాలని బీజేపీ నేత, మాజీ ఎంపీ విజయశాంతి మంగళవారం ట్వీట్ చేశారు. అక్కడ జరుగుతున్న ఘటనలు యావత్ దేశాన్ని తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. దేశం సిగ్గుతో తలదించుకునేలా ఆ ఘటన ఉందని వాపోయారు. ఇలాంటి అమానవీయ ఘటనలకు కారణమైన వారిని ఉరి తీయాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లోని బీజేపీ ప్రభుత్వం హయాంలో మహిళలకు జరుగుతున్న లైంగిక దాడులపై విజయశాంతి గొంతెత్తడంపై హర్షం వ్యక్తమవుతున్నది.

తెలంగాణ ప్రముఖులతో 29న అమిత్‌షా భేటీ

- పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలోని మేధావులు, కవులు, కళాకారులు, ఉద్యమకారులు, వివిధ రంగాల ప్రముఖులతో ఈ నెల 29న అమిత్ షా భేటీ కానున్నారు. దీనికి సంబంధించిన కార్యక్రమాల రూపకల్పనపై సోమవారం నాడు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సమీక్షించారు. 29న మధ్యాహ్నం పార్టీ రాష్ట్ర శాఖ పదాధికారులు, అసెంబ్లీ నియోజకవర్గాల కన్వీనర్లు, జిల్లాల అధ్యక్షులు, ఇతర ముఖ్యనేతలతో అమిత్ షా భేటీ అయ్యేలా కార్యక్రమాన్ని రూపొందించారు. రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా పార్టీ కేడర్ కు అమిత్ షా దిశానిర్దేశం చేయనున్నారు.

ఐటీ కంపెనీల లాగవుట్‌కు ప్రత్యేక సమయం

ట్రాఫిక్ నియంత్రణకు సైబరాబాద్ నిబంధనలు

- అమలు చేయాలని ఐటీ కంపెనీలకు ఆదేశాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రేటర్ హైదరాబాద్ నగరం అతలాకుతమవుతున్నది. ఎడతెరిపిలేని వానలకు నగరం చిగురుటాకులా వణికిపోతున్నది. ముఖ్యంగా సోమవారం సాయంత్రం కురిసిన జడివాన దెబ్బకు ఐటీ కారిడార్‌లో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఉద్యోగులు ఇండ్లల్లోకి చేరడానికి 5గంటలకుపైగానే పట్టిందని పలు సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ జామ్‌ను నియంత్రించడానికి సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో నిబంధనలు రూపొందించారు. వీటిని కచ్చితంగా అమలు చేయాలని ఐటీ కంపెనీలకు ఆదేశాలు జారీచేశారు. వర్షాల కారణంగా భారీగా ట్రాఫిక్ జామ్ అవుతున్న నేపథ్యంలో మంగళవారం, బుధవారం ఐటీ కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులకు మూడు దశల్లో లాగ్ అవుట్ చేసుకోవడానికి సైబరాబాద్ పోలీస్ శాఖ సూచించింది. మొదటి దశలో ఐకియా నుంచి సైబరాబాద్ టవర్స్ వరకు ఉండే ఐటీ ఆఫీసులు, రహేజామైండ్ స్పేస్ పరిధిలోని అన్ని కంపెనీలు, టీసీఎస్, హెచ్ఎస్‌బీసీ, డెల్, మాదాపూర్, కొండాపూర్ పరిధిలోని అన్ని కంపెనీలు, ఒరాకిల్, క్వాల్‌కామ్, టెక్‌మహేంద్రా, పూర్వసమ్మిట్ ఏరియాలోని అన్ని కంపెనీలు మూడు గంటలకు లాగ్‌అవుట్ చేసుకోవాలని సూచించింది. రెండో దశలో ఐకియా నుంచి బయోడైవర్సిటీ, రాయదుర్గం వరకు ఉండే ఐటీ ఆఫీసుల్లో నాలెడ్జ్ సిటీ, నాలెడ్జ్ పార్కు, టీ-హబ్, ఎల్‌టీఐ, కమ్మరోజోమ్, ఆర్ఎంజడ్ నెగ్జిటీ, స్కైవ్యూ, దివ్యశ్రీ ఓరియన్ కంపెనీలు సాయంత్రం 4:30 గంటలకు లాగ్ ఔట్ చేసుకోవాలని సూచించింది. మూడో దశలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి ప్రాంతాల్లో ఉండే ఐటీ ఆఫీసులు మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, విప్రో, ఐసీఐసీఐ, అమెజాన్, క్యాప్‌జెమిన్ తదితర కంపెనీలు సాయంత్రం 3నుంచి 6గంటల మధ్యలో లాగ్‌అవుట్ చేసుకోవాలని సైబరాబాద్ పోలీస్ శాఖ ఆదేశాలు జారీచేసింది.

చాలా చేశాం.. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి

విభజన చట్టం అమలుపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్

న్యూఢిల్లీ : విభజన చట్టంలోని చాలా అంశాలు అమలు చేశామనీ, మిగిలిన అంశాలు వివిధ దశల్లో ఉన్నాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ తెలిపారు. లోక్‌సభలో టీడీపీ ఎంపీలు కేశినేని నాని, కె. రామ్మోహన్ నాయుడు వేర్వేరుగా అడిగిన ప్రశ్నలకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చారు. "విభజన చట్టంలోని చాలా అంశాలు అమలు చేయడం జరిగిందనీ, మిగిలిన అంశాలు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక రైల్వే జోన్‌కు సౌత్‌కోస్ట్ రైల్వేజోన్ హెడ్ క్వార్టర్స్ ఏర్పాటుకు 2022 నవంబర్ 10న రూ.106.89 కోట్లతో మంజూరు చేయడం జరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.10 కోట్లను విడుదల చేయడం జరిగింది. సమీప ప్రాంతాల్లో ఉన్న పోర్టులు నుండి గట్టి పోటీ ఉండటంతో దుగ్గరాజుపట్నంలో ప్రధాన ఓడరేవు ఏర్పాటు సాధ్యం కాలేదు. రెండు రాష్ట్రాల మధ్య విభజన చట్టంలోని పెండింగ్ అంశాలు పరిష్కారం కోసం సమయానుకూలంగా హోం శాఖ సమీక్షిస్తున్నది. పెండింగ్ అంశాలను రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతోనే ద్వైపాక్షిక అంశాలు పరిష్కారం అవుతాయి. వివాదాలు ఉన్న సమస్యల ఆమోదయోగ పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తిగా వ్యవహరిస్తుంది' అన్నారు.